ఆంధ్ర సచిత్ర వారపత్రిక

22-7-5

25 న.పై.

"రెండు బంట్లు పోయాయి" (కథ)

పూసపాటి కృష్ణంరాజు



ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY



గొల్ల భామ

చిత్రం: వీరిశెట్టి అచ్యుతరావు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 53
సంచిక 42

22-7-59

వికారి ఆషాఢ బహుళ తృతీయ

★

విడివెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

పద్మశ్రీవారి
"జగన్నాటకం"లో
కృష్ణకుమారి

ఉత్తరాలు

దొంగలపై దాడి

ఆర్యా,

ఆమంచర్ల గోపాలరావుగారి 'దొంగలు' అనే వ్యాసంలో పూర్వం దొంగతనమే జీవనంగా కలవారు తమ బిడ్డల కావిద్య నేర్పే సందర్భంలో తన్ని నానాబాధలు పెట్టేవారని వ్రాశారు. కాని నాకొక చిన్న సందేహం. ఎంత రాతిగుండె కలవారైనా—ఆఖరికి దొంగలయినా – తమ బిడ్డలను చిత్రహింసలు పెడతారంటే— ఎందుకో నామట్టుకి నాకు నమ్మశక్యం గావడంలేదు... బిడ్డలమీద ప్రేమనేది అందరికీ ఒకలానే ఉంటుంది. చూడం! అంతేకాక దొంగలు ఎంతగా బాధపెట్టినా తమ జట్టు రహస్యాలు చెప్పకుండా ఉండేలా తర్ఫీదు ఇవ్వబడతారనీ – అట్టి గట్టిదొంగల నోటివెంట ఎట్టి గుట్టూ రాబట్టడం కష్టమని వ్రాస్తూ అందుకో ఉదాహరణకూడా ఇచ్చారు. కాని పల్లమందు – సారాయివంటి మత్తుపదార్థములు అలవాటుగా గల దొంగలవిషయంలో వారు వ్రాసినదానికి పూర్తి వ్యతిరేకంగా జరగడానికి అవకాశాలున్నాయి.

పదంపడి ఈ వ్యాసాలు రానురాను హాస్యధోరణిలో పడిపోయి అసలు లక్ష్యానికే వ్యాఘాతం కలిగించేమోనని నేను సందేహిస్తున్నాను. ఉదా: "ఆనాటికి అతని విద్య పూర్తి అయింది. ఇక అతడు ఎంతమాత్రమూ విద్యార్థి కాడు" వంటివి.

యిర్రి భక్తవత్సలరావు,
—నరసరావుపేట.

* * *

"దొంగలు" వ్యాసాలు చదివి నాహృదయం ద్రవించిపోయింది. 'గోపాలరావుగారు వర్ణించిన మాదిరి దొంగలు నేడు లేరుకదా, ఆ వ్యవస్థ నశించినదికదా, అహో భారతదేశపు దుస్థితి!' అని నాగుండె నీరైనది. ఈ మహావ్యవస్థను పునరుద్ధరించటానికి ప్రభుత్వము వారు శీఘ్రమైన చర్యలు తీసుకోకూడదా?

జి. వి. అంకయ్యనాయుడు,
—విశాఖపట్నం.

* * *

గోపాలరావుగారి "దొంగలు" వ్యాసాలు చాలా బావున్నాయి. వారు వ్రాసినవన్నియు యథార్థములే అనుటకు సందేహము లేదు.

ఎన్. గోవిందరావు,
—కలకత్తా.

* * *

"లోకజ్ఞానం"

సంగీత సాహిత్యములు సరస్వతీ స్తనద్వయం కైనవో చతుష్షష్టికళ లున్నవి గదా! తలిమార్గ అరువదిరెండు కళల నెట్లు సమన్వయించుటో తెలియకున్నది.

బి. రామనాథం,
—విజయవాడ.

ఏమి?

వనితలోకం, వనితావాణి నేను వారం వారం చదువుతాను. గత వారం భ్రమరాంబ

(54-పేజీ చూడండి)

రాజధాని కబుర్లు

ప్రవీణ్

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

అత్తింటివారు పుట్టింటివారిదృష్టిలో లోకువై పోతారేమోనన్న బాధతో, పండుగలకీ, పబ్బాలకీ తమ్ముళ్ళకీ మరదళ్లకీ బహుమతులు పంచిపెట్టడం ఆధునికాంధ్ర మహిళలలో ఎక్కువమందికి ఆచారం. దీనికి పూర్తిగా వ్యతిరేకమైన అభిప్రాయాలుగల ఆంధ్రమహిళలుకూడా లేక పోలేదు. కాని ఆంధ్రుల ఆడపడుచు—శ్రీమతి దుర్గాబాయ్ దేశ్ ముఖ్‌ది ఒక ప్రత్యేకత. తన పుట్టినింటి ప్రతిష్ట దేశదేశాలు వ్యాపించాలని ఆమె తహతహ. అందుకు వారు కష్టించి పనిచేయాలని ఆమె కోరిక.

ఆమె అలా కోరుకోవడంలో ఆశ్చర్యం లేదు. మనం కొన్ని ప్రశ్నలు వేసుకుందాం. ఆంధ్రప్రదేశ్ అవసరాలను తీర్చడానికి తగిన రైల్వేమార్గాలు ఎందుకు ఇక్కడ పడవు? హైదరాబాదునుంచి విశాఖపట్టణం పోవాలంటే, తొంభై మైళ్ళు ఈశాన్యదిక్కుగా ప్రయాణించి, మళ్ళీ నూటముప్ఫై మైళ్ళు ఆగ్నేయదిశ ప్రయాణంచేసి, మళ్ళీ ఈశాన్యదిశగా పయనించవలసిన పరిస్థితి ఇంకా ఎందుకుపోలేదు? మదరాసుకి, ఢిల్లీకి, బొంబాయికి, కలకత్తాకి, నాగపూర్‌కి ఉన్న రాత్రి విమానం సర్వీసు హైదరాబాదుకి ఎందుకులేదు? బెజవాడకి హైదరాబాదుకి మధ్య విమానం సర్వీసు నడిస్తే నష్టం వస్తుందనే ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ కోశం మొత్తమ్మీద లాభసాటి వ్యాపారమే చేస్తూందా? ఒకప్పుడు సముద్రంమీద దేశాంతరాలకుపోయి వ్యాపారం చేసిన ఆంధ్రులసముద్రం ఇప్పుడు ఇంకిపోయిందా? విశాఖపట్టణం తప్పిస్తే—మనకు ఉపయోగకరమైన రేవులేవి?

కొత్తఢిల్లీ ఉత్తరభారతంలో కూచొని కునికిపాట్లు పడుతోంది. భుజం తట్టిలేపి, 'ఇవి మా రాష్ట్రంయొక్క అవసరాలు' అని నచ్చచెప్పగలిగిన వ్యక్తులు మనకి కావాలి. టికెట్ కలెక్టర్ టికెట్ అడిగితే, గౌరవహీనంగా ప్రవర్తించాడని కేంద్రానికి ఫిర్యాదుచేసే మంత్రులున్నారు. కాని రాష్ట్రంయొక్క అవసరాలను కేంద్రానికి గుర్తుతేసుకు రాగలిగిన వ్యక్తులు మనకిలేరు. ఢిల్లీలో మనవారిని ఉపయోగించుకోడం, మనప్రభుత్వానికి చేతకానిపని.

ఈనెల మూడవవారంలో ప్రారంభం కానున్న వరంగల్ ఇంజనీరింగు కళాశాల ప్రారంభోత్సవం జరపడానికి జగత్ప్రసిద్ధి గాంచిన ఒక ఆంధ్రుడిని ఆహ్వానించారు ఆరుగురు తెలంగాణా ఎం. పీ. లు. ఆయన అంగీకరించారు. ఈవిషయం రాష్ట్రప్రభుత్వం దృష్టికి తేబడిందిట. "ముష్టివెయ్యడానికి



నా కోడలెవ్వరు? పోపో! నేను వెయ్యను" అన్న అత్తగారి పరువుప్రతిష్ఠలు గుర్తుకొచ్చాయట రాష్ట్రప్రభుత్వానికి. పండిట్జీని ఆహ్వానించింది ప్రభుత్వం ఇప్పుడు. ఇది తెలిసి మర్యాద ఎరిగిన ఆయన సౌమ్యంగా ఉపసంహరించుకున్నారు. మర్యాద ఎరుగని అజ్ఞానం ప్రాతిపదికపై ప్రతిష్ఠ ఎలా నిలబడుతుంది? మర్యాద కొరకు కాకపోయినా, స్వార్థంకొరకైనా మన మిత్రులను, హితైషులను మనం గౌరవించుకోవాలి కదా! ఈ పాఠం మన నాయకులు ఎప్పుడు నేర్చుకుంటారో తెలియదు.

* * *

శ్రీమతి దుర్గాబాయి ఈవారం హైదరాబాదు వచ్చారు. ఇదివరలో కూడా అనేకసార్లు వచ్చారు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు ఆమె. మూడవపంచవర్ష ప్రణాళిక ప్రాతిపదికను సిద్ధంచేయడానికి ఏర్పడ్డఉపసంఘాల్లో సంక్షేమ కార్యక్రమాల సంఘానికి అధ్యక్షురాలు. ఈ కార్యక్రమాల నిర్వహణలో తన రాష్ట్రం ముందడుగువేయాలని, పథకాలు అమలు జరగడంలో తన రాష్ట్రంలో జాప్యం ఉండరాదని ఆమె కోరిక. కేంద్రంలో నుండి సహాయం చేయగల సమర్థురాలు. కాని ఆమె సహాయాన్ని అందుకోగల సమర్థత మనవద్ద లేదు.

పథకాలకు అనుమతి లభించడం లో జాగు; అనుమతిలభించిన పథకాలకు సొమ్ము మంజూరు కావడంలో జాగు – వీటినిగురించి ఇదివరలోకూడా శ్రీమతిదేశ్ ముఖ్ ఫిర్యాదు చేశారు. ఒక సెక్షన్ నుంచి మరో సెక్షన్‌కి పోయే కాగితాల నడక చూసి మురిసిపోవడంతోనే సరిపోతుంది మన ఉన్నతాధికారులకి. మంత్రులు పర్యటనల్లో ఉంటారుగదా! శ్రీమతి దేశ్ ముఖ్ మాటలు వారికేవిధంగా వినిపిస్తాయి!

ఈవారం శ్రీమతి దేశ్ ముఖ్ రాష్ట్ర సంక్షేమ సలహామండలి సమావేశంలో ఉపన్యసించారు. అక్కడ లేని వ్యక్తుల్లో ప్రథములు రాష్ట్రసంక్షేమ కార్యక్రమాల మంత్రి.

* * *

"విమర్శ మంచిదే! దాన్నిబట్టి ప్రజలు జరుగుతున్న కార్యక్రమాలు తెలుసుకుంటారన్నమాట" అన్నారు శ్రీమతి దేశ్‌ముఖ్. ఈ పేదదేశంలో ప్రజల పేదరికాన్ని పారద్రోలడానికి కార్యక్రమాలు కావాలి. కాని వెనుకబడి ఉన్నారన్న కొన్ని తరగతుల అభివృద్ధికి పెద్దమొత్తాలను వెచ్చించడం న్యాయం కాదు. ఆ మొత్తాలను ప్రజలందరికీ జీవితప్రమాణాలను పెంచగలిగిన ప్రణాళికలపై వెచ్చించి, సంక్షేమ కార్యక్రమాలను అనధికార సంస్థల ద్వారానికి వదిలి వేయండి' అని వాదిస్తారు కొందరు. ఈ వాదనచేసే వారి ఉపయోగంకంటే తమ కోరికలనే బహుమతులలో పొదిగి ఇవ్వడం జరుగు

★ రాజధాని కబుర్లు ★

దతో అంగీకరించనివారు కూడా, వాదన లోని న్యాయాన్ని అంగీకరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వాదనతో ఏకీభవిస్తుందని నేను భావించను. ఏకీభవించనప్పుడు, తల పెట్టిన కార్యక్రమాలన్నీ పూర్తిగా అమలు జరిగేటట్టు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. బాధ్యతలను విస్మరించిన ఏ ప్రభుత్వం ఇంతవరకు ప్రజల ఆదరణను పొందలేదు చరిత్రలో. ఈ విషయం గుర్తిస్తుందా మన ప్రభుత్వం?

మాయమైన మనిషి, డబ్బు

బహుమతులివ్వడంలో సాగను ఇచ్చినబహుమతిలో కనబడు తుంది. పెళ్ళికొడుక్కి ప్లేటో సంభాషణాలను గూర్చో, గీతారహస్యాన్ని గూర్చో పుస్తకం బహుకరిస్తే విసిరి కొట్టడు కాని లోలోపల తిట్టుకుంటాడు. పెళ్ళికూతురికి షేవింగుసెట్టు ఇచ్చి, ఇటు పడుతరాలను అటు పడుతరాలను కష్టాలలో ముంచుకున్న పెద్దమనుష్యులు కూడా లేక పోలేదు.

కాని బహుమతులు ఇచ్చేవారు పుచ్చుకునే ఉంటుంది. దొంగ, కానున్న దొంగకి ఆశీర్వదించి ఏ బహుమతి ఇస్తాడు? ఈ ప్రశ్నకు సమాధానం ఈ వారం లభ్యమైంది.

గతమాసం ఇక్కడ ఒక లారీలో ముందు సీటుక్రింద 'జాగ్రత్తగా' పెట్టిన ఆరువేల రూపాయలు అరనిముషంలో మాయమయ్యాయి. పోగొట్టుకొన్న పెద్దమనిషి పోలీసులవెంట బడ్డాడు—సహజంగానే! అదృశ్యమైన దొంగలవెంట బడ్డారు. ఈ కాలంలో అహ్మద్ అనే ఒక దొంగ, నరసింహులు అనే పన్నెండేళ్ళ కుర్రాడు పట్టుబడ్డారు. రాంచందర్ అనే మరో దొంగ—అసలుదొంగ—పరారీ చిత్తగించాడు.

రామ్‌చందర్‌కి చాలా పేర్లున్నాయి. అసలు పేరు అబ్దుల్ రహ్మాన్. అతడారాత్రి నరసింహులును పిలిచి అన్నాట్ట: "నాయనా! పెద్దోళ్ళు వచ్చిల్లు. ఆ లారీ సీటుక్రింద ఒక మూట ఉంది. తీసుకురా!" అని. నరసింహులుకి అక్కడ కూచొని సామాన్లుమోసేవాళ్ళకి 'టీ' తెచ్చిపెట్టడం అలవాటు. అందులో ఇదీ ఒకటే అనుకున్నాడతడు. చకచకా వెళ్ళి తెచ్చిపెట్టాడు. అందులో సగం అమ్మాయికిస్తానన్నాడు రామ్‌చందర్ మొదట. మళ్ళీ ఏం తోచిందో ఏమో, ఐదువందలు ఇచ్చి తరవాత ఇస్తాలే అన్నాట్ట.

'తరవాత' రామచందర్ మాయమయ్యాడు. బొంబాయి రాష్ట్రంలోనిచాందా జిల్లాలో కనుపించినట్లు తెలిసింది. నగర సహాయ పోలీస్ కమీషనర్ శ్రీ జి. హనుమంత్ నాయుడు ఈ నేరాన్వేషణకు ఆధ్వర్యం వహించారు. వారి సూచనపై కొందరు రక్షకభటాధికారులు చాందా వెళ్ళారు. కాని అప్పటికే చాందా విడిచి పోయాడు రామ్‌చందర్. కొత్తగా వచ్చిన సమాచారాన్ని బట్టి అతడు అదిలాబాద్ జిల్లాలోని యామనపల్లి పోలీసువారికి పట్టుబడ్డాడు.

రామ్‌చందర్ పారిపోయేలోగా ఒక పని

'రేఖ బాగా లేకపోయింది గాని కాస్తుంటే నేనే భూమధ్య రేఖను కాకపోయానా' అని అనుకోని అక్షాంశరేఖ లేదు.

—మార్క్ ట్వేన్]

చేశాడు. తనకు సహాయంచేసిన కుర్రాడికి విశేషంగా బహూకరించాలని ఆలోచించాడు. మీరూ, నేనూ ఐతే–పుస్తకాలు కొనిస్తాం. బట్టలు కొనిస్తాం, వాచీ ఇస్తాం, కెమేరా ఇస్తాం. లేకుంటే కొద్దిగా డబ్బు చేతిలో పెడతాం. కాని రామ్‌చందర్ ముందుచూపు మనిషి. కుర్రాణ్ణి సికిందరాబాదు తీసుకెళ్ళి ఒక తుపాకీ కొనిపెట్టాడు.

'రద్దీ' రహదార్లు

ఏ పెద్ద నగరంలోనైనా రహదార్లు రద్దీగా ఉంటాయి. మన నగర పాలక సంఘం ఆధ్వర్యాన గల రహదార్లు, 'ఊడ్చేవాళ్ళ ధర్మమా' అని 'రద్దీ'తో నిండిపోయి ఉంటాయి. కాని ఈ విషయం నేను ఇక్కడ ప్రస్తావించడం లేదు. అది కుంభకర్ణుడి పునర్జన్మవైనం.

బాటలపై ప్రమాదాలు రాకుండా ఉండడానికి నగరపోలీసుశాఖచేసే ఏర్పాట్లలో 'ముందుచూపు' రహదారి పద్ధతి ఒక్కటి

ప్రపంచానికి ప్రమాదం

భూమి ఉపరితలంమీద ఉష్ణోగ్రత వాతావరణంలోని బొగ్గుపులుసు వాయువుమీద చాలావరకు ఆధారపడి ఉంటుంది. వాతావరణంలో బొగ్గుపులుసువాయువు నూటికి దాదాపు .03 ఉంది. ఈ బొగ్గుపులుసు వాయువు సూర్యకాంతిలోని హ్రస్వ తరంగాలను లోనికి పోనిస్తుందిగాని, దీర్ఘ తరంగాలను బయటికి పోనివ్వదు. 1860 తరవాత విపరీతంగా పెరుగుతూ వచ్చిన పారిశ్రామిక నాగరికత మూలంగా, ఫాక్టరీ కొలిములనుంచి, మోటారు యంత్రాలనుంచి ఎలా లేదన్నా 360 బిలియన్ టన్నుల బొగ్గుపులుసుగాలి ఉత్పత్తి అయి వాతావరణంలో కలిసింది...2005 వ సంవత్సరం నాటికి 1700 బిలియన్ టన్నుల బొగ్గుపులుసు గాలి ఉత్పన్నమై వాతావరణంలో కలుస్తుంది. అంటే ఇప్పుడున్నదానికి నూటికి 70 వంతులు ఎక్కువ అవుతుందన్న మాట. దీంట్లో ఎక్కువభాగం సముద్రం హరించుకుంటుందని మనమనుకుంటున్నాము. అలా హరించుకున్నా నూటికి 20 వంతుల బొగ్గుపులుసు గాలి పెరుగుతుంది.

దీనివల్ల ప్రపంచపు ఉష్ణోగ్రత ఒకటి రెండు సెంటిగ్రేడులదాకా పెరిగే ప్రమాదం ఉంది. దక్షిణ కాలిఫోర్నియా పూర్తిగా మరుభూమిలాగా తయారై మానవ వాస యోగ్యం కాకుండా పోతుంది...సముద్రం వేడి కూడా పెరుగుతుంది. హరించుకున్న బొగ్గుపులుసుగాలిని మళ్ళీ వాతావరణంలోకి వదిలిపెడుతుంది...దీంతో అంటార్కిటికాలోని మంచు అంతా కరిగి మహాసముద్రాలలో నీరు ప్రపంచంలోని పెద్దపెద్ద నగరాలన్నిటినీ ముంచివేయగలిగినంతగా అధికమవుతుంది.

'టైమ్' నుంచి]

కాని ఇది సులభంగా సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించే మార్గం. రహదార్లు వెంబడి ప్రయాణంచేసే వారిని అనేక అసౌకర్యాలకు గురిచేసేమార్గం. బాటలను, వెడల్పుగా, సౌకర్యంగా వేసేటట్లు నగరపాలక సంఘం పైన శ్రద్ధ తీసుకురావలసిన బాధ్యత పోలీసుశాఖపై ఉంది.


బాటలప్రక్కనే పేవ్‌మెంట్లు వేసే బాధ్యత తనదికాదన్నట్లు నగరపాలక సంఘం వ్యవహరిస్తూంది. కోఠినుంచి సుల్తాన్‌బజార్ చౌరస్తాకుపోయే దారి సన్నంగా ఉంటుంది. అక్కడ పేవ్‌మెంట్లువేస్తే, పేవ్‌మెంట్లే కాని బాట మిగలదు. ఆదారిలో ఏ క్షణంలోనైనా నడుస్తూ వేలకొలది మంది కనుపిస్తారు. ఆర్. టి. సి. బస్సులు, రిక్షాలు, కార్లు, సైకిళ్లు లెక్కలేకుండా నడుస్తాయి ఈ దారిన. దీన్ని వెడల్పు చేయకుండే, ట్రాఫిక్ సమస్య ఇక్కడ పరిష్కారం కాదు. ఆమధ్యన ఒక యువకుడు కోఠీ ఛాపెలిలో బస్సుక్రిందపడి మరణించాడన్న సంగతి గుర్తుకు తెచ్చుకోవాలి పోలీసుశాఖ.

ఇదేవిధంగా అఫ్జల్‌గంజ్ వద్దనున్న 'ముందుచూపు' రహదారి. నయాపూల్ దిశ పోయే సైకిళ్ళ, రిక్షాలు, టాక్సీల మధ్యనుంచి ఆర్. టి. సి. బస్సు స్టాండువద్దనుంచి రావలసి వస్తూంది. పది పదిహేను బస్సులు అక్కడ వరుసగా నిలబడిఉన్నప్పుడు, రోడ్డు వెడల్పులో సగానికి పైచిలుకు ఆక్రమించుకున్నప్పుడు, దాన్ని ముందుచూపు రహదారిగా నిర్ణయించడంలో ఔచిత్యం కనపడదు. అసౌకర్యానికి ప్రమాదాలు జోడించడంలో సబబు కనపడదు. ఆర్.టి.సి. బస్సు స్టాండును అక్కడనుంచి మార్చాలి, వీలుంటే, ప్రక్కనున్న 'ఉద్యానవనం'— నగరపాలక సంఘ పరిభాష ననుసరించి 'ఉద్యానవనం'— తగ్గించి, అక్కడ

> వెలుగు వెదజల్లటానికి రెండుమార్గాలున్నాయి: దీపంగా వుండటమో, దీపాని కెదురుగా అద్దమై వుండటమో.
>
> —ఎడిత్ వార్టన్]

బస్సులు నిలిచే ఏర్పాటు చేయాలి. అంతవరకు తాత్కాలికంగా అన్ని వాహనాలు తీరుగా నడిచే ఏర్పాటు చేయాలి.

వై. యం. సి. ఏ. నుంచి దీపక్ మహాల్‌కి పోయే రహదారి మరొకటి. మధ్యలో 'రోడ్ బ్లాక్స్' వంటివి ఏర్పాటుచేస్తే గాని, ఈ దారిన వచ్చే వాహనాల వేగాన్ని పరిమితం చేయడం సాధ్యం కాదు. దీపక్ మహాల్ సినిమా వదలిన తర్వాత విడుదలై ప్రేక్షక సమూహాన్ని అరికట్టి ప్రమాదాలను నివారించాలంటే దీపక్ మహాల్ వెనుక ఉండే దారిన ఈ ప్రేక్షకులు విడుదల అయ్యేటట్లు చూడాలి.



విజయా పిక్చర్స్ మానేజింగ్ పార్ట్నర్ శ్రీ సి.హెచ్. పూర్ణచంద్రరావు గారి కుమారుడు చి॥ తారక రామారావుకు, శ్రీ అడుసుమిల్లి సుబ్రహ్మణ్యంగారి ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ బుజ్జమ్మకు జూన్ 24 న విజయవాడ దుర్గాకళామందిరంలో వివాహం వైభవంగా జరిగింది.

కుంభకర్ణుడి పునర్జన్మ: (?)

కుంభకర్ణుడు నిద్ర లేచాడు. కాని ఇంకా మత్తుగానే ఉన్నాడు. 'నే నెవర్ని? ఎవర్ని నేను? ఎక్కడున్నాను?' అని ప్రశ్నించుకుంటున్నాడు. ఒకటి రెండు వారాలు అవకాశం ఇద్దాం- తేరుకోడానికి.

క్రిందటి వారం, వెనక్కి తిరిగి చూచి, నల్లకుంట చీకటిఅడవిలోకి పోయేమార్గంలో దీప స్తంభాలు పడ్డాయని చదివారు. ఇంకా దీపాలు వెలగలేదు. ఎప్పుడు పడతాయో భగవంతుడికి తెలియాలి. స్తంభాలు వేసి, తీగలు తగిలించి, బల్బులు తగిలించినప్పుడు వెలిగించడానికి ఇంకా ఆలస్య మేమిటో అర్థం కాదు.

ఈలోగా—శ్రీ మేయర్ గత వారం 'కుంభకర్ణుడి పునర్జన్మ—(4)' లో పేర్కొన్న సంగతి వద్దకువచ్చి పరిశీలించినట్లు, పదిహేను రోజుల్లో పని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ అక్షరాలు మీకంటబడే సరికి ఔతాయి. పని ఎంతవరకు జరిగిందో తరువాత పరిశీలిద్దాం. 'కుం. పు.—(2)' లో పేర్కొన్న మురికినీరు పారని మురికినీటి కాలువ మాత్రం దుర్గంధాలు వెదజల్లుతూ అదేవిధంగా ఉంది. ★

రచయితలకు విజ్ఞప్తి

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ, చిత్రాలూ పంపేవారు. అవి మాకు ఉపయోగపడని పక్షంలో త్రిప్పి పంపడానికి వాటితో పాటు స్టాంపులు పంపాలి.

అలాచేయని పక్షంలో అటు రచనలను, చిత్రాలనూ తిరిగి పంపడానికి, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి అవకాశం ఉండదని మనవి. స్టాంపులను, రచనలతో పాటే పంపడం అవసరం. రచన చివర చిరునామా కూడా స్పష్టంగా వ్రాయగోరుతున్నాము.

కథలూ చిత్రాలూ పరిశీలించి ప్రచురణకు ఉపయోగపడేదీ లేనిదీ నిర్ణయించడానికి కనీసం మూడువారాలు పడుతుందని గుర్తించ కోరుతున్నాము.

—సంపాదకుడు.

దొంగలు

ఆమంచర్ల గోపాలరావు

పూర్వకాలం దొంగలు ఎంతనేర్పుగా దొంగతనాలు చేసేవారో, కులవిద్యను ఎంత పకడ్బందీగా అభ్యసించేవారో మొదటి రెండు వ్యాసాలలో (జూన్ 24, జూలై 27 సంచికలలో) వివరించిన రచయిత ఈ ఆఖరు వ్యాసంలో దొంగలు ముఠాలు కట్టుకునే పద్ధతి, వాటి నిర్వహణలో చూపే నీతి నిజాయితీలు చర్చించారు.

ఆరితేరిన దొంగల ముఠాలు, వారి వారి కులాచారాలననుసరించి, గ్రామాలకూ దూరంగా ఉండవచ్చు; లేదా, అడవిలో ఒక సురక్షిత ప్రదేశం చూసుకొని, భార్యాపిల్లలతో సహా అక్కడే నివాసం ఏర్పాటుచేసుకొనీ ఉండవచ్చు అడవులలో స్థావరం ఏర్పాటు చేసుకొన్న ముఠాలు, కన్నాలు వేయడమే కాకుండా, వీలయినప్పుడల్లా దారులుకొట్టే వాళ్ళుకూడాను. అడవులలో జీవించేదొంగలు చాలా అసాధ్యులు. వీళ్ళంటే జనసామాన్యానికే గాక, సిబ్బందితో తిరిగే పెద్దఆఫీసర్లకు కూడా హడలే. అంచేత ఊళ్ళమీద తనిఖీలకూ, వసూళ్ళకూ వెళ్ళే ఆఫీసర్లు చాలమంది వీళ్ళకు కొంత సుంకం చెల్లించుకుంటూ, వాళ్ళతో ఏదో ఏర్పాటు చేసికొని, తమ నౌకరీని, జీవితాన్ని కూడా సాఫీగా గడుపుకో ప్రయత్నించేవారు.

ఒక 'దొర' గారికి [ఈమాటసయితం మన ప్రథమ స్వాతంత్ర్య యుద్ధానికి పూర్వమే] గ్రామాలమీద రివిన్యూ వసూలుచేసి ఖజానాకు చేర్చవలసిన నౌకరీ. ఆయనకు కావలసిన సిబ్బందీ అంతా ఏర్పాటు ఉండేది. కాని ఈ అడవి దొంగల ముఠాలు ఆయనకు కూడా సంకటంగానే ఉండేవి. అంచేత వాళ్ళకు ప్రతి నెలా ఒక రూపాయి సుంకం ఇచ్చేలాగు ఏర్పాటు చేసుకొన్నాడు. ఆ నాడు దొంగలలో ఒకనీతి ఉండేది. అంచేత ఒక ముఠాతో ఏర్పాటుచేసికొన్నా, అందరితో ఏర్పాటుచేసికొన్నట్టే. ఇట్లా కొంతకాలం గడిచాక, తన సిబ్బందిని చూచుకొని దొరగారు కొంచెం అప్రమత్తులైనారు. ఒక నెల సుంకం చెల్లించలేదు. ఇంకేముంది, ఆ రాత్రే, దొరగారి గుడారంలోని ఖజానాపెట్టెలే గాకుండా, దొరసాని గారుకూడా మాయమైనారు. వెంటనే దొరగారు తన తప్పు గుర్తించుకొని, దొంగల నాయకుడి వద్దకువెళ్ళి, లెంపలు వేసుకొని, సుంకం ఆలస్యానికి జరిమానా యావత్తూ చెల్లించి, ఇక సుంకంసంగతి ఎప్పటికీ మరిచిపోనని వాగ్దానంచేసి, మరి తన భార్యనూ, ఖజానాను కూడా తెచ్చుకొన్నారు. ఆనాడు దొంగలు ఎంత అసాధ్యులో అంత నీతిపరులనికూడా చెప్పాలి. వాళ్లు మాట ఇచ్చి అభయమిస్తే, వాళ్ళ ప్రాణాలు పోయినాసరే మాట నిలబెట్టుకొనేవారు. ఈ సంగతి, ఆనాడు మన దేశాన్ని పాలించిన తెల్లదొరలే వ్రాశారు.

ఈ దొంగలముఠాల కన్నపు దొంగతనాల కార్యక్రమం యావత్తూ, ఒక పెద్ద మిలిటరీప్రణాళికను పోలి ఉంటుంది. పూర్వం ఎప్పుడో లోకాన్నంతా చాపగా చుట్టిన చెంగిజ్ ఖాను దండయాత్రా పద్ధతులన్నీ వీళ్ల పద్ధతులలో గోచరిస్తాయి. సంవత్సరం పొడుగూతా వీరు కన్నాలు వేయరు. సామాన్యంగా వర్షాకాలంలోను, ఒకమాసం అటూ ఇటూను వీళ్ళ వృత్తికి కాలం. ఇందుకుకూడా కారణాలున్నాయి. పూర్వం ఇళ్ళన్నీ చాలవరకు మట్టితోను ఇటుకతోను కట్టిఉండేవి. [రాతి ఇండ్లు ఏమయినా ఉంటే నగరాలలో ఒకటి అరా అని చెప్పవచ్చు. అయినా వీళ్లకు రాళ్లయినా అడ్డం వచ్చేవి కావు] వర్షాకాలంలో గోడలు తడిసి ఉండడం చేత కన్నానికి మరింత సులువు. ఇంతే కాకుండా వర్షాకాలం రాత్రిళ్లు జనసంచారం అట్టే ఉండదు. ఇంకా దొంగలను ఎవరయినా చూచినా, వెంబడించే వాళ్లకు కూడా కష్టం. వాళ్ళకు పారిపోవడానికి సులభం.

కన్నపు దొంగతనాలకాలం ఒకటిరెండు నెలలుందనగానే, నాయకులు, ఉపనాయకుల సహా యావత్తు ముఠా ఒక సభచేస్తారు. మొట్టమొదట ముఠా వాండ్లందరికి కావలసిన ఆయుధాలు, పనిముట్లు మొదలయినవన్నీ కలవా లేవా అన్న తనిఖీ జరుగుతుంది. కులమర్యాదననుసరించి ప్రతివాడికి ఒక టోపీయో, లేక తలగుడ్డో ఉండాలి. ఈ టోపీ, తలగుడ్డలు వట్టి అందానికి కాదు. ఇవి సామాన్యమయిన కర్రకత్తి దెబ్బలను ఆపుతాయి. అంచేత, తలగుడ్డలలో అయితే నేమి, టోపీలో అయితే నేమి ఒక చిన్న ఉక్కురేకు అమర్చిఉంటుంది. ఇది నిజంగా గుప్త శిరస్త్రాణం అని చెప్పాలి. ఎవరికైనా ఇది లేకపోయినట్లయితే, ఆడవాండ్లు వెంటనే తయారు చేసియిస్తారు.

సామాన్యంగా ప్రతి సంవత్సరం ఒకరిద్దరు అప్పుడే విద్య పూర్తిఅయిన కుర్రలు తండాలోకి చేర్చబడుతారు. వీళ్ళకు కావలసిన పరికరాలు ఉండవు. ఇంతేగాక ముందు సంవత్సరం జరిగిన దొంగతనాలల్లో కొందరు తమ పనిముట్లను కోలుపోతారు. వెంటనే వీళ్ళు తమ పనిముట్లను సేకరించుకోవాలి. ఈపనిముట్లు సేకరించుకునే పద్ధతికూడ చిత్రమైనది. దొంగలకు గ్రామాలల్లో ఉండే కమ్మరులకు ఒక ఏర్పాటు ఉండేది. అర్ధరాత్రిని దొంగ, తనకు కావలసిన పనిముట్లెన్నో, అన్ని అకురాళ్ళు, అన్ని రూపాయలు, కమ్మరికొలిమి క్రిందనే పూడ్చి మట్టికప్పి పోతాడు. ఈ అకురాళ్ళూ రూపాయలు అమర్చేపద్ధతి సయితం కులాన్ని అనుసరించే ఉండేది. తెల్లారే సరికి కమ్మరి అవి చూచుకొని, ఆ కులాన్ని తెలుసుకొని, వాళ్ళకు కావలసిన పనిముట్లు చేసి, మళ్ళీ ఆ కొలిమి క్రిందనే వాటిని పూడ్చి మట్టితో కప్పివేస్తాడు. రాత్రికి దొంగవచ్చి తన పనిముట్లను సేకరించుకుంటాడు.

ఇందులో కూడా ఒక విశేషం లేకపోలేదు. కమ్మరి దొంగను చూడడు, చూడదలచుకోడు. అథవా ఎప్పుడైనా దొంగ ఎవరో చూస్తామని పొంచుకొంటాడా, వాడి పని అంతటితోనే సరి. ఇది తరాలబట్టి మన దేశంలో వచ్చిన సంప్రదాయం. అన్ని కులాకట్ల ప్రకారం, ఇదీ ఒకటి. అంతే!

ఇవన్నీ ఏర్పాటుచేసుకొని తయారవడానికి ప్రథమ సమావేశంలోనే, ఒక గడువు ఏర్పాటు చేస్తారు. ఆ గడువు కాగానే మరల రెండో సమావేశం. ఈ సమావేశం అతి ముఖ్యమయినది. ఈ సమావేశంలో ఏయే గ్రామాలను వాళ్ళు కలియబెట్టాలీ అన్న విషయం తేలిపోతుంది. ప్రతి సంవత్సరం వీరు పది పన్నెండు గ్రామాలకు

భేషజం: (సగర్వంగా). బహుశా నన్ను గుర్తించి ఉండరు. ఇరవైయేళ్ల వెనకోసారి నాద్వారా ముఖ్యమయిన కబురొకటి పంపారు జ్ఞాపకముందా!

సతమతం: (తొందరపనిలో ఉండి) సరే, మంచిదేనయ్యా. మరి సమాధాన మేదీ?-

*　*　*

పోర్టరు: (పదహారేళ్ల బాలా కుమారితో) అమ్మాయిగారూ, ఇదే మీ రైలు.

అమ్మాయి: బలే వాడివే దొరికావు నాకు. మా రైలూ కాదు మీ రైలూ కాదు. రైల్వేవాళ్లు వింటే..."

పోర్టరు: బాగానే ఉంది. నేను మీకు దొరకట మేంటండీ. మా ఆవిడ వింటే..."

పథకం వేస్తారు. ఈ గ్రామాలన్నీ ఈ ముఠా వాళ్లున్న స్థలానికి, దాదాపు ముప్పయి మైళ్లకు మించి, ఏబది మైళ్ళకు మించని దూరంలో వుంటాయి. నాటి దొంగలు సాయంత్రం కాలినడకన బయలుదేరి నలుబది ఏబది మైళ్ళ దూరంలో వున్న గ్రామాన్ని కొల్లగొట్టి వేకువజామునకు ముందే స్వస్థానాలు సునాయసంగా చేరుకొనేవారు. మద్రాసులో ఒకప్పుడు పోలీసుకమీషనరుగా పనిచేసిన కన్నింగు హాముగారు ఈ సంగతి కనుక్కున్నారు. అంచేత కన్నపు దొంగతనాల రిపోర్టు వారికి చేరంగానే మ్యాపులో, దొంగతనాలు జరిగిన గ్రామాలన్నీ గుర్తుపెట్టి, ముఠా ఫలానిస్థలంలో ఉండగలదని ఊహించి, చివరకి ఆ ముఠాల నన్నిటినీ పట్టేశారు. ఈనాడు మనదేశంలో కన్నపు దొంగల ముఠాలు అంతమైపోవడం వారి వలననే అని చెప్పుకోవాలి.

ఫలాని గ్రామాలు కొల్లగొట్టాలని నిర్ణయించిన తర్వాత, మరొక ముఖ్యకార్యం ఉంది. ముఠాలలో తయారవుతున్న కుర్రలు దొంగతనానికి బయలుదేరలేని ముసలి, ముతక, ఆడవాళ్ళు, మొదలయిన వారు ఈ కార్యకలాపాన్ని నిర్వహించవలసి ఉంటుంది. ఈ కార్యానికి కూడా ఒకగడువు వుంటుంది. నిర్ణయించిన వూరికి నలుగురైదుగురు బిచ్చం అడుక్కునేవాళ్లలానో, లేక సోదె చెప్పుకుంటూనో, అనేక మారువేషాలతో వీరు ఆవూళ్ళు ప్రవేశిస్తారు ఏయే ఇళ్లు కన్నం వేస్తే ఫలిసుందో ముందర కనుక్కుంటారు. తర్వాత ఆ ఇళ్ళవైశాల్యాలు, సాధక బాధకాలూ ఆ ఇళ్లలోని మనుష్యుల సంఖ్య, వారి వారి ప్రత్యేకమైన అలవాట్లు అన్నీ కనుక్కొని గడువుకు సరిగా ముఠా చేరుకుంటారు. ఆపైననే అసలు కార్యం మొదలవుతుంది ఈ పై ప్రణాళిక పూర్తి అయ్యేసరికి సామాన్యంగా రెండుసెలలు పట్టేది.

ఇక తండా సంఖ్యను అనుసరించి, గ్రామాలను అనుసరించి, తండాలను భాగాలు చేస్తారు. సామాన్యంగా పెద్ద పెద్ద దొంగల ముఠాలో దొంగతనానికి బయలుదేరేవారలు దాదాపు అరవయి డెబ్బయికిమించి ఉంటారు. సామాన్య ముఠాలో వీరు ఇరువది ముప్పదికి మించి ఉండరు. ముఠా పెద్దదయినప్పుడు, వాళ్లు రెండుమూడు భాగాలుగా చీలి రెండు మూడు గ్రామాలపైకి ఒకేసారిగా దండయాత్ర చేస్తారు. గ్రామం పెద్దదయినప్పుడు కనీసం ముప్ఫయి మందయినా ఆ గ్రామంలో జొరబడుతారు. సామాన్యంగా రాత్రి తొమ్మిదీ పదిగంటలకల్లా వీళ్ళు గ్రామం సమీపించి, గ్రామం ప్రక్కనో, లేక మధ్యనో వున్న మైదానంలోనో, లేక ప్రక్కనే ఉండే తోపులోనో చేరుకుంటారు. అక్కడ ఈ గుంపుమళ్ళీ అయిదారు జట్లు అవుతుంది. జట్టుకి, ముగ్గురికి తక్కువ, అయిదుగురికి ఎక్కువ వుండరు. కన్నం వేయడానికి కనీసం ముగ్గురుండాలి. ఇల్లు కొంత కఠినమయినదయి, జనసంచారం ఎక్కువగా ఉన్నచోటైఉంటే కార్యం అవిఘ్నంగా జరిగేందుకు కాపలాకోసం ఒకరిద్దరు ఎక్కువ అవసరం. ఇలా అయిదారు జట్లుగా చీలి, ఒకేసారిగా అనేక ఇండ్లకు కన్నాలు వేయడానికికూడా కారణాలు లేకపోలేదు. పది చోట్ల ప్రయత్నిస్తే ఒకచోటనన్నా కార్యం ఫలించవచ్చు. ఎందుకంటే కన్నపు దొంగతనం అతికఠినకార్యం. మంచి అదృష్టం కలిసివచ్చిన రోజున, రెండుమూడు చోట్ల వీరు జయించేవారు. కాని ఒక్కొక్కనాడు ఎక్కడా పని కుదరక వట్టిచేతులతోనే ఇళ్లు చేరవలసి వచ్చేది. అదృష్టం మరీ హీనమయి నప్పుడు, కొంతమందికి దెబ్బలు తగలడమో ఒకరిద్దరు పట్టుబడి పోవడమో, ఒకరిద్దరు మరణించి పోవడంకూడా తటస్థించేది. అన్నిటికీ తెగించివచ్చినవాడు నాటి కన్నపు దొంగ.

మా చిన్నతనంలో కూడా ఊరి సమీపానికి రాత్రి రెండోజాములోనే, వచ్చి విడిసిన దొంగలగుంపునంతా చూచినవారు ఉన్నారు. ఒక రెడ్డికుర్రాడు పదేళ్ళనుంచీ



వాడు. పది పన్నెండేండ్లు స్కూలు ఫైనలు ఫెయిలు అవుతూ చదివేవాళ్ళు, సామాన్యంగా ఆ రోజులలో.

ఇతడు ఆజానుబాహువు. సామాన్యంగా ఇద్దరు ముగ్గురికి బాహుయుద్ధంలో జవాబు చెప్పగలడితడు. ఆనాడు రాత్రి దాదాపు పదిగంటలయింది. పట్టుపంచలు కట్టుకొని హోటలులో భోజనం ముగించి గదికి తిన్నగా వెళ్ళుతున్నాడు. మధ్య ఒక పెద్ద మైదానం. దగ్గరదోవ అని మైదానం మధ్యగా నడిచాడు.

ఒక్క క్షణంలో ముప్పైమంది దొంగలు ఇతన్ని చుట్టుముట్టారు. ఇతని పట్టుపంచ లాల్చీ విప్పించి, గోచీ ఇచ్చి మరీ రూముకు పంపారు. వెంటనే ఇతడు అందరికీ కబురు చెప్పగా, పోలీసుల సహాయం తీసుకొని, ఇంకా వందమందికి పైగా పోగయి, మైదానానికి అందరూ వెళ్ళేసరికి ఒక్క దొంగా అక్కడ లేడు. అంతే!

ఆనాడు రాత్రే మా వూరిలో ఒక చిత్రమయిన దొంగతనం జరిగింది. ఊళ్ళో పోలీసు ఇన్‌స్పెక్టరు చాల లంచగొండి అనిపేరు. చాలా బంగారం ఆర్జించి ఇనప్పెట్టెలో పెట్టాడు. ఆ రాత్రే ఊళ్ళో ఉద్యోగ విజయాల నాటకం. ఇన్‌స్పెక్టరు, కుటుంబం సహా, ఫ్రీ టికెట్టు వచ్చాయని కోజోలుగా నాటకానికి వెళ్ళారు. రాత్రికి రాత్రే ఈ దొంగలు ఆ ఇనప్పెట్టెని భుజాలకెత్తారు. పల్లకీ బోయీలలాగా "హూ! హూం" అంటూ దాన్ని మోసుకువెళ్ళారు. ఈ హూ! హూంలు వీధిలో అందరూ విన్నారు. ఎవరో గొప్పవారి పల్లకీ అని జనం అనుకున్నారు. దొంగలని ఎవరనుకుంటారు?

తెల్లవారేసరికి ఇనప్పెట్టె మా వూరి బయట అయిదుమైళ్ళ దూరంలో దొరికింది. ఆ ఇన్‌స్పెక్టరుగారు పెద్దేమి పోలేదు అని అన్నప్పటికీ, ఆయనకు తగిన శాస్తి అయిందిలే అని ఊళ్ళో చాలమంది నవ్వుకున్నారు. ఈ విధంగా నాడు దొంగల ముఠాలు కొంత న్యాయాన్ని కూడా పాలిస్తుండేవి.

మనం మనదేశపు ప్రాచీనులైన దొంగలను మరిచిపోలేము. అనేక విద్యలకేకాక, దొంగతనానికి కూడా మన దేశస్థులు వన్నె తెచ్చిన మాట వాస్తవం. శుక్రుడు, తాను లెక్కించిన అరువది నాలుగు కళలలో దొంగతనాన్ని చేర్చలేదు. కాని మనవాళ్ళు దాన్ని కళగా చేసిన మాట నిజం. ముందెవరయినా, ఇంకో నీతిశాస్త్రం వ్రాస్తే, అరవై అయిదు కళల్లో, దొంగతనాన్ని తప్పక చేర్చుంటారని మనం విశ్వసించవచ్చును.

నేనూ ఒక మనిషినా?



(మధుశ్రీ)



ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు నడినెత్తిమీదికి వచ్చేసరికి జనసంచారం పల్చబడింది అక్కడా అక్కడా విసిరేసినట్లు ఏ రిక్షా ఒక్కో మనిషీ తప్ప ఆ రోడ్డుమీద ఇంకెవరూ కనబడ్డం లేదు

తాలూకా ఆఫీస్ గుమాస్తాలంతా ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు. వరండాలో ట్రెజరీ కిటికీ ద్వార, దంతెలో తుపాకీ పెట్టుకుని, బింకంగా నిలబడి, ఘాటుగా సిగరెట్ దమ్ములాగుతున్నాడు ఒక పోలీస్

తాసిల్దార్ సుందరరామయ్య ఫాన్ క్రింద కూర్చుని కాగితాలు తిరిగేస్తూ మధ్య మధ్య సంతకాలు పెడుతున్నాడు సుందరరామయ్యంటే ఆఫీస్ అంతా హడల్. సరిగ్గా పదిన్నరకే ఆఫీస్‌కి 'కరెక్ట్‌గా' వచ్చేస్తాడు తన క్రింద గుమాస్తాల్ని కూడా అలాగే రమ్మంటాడు మళ్ళీ సరిగ్గా సాయంత్రం అయిదయిందంటే ఎవ్వర్నీ ఆఫీసులో ఉండనివ్వడు తనుండడు అంత పంక్చువాలిటీ కోసం పాటుపడేవాళ్ళు ఎక్కడో కాని ఉండరన్నది అసత్యం కాదు

కిటికీలోంచి వేడిగాలి కొడుతోంది.

పనిచేసుకుంటూన్న సుందరరామయ్య తలెత్తి కిటికీలోంచి బయటికి చూశాడు. కాస్మోపాలిటన్ క్లబ్ వరకూ రోడ్డుమీద జనసంచారం లేదు. ఎదురుగుండా దాబా అరుగుమీద ఒక చిన్న కుర్రాడు ఐస్ ఫ్రూట్ తింటున్నాడు. గంటల మువ్వలు వాయించుకుంటూ రిక్షావాడు ఏదో సినిమా పాట గొణుక్కుంటూ వెళ్ళిపోతున్నాడు.

ఆ ఎండలో కాళ్ళు కాలుతున్నాయి కాబోలు ఒక కుర్రాడు గబగబా వస్తున్నాడు. అడుగులు తేల్చి తేల్చి వేస్తున్నాడు. రోడ్డుమీద తారు కరిగి నల్లగా నిగనిగలాడుతూ సముద్రంలా కనిపిస్తోంది.

ఆ కుర్రాడు ఇటే వస్తున్నాడు.

తాలూకా ఆఫీస్ కేసే దృష్టినిలిపాడు.

కాంపౌండ్‌లో అడుగు పెట్టాడు...

వరండా ఎక్కాడు

చేతిలో ఏవో ఫైళ్ళున్నాయి. ఎస్. ఎస్. ఎల్. సి. బుక్కు, ఇంకా ఏవో కాగితాలు ఉన్నాయి

సుందరరామయ్య అతనికేసి చూస్తున్నాడు. ఆ కుర్రాడు (అంటే ఇరవై ఏళ్ళకెక్కువే ఉంటాయి!) ద్వారంలో నిలబడ్డాడు

"నమస్కారం సార్..." అన్నాడు సిగ్గుపడుతూ.

"ఎందుకు?" అన్నట్లు చూశాడు సుందరరామయ్య.

దగ్గరగా నడిచాడు.

ఆ కుర్రాడెప్పుడూ తనంత తానుగ వెళ్ళి ఏ పనీ చేసుకోనట్లే కనబడుతున్నాడు, బెదురు చూపులూ అతనూను.

టేబిల్ దగరకి వచ్చాడు.

★ నేనూ ఒక మనిషినా? ★

విప్పి సర్టిఫికేట్లు పైకితీశాడు.

తీసూ—

"నేనండీ ... ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకుంటున్నానండీ ...ట్రూ కాపీలు సర్టిఫై చెయ్యాలి! ...మా నాన్నగారు మీ దగ్గరకి వెళ్ళమన్నారు..."

కంఠతాపట్టిన పాఠంలా గడగడా వప్పగించేశాడు.

"ఎవరు మీ నాన్నగారు?" అడిగాడు సుందరరామయ్య. జేబు రుమాలుతో ముఖం తుడుచుకుని—

"కె. రాఘవరావు గారండి..." ఏదో కొంత ధైర్యం ఈ సారి అతనిలో పుంజుకుంది.

"ఎవరూ ...తాసిల్దారీ చేసి రిటైర్ అయ్యాడాయనేనా?..." అన్నాడు సుందరరామయ్య.

"ఔనండి..."

"నాకు వీల్లేదు ... ఇప్పుడు, సర్టిఫై చెయ్యడానికి!"

"ఎల్లుండి లాస్ట్ డేట్ అండీ ... అందుకని..." ఇంకా ఏదో అనబోయాడు.

"నాకు పనుంది...నువ్వు వెళ్లు.." ఛీదరించుకుని అతన్ని చూడనట్లే నిర్లక్ష్యంగా తనపనిలో నిమగ్నుడయ్యాడు.

అతడు ఏడుపుముఖం పెట్టుకుని బరువుగా కాళ్లీడ్చుకుంటూ అక్కడనుండి కదిలాడు.

వెళ్లిపోతున్న తన్ను చూస్తుంటే సుందరరామయ్యకి ఎప్పటివో విషయాలు అతని మనఃపథంలో మెదిలాయి.

*   *   *

అప్పుడు సుందరరామయ్యకి ఇరవై రెండేళ్లు. ఆ యేడే బి. ఏ. ప్యాసై ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. ఎన్నెన్ని చోట్లకో తిరిగాడు. ప్రతీ ఉద్యోగం అతనికి అందుబాటులో ఉన్నట్లే కనబడి తీరా దగ్గరికి వెళ్లేసరికి ఎండమావుల్లా కనబడేవి.

అదే టైమ్‌లో సర్వీస్ కమీషన్‌కి కట్టాడు. అప్లికేషన్ ఫారమ్ తెప్పించాడు. పూర్తిచేశాడు. ట్రూ కాపీలు సర్టిఫై చేయించవలసిన అవసరం ఏర్పడింది. అతనికి చిన్నప్పుడే తండ్రిపోయాడు. అతని విషయంలో శ్రద్ధ తీసుకొనేందుకు నా అనే వాళ్లెవరూ లేరు ఒక్క తల్లి తప్పించి. ఆమె ఆడదికదా! అందుకని సమస్తం తనే చేసుకోవలసి వచ్చేది!

సర్టిఫికేట్లు; టెస్టిమోనియల్స్ ...ట్రూ కాపీలుపట్టుకుని బయలుదేరాడు. తిన్నగా తాలూకా ఆఫీసుదగ్గరకి వెళ్లాడు. అక్కడ తనెవర్నీ ఎరగడు. అయినా ట్రూ కాపీ సర్టిఫై చేయించడానికి ఎరుగుండవలసిన అవసరం ఏమిటి? ఒరిజినల్స్ చూసి సంతకాలు పెట్టటమే కదా అనుకున్నాడు.

తాసిల్దారికి తక్కువ హోదాలో ఉన్న వాళ్ల సంతకాలు పనికిరావు. ప్రతీ అప్లికేషన్‌కి తాసిల్దార్ సంతకాలే కావాలి: అందరికీ ఎరుగున్నవాళ్ళెలా ఉంటారు? అదే అతనికి ఆరోజుల్లో నచ్చేదికాదు. ఏ పెద్దమనిషైనా చేస్తే సరిపోదా అని అనుకునేవాడు.

ఆ ఎండలో...ఎండిపోతూన్న గొంతుతో ...చెమట తుడుచుకుంటూ ఇదే ఆఫీస్ ఆవరణలో అడుగుపెట్టాడు. భయపడుతూ, భయపడుతూ గరండా ఎక్కాడు. ఇప్పటి ఈ కుర్రాడి పరిస్థితీ ఆనాటి తన పరిస్థితీ ఒక్కలాగే ఉన్నాయి. ఇతనికి తల్లీ తండ్రీ ఉన్నారు. తనకి తల్లిమాత్రమే ఉంది...

ఇలా అనుకుంటూనే కిటికీలోంచి చూశాడు.

ఆ వ్యక్తి నడుస్తున్నాడు ఎండలో.

అతడు మనసులో ఏమనుకుంటున్నాడో!

తనని తిట్టుకుంటాడు బహుశః

అసలు ప్రశ్న

ఓ మనస్తత్వ శాస్త్ర వేత్త ఓ కాలేజీలో హిస్టీరియా గురించి ఉపన్యాసం చెప్పి ముగించి, "ఏమైనా ప్రశ్నలడుగుతారా?" అని ప్రశ్నించాడు చుట్టూ చూస్తూ—

ఓ అబ్బాయి లేచి "హిస్టీరియా వచ్చి పడిపోయిన అమ్మాయిలను సముదాయించాలంటే వారిని ముద్దు పెట్టుకోవటం మంచిదని చెప్పారుగాదండీ!" అనడిగాడు.

"అవును. అయితే?"

"మరే...మరే ... అమ్మాయిలకు హిస్టీరియా తెప్పించటం ఎలాగో చెప్పండి?..." అన్నాడు బుఱ్ఱ గోక్కుంటూ ఆ అబ్బాయి.

కె. లీలావతి.

ఆనాడు తను తిట్టుకోలేదూ?...

పళ్ళు పటపట కొరుక్కోలేదూ?

నానాశాపనార్థాలూ పెట్టలేదూ?

అడుగో వెనక్కి చూస్తూనే వెడుతున్నాడు.

తప్పకుండా తిట్టుకుంటూనే ఉంటాడు!

తనకి వినబడనప్పుడు తిట్టుకుంటేనేం?

మనసులో పరిపరివిధాల అర్థంపర్థంలేని చిత్రమైన భావాలు పరుగులు పెడుతున్నాయి!

"అయ్యోపాపం...అతన్ని పిలిపిస్తే?..."

వెంటనే మళ్ళీ 'కాదు కాదు' అనుకున్నాడు.

ఆనర్స్ ఫైనల్ ఇయర్ పరీక్షకి కూర్చునే స్టూడెంటులాగ, శోభనపు గదిలోకి ప్రవేశిస్తున్న కొత్త పెళ్లికొడుకులా తను ఆనాడు తాసిల్దార్ ఆఫీస్‌రూంలోకి ప్రవేశించాడు.

ఆనాటికి తన కింకా జీవితపు లోతుపాతులు...బ్రతుకు బరువులూ అంటే ఏమిటో తెలియవు. ప్రపంచపు రీతులు పోకడలూ తెలియవు.

కాలేజీలోంచి కొత్తగా బయటికి, పంకప్రపూరితప్రపంచంలోకి అడుగిడిన రోజులు...కాలేజి ఆవరణలోంచే బయటి ప్రపంచాన్ని చూసేవాడు. కాలేజీలోని ఫుట్‌బాల్ ప్లేగ్రౌండ్‌లాగే పచ్చగా అందంగా ప్రపంచం ఉంటుందనుకునే రోజులు...

బయటికి వచ్చాక ఆ రంగుటద్దాల రంగు పోయింది. రోడ్లుఅన్నీ దుమ్ముతో...బుస్సుమనే బూడిదతో...ఎక్కడా సౌందర్యం అనేది లేకుండా ఉన్నాయి.

ప్రకృతిసౌందర్యానికీ ప్రపంచం నోచుకోలేదనిపించింది.

తాసిల్దార్ రాఘవరావుగారు తనని చూసి బుర్రపైకెత్తాడు. ఎందుకని కటువుగా అఫీషియల్ గొంతుతో ప్రశ్నించాడు.

అసలే గజగజలాడుతూ అక్కడ నిలబడ్డ సుందరరామయ్యకి నిలువునా ప్రాణాలెగిరిపోయినట్టే అనిపించింది.

గొంతు తడిఆరిపోయింది.

నాలికతో పెదాలు తడుపుకున్నాడు.

"మరండి...మరి..." జవాబే చెప్పలేకపోయాడు ఒకటో క్లాసు చదువుతున్న కుర్రాడిలా.

"చెప్పవయ్యా పనుంది..."

కొరడాతో 'ఛళ్' మనిపించినట్లు రాఘవరావు కంఠం అధికారికదర్పంతో ప్రతిధ్వనించింది ఆఫీసంతా!

చెప్పదల్చుకున్న విషయం గొంతులో సుళ్లుతిరిగి పోయింది.

చెప్పక తప్పదు.

గుండెలు బిగబెట్టుకున్నాడు.

"ట్రూ కాపీస్ సర్టిఫై......"

పూ ర్తి చెయ్యకుండా నే—

మాకి దోప నేచిటయ్యా... ఐ కాంట్ డూ ఇట్ నా...గోఅండ్ మీట్ సంబడీ..."

ఝుణ్ ఝుణ్ లాడించి నిర్లక్ష్యంగా తన పనిలో నిమగ్నుడైయాడు రాఘవరావు.

ఛీ—అనిపించింది తనకి...

తనచదువుకైనా గౌరవం లేకపోయిందే అనుకున్నాడు.

సిగ్గుపడిపోయాడు—

అవమానభారంతో క్రుంగిపోయాడు.

జీవితంలో మొదటి అనుభవం!

జీవితం అంతా ఇంక తనకి అవమానమే!

ఇదొక అపశకునంగా భావించుకున్నాడు!

సర్టిఫై చెయ్యకపోతే పెయ్యకపోయాడు కసరి కొట్టడం మెందుకు. నెమ్మదిగా తనకి వీల్లేదని చెప్పకూడదూ? కించపరచడం ఎందుకు?...తనేం ఆయన ప్యూనా?

ఇవతలకి వచ్చేస్తూ, ఏడుస్తూ, మనసులో కుళ్లాడు!

తను అశక్తుడు!

అంతేనా తను చేయగలిగిందేముంది?

తనే ఆయనపై అధికారి అయితే ఏంచేసి వాడినో కదా! అనుకున్నాడు.

తిరుగుముఖం పట్టాడు.

ప్రపంచం అంతా తన్ను చూసి నవ్వు తూన్నట్టే, అవమానిస్తున్నట్టే అనిపిం చింది.

కిళ్లీ కొట్టుదగ్గర సోడా పుచ్చుకుని మళ్ళీ ఆ మహా సముద్రంలాంటి రహదారిలో నలుగురిలోను ఒకడయ్యాడు! తనెన్నో ఊహించుకుని ఆశలరాగాలు ఆలాపించు కునేవాడు! కాని అవి అన్నీ గాలిమేడలే అనుకోగలిగాడు!

తనే తాసిల్దార్ అయితే...

తన దగ్గరికే ఇలా సర్టిఫై చెయ్యమని ఎండలో చెమట తుడుచుకుంటూ కుర్రాళ్లు వస్తే...ఎప్పుడూ చెయ్యకుండా పంప కూడదు.

"పైగా వాళ్లని ఉత్సాహపరచాలి...

ఏం చదువుకున్నావు నాయనా?

ఏ ఉద్యోగానికి "అప్లై" చేస్తున్నావ్?

ఈ ఉద్యోగం నీకు తప్పకుండా వస్తుంది.

భయపడకు—

ఇత్యాదిగా...

పైగా కూర్చోపెట్టి గౌరవించాలి.

అవసరమైతే కాఫీకూడా తెప్పించి ఇవ్వాలి!

ఇలా చిత్రంగా రకరకాలుగా అను కున్నాడు.

అవన్నీ జ్ఞాపకం వచ్చి తనలో తనే నవ్వు కున్నాడు.

మళ్ళీ రోడ్ కేసి దృష్టిసారించాడు!

అదుగో అతను మళ్ళీ తిరుగుతున్నాడు.

తనుకున్నదీనాడు ఆచరణలో పెట్టలేక పోతున్నాడు. అతని తండ్రి తనకి సర్టిఫికేట్ల మీద సంతకాలు చెయ్యలేదనేకదా తను నిరాకరించాడు.

తను కాకపోతే మరొకడు చేస్తాడు.

రాఘవరావుగారికి బుద్ధిచెప్పాలి. ఆయన చేసిన పాపానికి ఆకుర్రాణ్ణి ఎందుకు బాధ పెట్టాలి!

తను చేస్తున్నది చాలా తప్పు!...

తను మనిషేనా?

"అపకారికినుపకారము నెపమెన్నక..."

అప్రయత్నంగా అతని కంఠంలో గిరగిర తిరిగింది చిన్నప్పటి పద్యం.

ఆయనకి శిక్షేమిటి?

తన మానవత్వం నిలబెట్టుకోవాలి.

ఆయనకి బుద్ధి చెప్పాలి!

ఒక్కటేమార్గం. అతన్నిపిల్చి తను సంత కాలు చెయ్యాలి.

"ప్యూన్—"గట్టిగా కేక పెట్టాడు.

చేతులు కట్టుకు నిలబడ్డాడు ప్యూన్.

"ఇదిగో ఆ వెళుతున్న అబ్బాయిని ఇలా పిల్చుకురా!"

ప్యూన్ పరుగుపెట్టి ఆ అబ్బాయిని పిల్చుకువచ్చాడు.

అన్నింట్లమీద సంతకాలు పెట్టాడు.

"అబ్బాయ్. నువ్వు ఆఫీసర్ అవుతావు. అప్పుడు నీదగ్గరికీ అనేకమంది పనికోసం వస్తూంటారు. ఎవ్వర్నీ కించపరచకు. మీ నాన్నగారూ నన్నెగాగాగురుతే!... అయినా కసుక్కో 'ఎరుగుగురా?' అని... విష్ యూ గుడ్ లక్...వెళ్లు..." అన్నాడు సుందరరామయ్య.

అతను తృప్తిగా, విజయగర్వంతో అడు గులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు తనకా ఉద్యోగం వచ్చేసినంత సంతోషంతో.

"హమ్మయ్య ... నిట్టూర్చాడు తేలిగ్గా సుందరరామయ్య.

"నేనూ ఒక మంచిపని చేశాను..."

"నేనూ ఒక మనిషి నే...!"

అనుకున్నాడు తాసిల్దార్ సుందర రామయ్య. ★

అమ్మ దాచిన రహస్యం

జి. రామకృష్ణ

రామ్మూర్తి ప్రోత్సాహం లేకపోతే నాకు అంత ధైర్యం వచ్చేదే కాదు. పైగా వాడు ఎన్నో గమ్మత్తు గమ్మత్తుమాటలు చెప్పి నన్ను వుబ్బేశాడు. ఆ సినిమాగురించి చిత్రవిచిత్రంగా చెప్పాడు. నిజమే కాబోలను కున్నాను. ఎలాగైనాసరే ఒక రూపాయి సంపాదించుకురమ్మని నా ప్రాణం తోడుకు తిన్నాడు. నావల్ల కాదంటే కాదన్నాను. వాడొప్పుకోలేదు. ఉపాయం వాడే చెప్పాడు. నాన్న జేబులోనుంచి రెండో కంటికి తెలియకుండా ఒక రూపాయి మాయంచేసి తీసుకురమ్మన్నాడు. వాడికబుర్లకు లొంగిపోయి సరే తెస్తానన్నాను.

సినిమా ప్రారంభించేది ఆరుంబావుకు. నాన్న వచ్చేది ఆరున్నరకి. అంటే మధ్య మూడుపుంజీల వ్యవధివుంది. రామ్మూర్తి వీధి చివర రెడీగానుంటానన్నాడు నా కోసం, నే తెచ్చే రూపాయికోసం.

నాన్న మామూలు టైముకే ఇంటికి వచ్చాడు. కోటువిప్పి గదిలో స్టాండుకు తగిలించాడు. నాన్న స్నానంచేసి వచ్చే లోపుగా రూపాయి కొట్టేయాలి. లేకపోతే మరి అవకాశం చిక్కదు.

ఎప్పుడూ ఇలాటి తప్పుడుపనులు చేసి ఎరగను. భయంతో దడదడలాడిపోయాను. రామ్మూర్తి మాటలు గుర్తుకొచ్చాయి. కొంత ధైర్యం వచ్చింది.

అమ్మ వంటింట్లోవుంది. నాన్న స్నానానికి వెళ్ళాడు. నేను నాన్న కోటుజేబులోనుంచి పర్సుతీసి ఒక రూపాయి కొట్టేశాను. గబ్బుపుగా ఇవతలకు వచ్చేశాను.

'బోలెడన్ని లెక్కలు హోంవర్కిచ్చారు. రామ్మూర్తితో కలిసి చేసుకొస్తా'నని అమ్మతో చెప్పి బయటపడ్డాను.

దూరాన్నుంచే రామ్మూర్తి 'ఏరా గోపీ! కొట్టావా?' అని అరిచాడు.

నాకూ వుత్సాహంగానే వుంది గొప్ప సినిమా చూడబోతున్నాను గదా అని.

'పండేరా' అన్నాను.

ఇద్దరం చకచకా సినిమాహాలు చేరుకున్నాం. ఇసుకవేస్తే క్రిందరాలదు ఆ జనంలో. ఏ క్యూ చూసినా పాముకి మాదిరి అంతూపొంతూ లేకుండా వుంది.

మా బండెలు నీరైపోయాయి.

కాళ్లుకాలిన పిల్లులమాదిరి అన్ని కౌంటర్ల దగ్గిరికిపోయి చూశాం. వెనక్కి పొమ్మని జనం తోసుకుంటున్నారు. మరీ పెద్ద తరగతి టిక్కెట్లుమాత్రం దొరుకుతాయి. మా దగ్గర వున్నది ఒక్కే ఒక రూపాయి, రెండు టిక్కెట్లు కావాలి.

బుకింగ్ అయిపోయిందన్నారు. చాల మంది చిచ్చులు కొట్టుకుంటూ వెళ్ళిపోతున్నారు.

రామ్మూర్తీ, నేనూ కూడ చేసేదేమీ లేక తిరుగుముఖం పట్టాం.

రూపాయిమార్చి ఏమన్నా కొనుక్కుతిందామన్నాడు రామ్మూర్తి. కాని నాకే భయంవేసి వద్దన్నాను. ఇక లాభంలేదనుకుని వాడు వెళ్ళిపోయాడు.

నాన్న జేబులోనుంచి కాజేసినరూపాయి ఖర్చు కాకుండా నా జేబులోనే వుంది. జేబులో తేలుంటే ఎలా వుంటుందో అలా వుంది నాకు ఆ రూపాయి నా జేబులో వున్నందుకు.

ఎవడన్నా సలహా కావాలంటూ నాదగ్గిరికొస్తే వాడికెలాంటిసలహా కావాలో తెలుసుకుని అదే ఇస్తాను.

—జోష్ బిలింగ్స్]

ఇల్లు చేరుకున్నాను. 'అప్పుడే వచ్చేశా?' అని అమ్మ అడిగింది.

'రామ్మూర్తిలేడమ్మా, ఎక్కడికో వెళ్ళాడు' అని జవాబిచ్చాను.

నాన్న గదిలో కూర్చుని పేపరు చదువుకుంటున్నాడు. ఆ రూపాయి తిరిగి నాన్న జేబులో పెట్టడం నాతరం కాదు. నా జేబులోనే వుంటే ప్రమాదం. ఆ రూపాయి ఆరావచ్చి, నా జేబులు వెతకడం జరిగితే నా వీపు పగలడం ఖాయం.

ఇక రూపాయికి వంటింట్లో మెంతుల డబ్బా ఒక్కటే మంచిచోటు. అమ్మ పెరట్లో వెళ్లగా చూసి నేను గభిమని వంటింట్లో దూరాను. రూపాయి మెంతుల డబ్బాలో పడేశాను. ఇవతలకు రాబోతుండగా అమ్మ వచ్చింది. 'వంటింట్లో ఏం పనిరా?' అని ప్రశ్నించింది.

తడబడుతూ 'మంచినీళ్ళకోసం వచ్చానమ్మా' అని చెప్పి కాసిని మంచినీళ్లుతాగి యివతలపడ్డాను.

భోజనాలయిపోయాయి. చదువేమీ సాగలేదు.

ఆ రాత్రి నాకు సరిగా నిద్ర పట్టలేదు. చేసినపని అమ్మతో చెపుదామా అనుకున్నాను. కాని ధైర్యం చాలలేదు. అమ్మ ఏమంటుందో అని జంకాను. నాన్నకు తెలిస్తే ఏమిగోడవవుతుందో అని భయపడ్డాను. ఆలోచిస్తూ ఆలోచిస్తూ వుండగా కునుకుపట్టింది.

మర్నాడు వుదయం నాన్న బజారుకు వెళ్తూ పర్సుతీసి చూసుకున్నాడు. రూపాయి తక్కువవున్నట్లు తెలిసింది. అమ్మను అడిగాడు. నాకేమీ తెలీయదండీ అంది అమ్మ.

ఆ రూపాయిగురించి అమ్మకు, నాన్నకు కొంత వాదనజరిగింది. నాన్న గట్టిగా కేకలేశాడు.

'నీడబ్బాలన్నీ సరిగా వెతుకు' అన్నాడు చివరకు కోపంగా.

"ఎందులోనూ లేవండీ, ఎందుకట్లా కోపం తెచ్చుకుంటారు" అంది అమ్మ.

ఈ సమాధానంతో నాన్నకోపం మరీ ఎక్కువయింది. నాన్నే స్వయంగా వంటింట్లోకివెళ్ళి డబ్బాలు మూతలుతీసి చూశాడు. మెంతులడబ్బాలో రూపాయి చూశాడు.

ఆ రూపాయి తీసుకొచ్చి 'ఇది ఎక్కడిది!' అని అమ్మవైపు చూస్తూ గట్టిగా అడిగాడు.

అమ్మ ఆశ్చర్యపోయింది. నోటమాట రాలేదు.

నాన్న ఆ కోపంతోనే రూపాయి అమ్మ మొహంపైన విసిరికొట్టి బజారు వెళ్ళిపోయాడు.

నేను హాలులో కూర్చుని అంతా చూస్తూనే వున్నాను. గజగజ వణికిపోయాను.

అమ్మ కన్నీళ్ళు పెట్టుకుంది. నాకూ ఏడుపువచ్చింది. ఏడ్చేశాను. అమ్మ నాదగ్గరకు వచ్చింది. అమ్మను కావలించుకుని బావురుమన్నాను. జరిగినదంతా అమ్మకు చెప్పేశాను. ఇంకెప్పుడూ ఇలాంటిపని చేయనని అమ్మకు హామీయిచ్చాను.

అమ్మ చిరునవ్వు నవ్వింది. 'భయం లేదులే. ఎప్పుడూ తప్పుపనులు చేయకూడదు. నాన్నతో చెప్పనులే' అని ధైర్యం చెప్పింది.

ఆ రహస్యం ఆనాటికీ యీనాటికీ అమ్మ తనగుండెలోనే దాచుకుంది.

★

ఋణానందలహరి

(గతవారం తరువాయి)

సుబ్బన్న నాగలక్ష్మి వేపు చూశాడు. కథ విందామా అని. ఆమె ఏమీ అనలేదు.

చీమనవ్వింది. "వింటుందిలే. భయపడకు; లేదా ఏనాడో ఓగంటసేపు నాకు బెత్తం తాన నీ ఆత్మకథ ఏకరువు పెట్టి ఆగంటా ఋణపడ్డావనుకో" అంది.

సుబ్బన సరే కానీ అన్నాడు.

మరయితే నువ్వలా పడగపైకెత్తి కూర్చుంటే ఎలా? బెణుకుతుంది. స్థిమితంగా కూర్చోవోయి దత్తుడా! ఈ కథను సావధానంగా వినవలసింది అంటూ కథ ఆరంభించింది చీమ.

మీ ఆలుమగలిద్దరికీ ఋణానుబంధం ఏర్పడ్డది నూరేళ్ళ క్రితం. అప్పట్లో నీ పేరు ఋణదత్తుడు. మీ తండ్రి ఋణబుద్ధి గారు, ఋణసిద్ధి అనే దుష్టుడికి డబ్బు బాకీ పడి తీర్చలేక అతనికి నే జన్మ ఫిరాయించవలసి రావడంవల్ల వ్యవధి లేక నిన్ను ఋణసిద్ధికి ఒప్పగించాడు.

నువ్వపుడు 20 యేళ్ళ చిన్నవాడివి. మంచి బలంగా ఏపుగా ఉండే వాడివి. ఋణసిద్ధిగారి అప్పుతీరే పర్యంతం నువ్వు ఆర్జించిన దంతా ఆయనకి ఇచ్చుకుంటూ వచ్చేటట్టు ఏర్పాటు. ఆనాటినుండి నీకు ఋణదత్తుడు అని పేరు వచ్చింది. కాని నువ్వు అసాధ్యుడివి. అప్పు చేసి ఉండగా కష్టపడి సంపాదించడమేమిటని నవ్వుకున్నావు. పైగా అప్పు తీర్చడానికి అప్పు చెయ్యి ముఖ్యమని నీ నమ్మిక. అందువల్ల కుడీ ఎడమ నా చిత్తం వచ్చినట్టు రెండు చేతులా అప్పు చేశావు. రద్దీని బట్టి దగ్గరున్న వాళ్ళ చేతులు అప్పుచ్చుకుని వాటితో కూడా అప్పు చేశావు.

అప్పు ఇవ్వగలవాడిని ఏగుర్తో వడంలో, ఎరుకున్న వాడికి ఎర వేసి పట్టుకోవడంలో, పట్టుకున్న వాడిని ఆకట్టుకోవడంలో అనక వాడిచేత అప్పు—అసలా పాటికి వాడివ్వబోయే అప్పు నీ దృష్టిలో వాడివ్వవలసిన బాకీగా తయారయిపోయి ఉంటుంది—కక్కించడంలో అది మళ్ళీ ఇవ్వకుండా చెల్లు పెట్టించడంలో నీకు నువ్వే సాటి అనిపించుకున్నావుడు. నిన్ను చూపించి విశ్వామిత్రుడిని నక్షత్రకుడూ, అతడిని ఇతడూ హేళన చేసుకున్నారు. చీప ఉపాధ్యాయులకు కుమస్తాలకూ వారి వారి ఇల్లాళ్లు నిన్ను ఆదర్శంగా చూపించేవారు. ఋణదత్తుడు అప్పు అడగడంలో చూపే ప్రతిభలో సగమైనా నువ్వు కష్టాలూ, పన్నులూ, బాకీలూ వసూలూ చేయడంలో చూపితే ఖజానా ఇంత భారమని ఉండేది కాదు అంటూ మహామంత్రులు, ఇతర రాజోద్యోగులూ అయా వసూళ్ళ ఉద్యోగులకు చివాట్లేసేవారు.

ఈ విధంగా నీ పేరు సమ్మరంగా మారిపోతున్న రోజుల్లో ఈ అమ్మాయి ఋణసుందరి నిన్ను గురించి వింది. ఆమె తండ్రి ఋణకేతుడు కొన్నాళ్లు ఉద్యోగం చేసి తరవాత ఇదేమిటని అప్పుచేసి బాగా డబ్బు గడించాడు. అయితేను ఈ ఋణసుందరి కాక, అఋణ, కఋణ అని మరిద్దరు పుత్రికలు. తనఆస్తిని నిర్వ్యాకం చేసి నిలబెట్టే కులదీపకుడు లేనందువల్ల, ఉన్న ముగ్గురు కూతుళ్లలో ఋణసుందరి అనే చిన్నదాన్ని అధికారిణిగా ఎన్నిక చేసుకొని డబ్బుని ఎలా కాపాడుకోవాలో, దొంగల నుండి అప్పులడిగేవారి బారినుండీ ఎలా తప్పించుకోవాలో. తప్పించుకొంటున్నట్లు నటించాలో ఆమెకు బాగా నూరిపోశాడు.

ఇంకోడు పైకొస్తే అదృష్టం తోసుకొచ్చినట్టు. మన విషయంలో మటుకు అది కేవలం కత్తిలేని ప్రజ్ఞ. —ఒక సూక్తి.

ఒకరోజున నువ్వు నీ మిత్రులతో కలసి కులాసాగా అప్పులగురించి, ఇచ్చిపుచ్చుకోడాలలో ఒడుపుల గురించీ కబుర్లు చెబుతున్నావు. అంతా శ్రద్ధగా వింటున్నారు.

"...అసలడిగేవాడి తేజంలో కొంత ఉంటుంది. ఏదీ మాటవరసకి చెబుతా మీరో వరహా ఇలా ఇవ్వండి చెబుతా...మీరోటి ఇవ్వండి. శ్రేష్ఠిగారూ తమరు ఒక హస్తం దయచేయించండి. కొత్వాలుగారి అల్లుడా! నువ్వోడు మంజూరు చేయించు" అంటూనే హడావుడిగా వాళ్ళేం చేస్తున్నారో, వాళ్ళకే తెలిసేలోగా రొండు పుంజీల వరహాలూ పుచ్చుకు రొండిన దోపుకుని కల్లబొల్లి కబుర్లు మరి నాలుగు చెప్పి, మీ వరహాలు మళ్ళీ వారంలోగా పంపిస్తానంటూ నక్కాపోయేవు.

నిన్నోవాకంట కనిపెడుతున్న ఋణసుందరి చెలికత్తె, ఋణతిలక అనేది హఠాత్తుగా అని ముసుక్కున వేలేసుకుని నిన్ను పిలిచి, "ఓ చిన్నవాడా మా ఋణసుందరి దగ్గిరఅప్పు సంపాయించగలవూ?" అంది.

అదెంతపని అనుకుని ఆ మాటే అని, మర్నాడే నువ్వు ముస్తాబై జలతారు కండువా వేసుకుని హాయిగా ఋణకేతుడింటికి, ఆయన ఇంటలేని వేళ వెళ్లి "అయ్యా! ఋణకేతుడుగారున్నారా?" అన్నావు.

ఋణసుందరి సావిట్లో ఉయ్యాల ఊగుతోంది. "లేరని నిజంగా మీకు తెలీదా" అంది వెటకారంగా.

"అమ్మా అయినింటి పడుచు అనతగ్గమాటలు కావివి. అయినా అడిగావు కాబట్టి చెబుతున్నా. వారు లేరని ఖరారు చేసుకుందికే అడిగాను." అన్నావు నువ్వు వినయంగా.

"ఎవరు మీరు ఏం కావాలి?" అంది ఋణసుందరి నిర్లక్ష్యంగా.

"నా పేరు...ఋణదత్తుడు" అన్నావు గంభీరంగా నిలచి కండువా సవరించుకుంటూ.

ఊహలలో చిన్నది తెల్లబోయింది. తానిన్నాళ్లు ఎదురుచూస్తున్న ఘనుడు ఎదట నిలబాడన్న తలపు రాగానే ఆమె చెంపలలో కెంపులు వెలిగాయి.

"ఏమైనా అప్పు కావాలండీ?" అని తెగించి అడిగేటంత ప్రేమ, గౌరవం పెల్లుబికాయి ఆమెలో. సుశిక్షితురాలు కాబట్టి అంతలోనే ఆ ఊహని నిభాయించుకుని కూర్చోండి అంది పీఠం చూపిస్తూ.

నువ్వుకూడా ఆ ముహూర్తాన అమితంగా కలవరపడిపోతున్నావు. ఇంత అందమైన చిన్నదాని గురించి ఎంత ఘోరమైన వదంతులూ అని. ఇంత చక్కనిదాని దగ్గర క్రూరంగా అప్పు తీసేసుకోవడమేనా అన్న భావంకూడా కలిగి చలించిపోయావు. కాని సుశిక్షితుడవి కాబట్టి ఆ ఊహను నిభాయించుకున్నావు.

*　　*　　*

కథ వింటున్న సుబ్బన్న, నాగలక్ష్మి ఈ మధురఘట్టాన్ని తలచుకుని ఒకరినొకరు ఓరకంట చూసుకున్నారు.

"అదిగో ఆ చూపులే మీయిద్దరినీ ఒకే క్షణంలో మోసగించాయి ఆమె చూపులు నీ చూపులతో కలవగానే నీ గుండె ఝల్లుమని, ఒళ్లు జలదరించి "సుందరీ అడగను. నిన్ను ఋణం అడగను." అనేశావు నువ్వు.


సరిగా ఆ ముహూర్తానికే చిరంజీవి సౌభాగ్యవతి ఋణసుందరికికూడా అలాటి తలపే కలిగి, "అడగండి. మీ యిష్టం వచ్చినంత ఋణం అడగండి ఇస్తాను." అనేసింది.

ఆలోగానే నువ్వు నాలిక్కరచుకుని (అప్పుడు ఒకటేగా) "పది వేలు చాలు" అనేశావు.

ఆ పిల్లా అలాగే మనసు మార్చుకునేదే కాని, మాట జారిందాయె. చేసేదిలేక

(62వ పేజి చూడండి,

ముళ్ళపూడి వెంకటరమణ



కోటుకి కావలసినంత బట్టనే కొనండి
నిజములేని సామెత
"కోటుకి కావలసినంత బట్టనే కొనండి" వంటి అందరికీ తెలిసిన యింగ్లీషు సామెతను తరచి చూస్తే దానిలో ఎక్కువ నిజము ఉన్నట్లు కనపడదు. ఎందుకంటె, మీ కోటును సరియైన కొలతలు యిచ్చి కుట్టించుకొన్నా, అది చాలనట్లుగా శ్రుంగిపోయి యీ కోటువలె తొడుగుకొందుకు పనికి రాకుండా పోవచ్చును! బట్టమీద 'సాన్ఫొరైజ్‌డ్' లేబిలు లేకపోతే ఎల్లప్పుడూ దుస్తులు యిలా శ్రుంగిపోవడము తప్పదు. ఎన్నో సార్లు ఉతికినా కూడ మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ శ్రుంగకుండా ఉండడానికి మీరు కొనే ప్రతి గజము నూలు బట్టమీద మరియు కుట్టి తయారుగా ఉన్న దుస్తులమీద 'సాన్ఫొరైజ్‌డ్' లేబిలు ఉన్నదా అని చూడండి.
లేబిలుమీద
SANFORIZED
REGD TM MK
గుర్తు ఉన్నదా అని గమనించండి
అలా చేస్తే మీ దుస్తులు చాలనట్లుగా ఎన్నటికీ శ్రుంగవు!
తనిఖీ చేయబడిన 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడు మార్కుకు అధికారులైన క్లూయట్ పీబోడీ అండ్ కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ. లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెనీ యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు శ్రుంగకుండా ఉండే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్‌డ్' ట్రేడుమార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.
వివరములకు : 'సాన్ఫొరైజ్‌డ్' సర్వీస్, 95, మెరీన్ డ్రైవ్, బొంబాయి-2
SAN 56-3 TE

విశాలభావాలు

“కుమో”

బయటి ప్రకృతిని కౌగలించుకొని గుసగుసలాడుతోంది మసక వెన్నెల. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి విశాల, కిటికీ దగ్గర నిల్చుంది. కొండలమీదినుంచి వీచే చలిగాలికి గజగజ వణుకుతున్నాయి సరుగుడు చెట్లు. చెవులమీదకు జారిపోతున్న ముంగుర్లు లాక్కుంటు ఏదో గొణుగుతున్న దోమను తరిమి వేసింది. వెధవ దోమలు! తేనెటీగల్లా ముసురుతున్న భావాలు ప్రస్తుతాన్నుంచి వెనక్కి ఇంకా వెనక్కి లాక్కుపోతున్నాయి: మనస్సు పొరల్లో నిక్షిప్తంగా ఉన్న గత జీవితానుభవాలు స్మృతిపథంలో ఛాయామాత్రంగా ద్యోతకమయ్యాయి. గతం, ప్రస్తుతం-పాలు, నీళ్ళు కలిసిన విధంగా మిళితమై ఉవ్వెత్తుగా సాగరతీరంలో తరంగాల్లా మనసు గోడను తాకుతున్నాయి. తను జీవితంలో మోసపోయిందా? కొన్ని అనుభవాలు జీవితంలో పొందిన తరువాత ఏ వ్యక్తికైనా అల్లాంటి ప్రశ్నకు సూటిగా జవాబు చెప్పడం అసంభవం.

ఎక్కడికిలా తననుంచి దూరమైపోతున్నాడు వాసు? యౌవనోద్రేకాల్లో తను కన్న కలలన్నీ కల్లలేనా? ఈ విధంగా గాక వాసు ఎలాగా హింసించినా సహించగలదు. తన వ్యక్తిత్వాన్ని మూర్తిభవింపజేసిందే అచంచలమైన సహనం. తనలో ఏమన్నా కల్మషం మిగిలిఉంటే వాసుకోసం తననుభవించిన విరహాగ్నిశిఖలలో కాలి కరిగిపోలేదా? వాసు కౌగిలిలో అతని హృదయకంపనానికి అనుకంపంగా తనను రూపొందించుకొని, అతని అనిర్వచనీయమైన స్వప్నాల్ని యథార్థం చెయ్యాలని చేసిన యత్నమే తన జీవిత సాఫల్యంగా భావించింది. అతడు తననరాల్లో ఎక్కించిన మహోద్వేగాన్ని, భావావేశాన్ని మరింత ద్విగుణీకృతంచేసి మధురాకృతితో మళ్ళీ అతనిలోనికి ప్రసరింపచేసి అతని కళాప్రపంచానికి ప్రతిబింబం కాగలిగింది. ఇప్పుడు గుంటూరు కలెక్టరుగా పనిచేస్తున్న జగదీశ్, మద్రాసులో లీడింగు లాయరుగా ఉన్న సాంబమూర్తి, కాలేజీలో పనిచేస్తున్న కృష్ణ - తన ప్రేమభిక్షను కాంక్షించి విఫలులైనవారిలో కొంతమంది. అయితే తను వాళ్ళందరినీ తిరస్కరించి వాసునే ఎందుకు మనసారా కోరి, తనవాణ్ణిగా చేసుకోవాలని తపించి, తపస్సుగా నిరీక్షించి, అతని సన్నిధినే మహాప్రసాదంగా స్వీకరించి వివాహం చేసుకుందో తన గ్రాడ్యుయేటు విజ్ఞానానికి అందని అనేక విషయాల్లో మొట్టమొదటిది. అతని కవితాశక్తి, రసదృష్టి తన హృదయ విపంచిపై క్రొత్తస్వరాల్ని మీటినమాట నిజమే. అతని కావ్యసృష్టిలో తను ఒక పాత్రయై తాదాత్మ్యం పొంది మరో లోకపు వాకిలి చెంత నిలచిన మాట అతిశయోక్తి కాదు. తనలో ఏవో తెలియని తీయని తలపుల తలుపులు తెరిచి, తన నరాల్లో అవ్యక్తానందపు వాగులు వేగంగా ప్రవహింపజేసేది - ఏదో ఒక నిబిడమైన శక్తి అతని వ్యక్తిత్వంలో నిండి ఉంది.

మబ్బుచాటునుంచి బ్రతికి బయటపడ్డాడు చంద్రుడు తెల్ల ముఖంతో, మందంగా వీచే గాలికి, ఊగాడుతుంటే చంటిబిడ్డల మూలుగుల్లా చిఱుశబ్దాలతో మునుగు తీస్తున్నాయి సరుగుడుచెట్లు. దీపంచుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన పురుగు గోడమీద వాలి సోలిపో



తను జీవితంలో మోసపోయిందా?

★ విశాల భావాలు ★

యింది. పొంచి ఉన్న ఒల్లి కబళించాలని దగ్గర కొస్తోంది. తలమీద మప్లగ్న్ను వగులు చేసుకొని అప్రయత్నంగా గోడనున్న అద్దంలో తన ముఖం చూసుకుంది. భౌతిక స్వరూపాన్ని యథాతథంగా ప్రతిఫలింపజేస్తుంది అద్దం. కాని ఈ చక్షువులకు గోచరంగాని అంతర్యమూ రినో! హృదయం అర్థం చేసుకొంటుంది. రక్తం నిజమని ఋజువు చెయ్యాలి. అది తన కెంతవరకు సాధ్యం? తన ముఖంలో ఒకప్పుడు వాసుకి కనిపించి కలలోకి ఈడ్చి కెళ్ళిన సుధామయ స్వప్న రేఖల కాంతిలోని సాంత్వన సుధావల్లవలు కొలవాహినిలో ఇంకిపోయాయా? తనని గురించిన నిజరూప ఛాయల్ని వాసు మనసులో చూడుకోవాలి. అతని కనుపాపల్లో పోల్చుకుని నిజమనినిరూపించుకోవాలి, అంతవరకు తనకుశాంతి లేదు.

ఇంతలో బాబిగాడు మూలిగాడు. మెల్లగావెళ్ళి చిమ్మెకొట్టింది. వాడు నాన్నకొసం కాబోలు చిట్టిచేతుల్లో కళ్ళు మూసుకునే వెదుకుతున్నాడు. దిండు దగ్గరగా జరిపింది. కావలించుకుని పడుకున్నాడు పిచ్చితండ్రి! వాడు నవ్వుతుంటున్నాడు. ఏ స్వర్లోకపునిధుల్లో విహరంచేస్తోంటో వాడిమనస్సు బుగ్గనుపడ్డ సొట్టచూసి మురిపెంతో ముద్దెట్టుకుంది. అచ్చంగా వాసే! అలాఅంటే కాదంటాడు కొంటెతనానికి. తమ స్వప్నాలఫలం! వాసు ఇన్నాళ్లనుండి తనపట్ల పరధ్యానంగా ఉన్నా వీణ్ణిమాసేగా ఓదార్చుకుంది! వాడి బోసినవ్వులలో భావాలను, తప్పటడుగుల్లోని తాళధ్వనులను, సెమలికన్ను పుచ్చుకుని రంగుల్ని పరీక్షిస్తున్న గంభీరవదనాన్ని అల్లాంటివాడి చేష్టల్ని అర్థం చేసుకుని, తనలో మాసిపోయిన పసితనపు పసిడి తలపులను నెమరువేసుకుంటూ పిచ్చివాసుని క్షమించేసింది.

నిద్రపోతున్న బాబిగాణ్ణి వదలి దక్షిణ ప్రక్క కిటికీల్లోంచి తోటలోనికి చూస్తూ నిల్చుంది విశాల. అప్పుడే పక్షులు పూలకు మేలుకొలుపులు పాడుతున్నాయి. మత్తుగా వచ్చే సన్నజాజుల సువాసనలు ఏవో మూగ భావాల్ని కదిలిస్తున్నాయి. పడకగదికి దగ్గరగా కావాలని వాసు స్వయంగా నాటిన సన్నజాజిని రోజూ నీళ్ళుపోసి పెంచింది. పూవులంటే వాసుకి ఆపేక్ష. సన్నజాజుల్ని ప్రక్కమీదపరచి నిద్రపోవాలన్నాడు ఒకసారి. తను ఏరి పరిచింది. నీకోసం జాలిగా నవ్వే పువ్వుల్ని చూసి కన్నీళ్ళతో ఏరి పదిలంగా ప్రక్కన పెట్టిన వాసుని హృదయానికి హత్తుకుంది. కొమ్మమీదినుంచి రాలిపడిన చిలుక కూనను తీసుకొచ్చి పెంచి స్వేచ్ఛగా వదలివేసిన వాసు కళ్ళల్లో మెదిలాడు. "నింగి, నీలి సముద్రము కలిసే చోటుకి రెక్కలు కట్టుకొని ఎగిరిపోయి కాలానికి సంకెళ్ళు వెద్దామా" అని తన కళ్ళల్లోకి చూసి అమాయకంగా అడిగిన వాసు కంటిపాపలో కన్నీటికణమె కరిగిపోవాలనుకుంది, తను ఆరోజు వీచిలో, ఆ ఘట్టాన్ని తల్చుకుంటే వాసును తనెందుకు ప్రేమిస్తోందో అస్పష్టంగా స్ఫురిస్తోంది.

ఆ భావావేశంలోని అనుభూతికి పొర్లి వచ్చిన కన్నీళ్లను చెంగులో తుడుచుకుంది. వాసును తను అనుమానించలేదు. తన స్నేహితురాళ్లంతా చెప్పినట్లు తనలో రసానుభూతిని పొందలేక సుశీలదగ్గరకు పోతున్నాడా? అదే నిజమయినా వాసును తను నిందించదు. అతడు తనహృదయప్రాంగణములో మొలకెత్తించిన ప్రేమలతలు కుసుమాలసువాసనలనే అనుభవిస్తూ మన్నించగలదు. తను ఇన్నాళ్లుగా ఆర్జించిన

> సాధారణంగా పిల్లలు తలుచుకునే దేవుడిముఖం అచ్చు వాళ్లమ్మ ముఖంలాగేవుంటుంది.
>
> —జె. ఎమ్. బారీ

విజ్ఞానం, సంస్కారం తనలో ఈర్ష్యా భావాన్ని రేకెత్తించడానికి తోవివ్వవు. అతడామెను తనకంటే ముందే ఎఱుగునట! అయితే తను పొందిన ప్రేమానుభూతి చంచలము. అసలు అనుభూతికి అశాశ్వతత్వము ఎక్కడిది? అది ఒకక్షణమే అయినా, క్షణం అశాశ్వతం కాదుగా! అయినా తను అనూయాగ్నిజ్వాలల్లో కాలిపోదు. వాసు పట్ల తను అమృతమూర్తిగానే ఉండగలదు. ఆ పవిత్రత, ఉదాత్తత, స్థైర్యము ఉన్నాయి. ఆ భావంతో ఏదో నూతనోత్తేజంతో వళ్లు పొంగినట్లైంది. సుశీలను తీసుకొచ్చి ఇక్కడే ఉండమని చెప్పాలని నిశ్చయించుకుంది.

బయట దట్టంగా ఆవరించిఉన్న పొగమంచు తెరల్ని తెల్లని కాంతిరేఖలు ఆవరించి వింతసోయగాన్ని చేకూరుస్తున్నాయి. తూర్పుప్రపంచానికి వీడ్కోలు చెబుతు మెల్లగా పడమటికి తరలిపోతున్నాడు చంద్రుడు దిగులుతో. గేటుతలుపు తీసుకుని వస్తున్న వాసునిచూసి సంతోషంతో తలుపు తీసి నిల్చుంది. ప్రశాంతంగా లోనికివచ్చాడు, వాసు. "వాసూ," అంటూ కౌగలించుకుంది. ఎన్నో యుగాలుగా మరో లోకంలో ప్రియునిరాకకోసం వేచిఉన్న ప్రేయసిలా. తడిగా తగిలిన తలను తడిమి చూసి, "మంచులో తడిసిపోయావు. జలుబు చేయదూ? ఏదీ", అంటూ చెంగుతో తల తుడిచింది. నిశ్శబ్దంగా తుడిపించుకుంటున్నాడు.

"అయితే ఎక్కడికెళ్ళావు వాసూ?" అడిగింది తుడుస్తూ.

"సుశీలదగ్గరకు," అన్నాడు ముభావంగా.

ఎంచేతో అల్లాంటి సమాధానం రాకుండా ఉంటే బాగుండు ననుకున్నది విశాల. వేరొకసమాధానం ఇస్తే ఎంతబాగుండేది! చిన్న అబద్ధం ఆడినా సంతోషించేది. చేదుగా ఉండే నిజాలెవరికికావాలి? కానీ వాసుకి అబద్ధంచెప్పడం చేతగాదు. అయితే తన మనోభావాలు ఎటుతీసికెళ్తున్నాయి? క్షణంసేపు శరీరమంతా అనూయతో వణికిపోయింది. తనలో లేదనుకున్న ఆ విషభావం అంతరహస్యంగా నిక్షిప్తమైఉందా? "ఆ సుశీలను ఇక్కడికి తీసుకురాకపోయారు?" అంది అప్రయత్నంగా. అనుకోనివిధంగా అంతర్యంలో అణిగిఉన్న కల్మషమంతా ఆ మాటల్లో బయటికివచ్చేసింది.

"తీసుకువద్దామనే అనుకున్నాను," అన్నాడు మరో ప్రపంచంనుండి మాట్లాడుతున్నట్లు ఆమె భావాల్ని గమనించని వాసు.

ఆ సమాధానంతో ఆమె మనసు కుంచించుకుపోయింది. మనోనిగ్రహంలో గల నమ్మకాలన్నీ సడలిపోయాయి మనోవల్మీకంలో విషసర్పాలు బుసలుకొడుతున్నాయి. తాను నిస్సహాయ వాసులో తను నమ్మకొన్ని కోల్పోవడం జీవిత సంగ్రామములో ఆధ్యాత్మికంగా ఓటమి సంగీకరించడమే. ఒక సామాన్య వ్యక్తియొక్క ప్రేమకు హద్దు లుంటాయి. వాసు తనవాడు; తన సొత్తు. మరొకరికి అతని హృదయంలో స్థానం ఉన్నదని తెలిస్తే సహించగల హృదయవైశాల్యం తనకు లేదు. ఆ నిజాన్ని ఇప్పటివరకు ఒప్పుకోలేకపోయింది.

వాసు చెప్పుకుపోతున్నాడు: "నిన్ను సుశీలకు పరిచయం చేదామనుకున్నాను. కాని అలా జరగలేదు. నాకు చిరపరిచితురాలైన సుశీల—ఎన్నాళ్లనుంచి క్షయతో బాధపడుతోందో—ఒకగంట క్రితమే చనిపోయింది."

అవి మాటలుకావు: హృదయంలోని బాధ ముక్కలై మాటలుగా గొంతునుండి ఊడిపడ్డాయి.

నిర్ఘాంతపోయింది విశాల. జీవితంలో ఏనాడూ ఒంటరితనాన్ని ఊహించుకుని,

(62-వ పేజీ చూడండి)

జానకీరాముల ప్రణయగాథ

ఇంట్లో పనిమనిషితో కలిసి శుభ్రం చేస్తూ పనులు చేస్తోంది. అప్పుడే భోజనం ముగించి వాకిట్లో యూకలిప్టస్ చెట్ల నడిచింది జానకి. ఆకాశం నిర్మలంగా ఉంది. అప్పుడే మొక్కలలోను తారకల లక్క పరిచి ఎక్కడెక్కడో చూస్తున్నారు. చల్లని పిల్ల గాలులకు జానకి ముంగురులు నుదుటిపై నాట్యంచేస్తున్నాయ్. ప్రశాంతమైన వాతావరణం. ఆహ్లాదకరమైన వెన్నెల. నిర్మల ప్రకృతిని చూస్తుంటే తను గడిచిన వారి కళ్ళ సాంసారిక జీవితంలో మెరుపించే మధుర ఘట్టాలు మళ్ళీ మళ్ళీ జ్ఞాపకానికి వస్తున్నాయ్. ఇంతవరకూ తన జీవితం ఏ చీకాకులూ లేకుండా నిర్మలనదీగమనంలా సాగిపోయింది.

"అమ్మగారూ! అమ్మాయిగారింకా రాలేదండీ", పనిమనిషి రాజమ్మ చీర కొంగుకు చేతులు తుడుచుకొంటూ చెప్పింది.

"జానకి రాజమ్మా! నువ్వెళ్ళు! పాపం యింట్లో పిల్లలు ఎదురుచూస్తుంటారు. కుమారి ఇవ్వాళ కాలేజీలో మీటింగు ఉందట. అందుకే ఆలస్యమౌతుంది." రాజమ్మ యింటిదారి పట్టింది.

కుమారి బి. యస్‌సి. ఆఖరి ఏడు చదువుతోంది. పెద్దబ్బాయి రఘు బొంబాయిలో యింజనీరుగా పనిచేస్తున్నాడు. "నాకోసం కంటికి అక్క ఉండిపోయారు. ఏవిటో యీ రోజుల్లో ఎక్కడ చూసినా ప్రేమ, లవ్ మారేజి, అదీ. యిదీ అంటారు గాని, నిజంగా మా రోజుల్లోనే అది ఎక్కువగా ఉండేదను కుంటుంది" అనుకొన్నది భర్తని తలచుకొంటూ జానకి, రఘు తలంపు రాగానే.

* * *

అప్పటికి జానకి పదహారు సంవత్సరాలు. బి.ఏ. చదువుతుండేది. తెల్లని శరీరచ్ఛాయ, పొడుగు చేతులకి గాజులు, పొడుగాటి జడ, పెద్ద కళ్ళు, చూపుల్లో నిర్మలత్వము, కనులకాటుక, పలు వర్ణాలుగా చిత్రించిన చీరకట్టులో దేవకన్యలాగ ఉంటే, స్నేహితురాండ్రంతా ముద్దుగా కన్నెల ముద్దుగుమ్మ అనేవారు. కాలేజీ రోజుల్లో జానకిని చూసి, సంఘర్షణలో ఆచేతనులై పోయారు,

కాలేజీ యువకులందరిలో కాలేజీ రాజకుమారుడు.

ఒకనాడు......

రాముడు కాలేజి బయటకి రాజ్లి కారం తీసుకొని దగ్గర నిలుచుని వేచి ఉన్నాడు. ఎదురింటమ్మాయి కూడా కాలేజి బయటకి వస్తూ ఆ పరిచయస్థుని గురించి ప్రశ్నిస్తూ చూసింది. అతను యిబ్బందిగా తలవొంచి

వరదరాజులు


ఆ అమ్మాయి కొంచెం చెప్పినట్టు చూసుకొంది. అతను లోపలు తీస్తూ మెలకువగా ఉన్నాడు. ఆ అమ్మాయి చిరచిరా నడిచిపోయింది.

ఆ అమ్మాయి పేరు జానకి. ఆ అబ్బాయి పేరు రాముడు. నిప్పులాంటి ఈ ప్రేమ ఎప్పుడూ చిటపట లాడుతుంది ఆ అమ్మాయి, ఆ అబ్బాయిని చూస్తే. ఆ అమ్మాయి అలా

ఉంటుంటే నిప్పు పుట్టింది పసిపిల్లలా కంటోంచగా గొణుగుతూ ఆ అబ్బాయి. ఆమె చురచురలు చూస్తే అతనిలో వరదా. అతని చిలిపిచేష్టలు చూస్తే ఆమెకి కోపం తనం మరీ ఎక్కువై పోతుంది.

జానకి నల్లంగా, తెల్లగా ఉంటుంది. రాముడు కొంచెం నల్లగా, అందంగా ఉంటాడు. జానకి ఫిజిక్స్ థర్డ్ యియర్, రాముడు ఫైనల్ యియర్. ఆమె స్త్రీ, అతను పురుషుడు. అంతే సాదృశ్యానికి భేదం.

అతను ఆమెను అనుసరించాడు. వారిద్దరి గాలి కదిలించలేక ఆ అమ్మాయి, కొంత కమ్మని అమ్మాయిమీద మనసు పెట్టుకొని అరటిపండు తొక్కమీద అడుగేసి పడబోయి నిలద్రొక్కుకుంటే దానిలో ఆ అబ్బాయి నవ్వులందుకొని పగిలిపోయిన గాజుపోగు ఇక్కడ కొట్టుకుండా నిలకట్టి



★ జానకీరాముల ప్రణయగాథ ★

వస్తున్నాడు. ఆ అమ్మాయి మొహం మాడిన రొట్టెలా ఐపోయింది. అప్పుడే సెడుకాలువలో జలకమాడవస్తున్న వరహాల తారం అతని సంతోషాని కోగలేక ఒక్కసారి వళ్లు విదిలించింది. ఇంకేముంది టకప్ చేసిన అతని తెల్ల చొక్కా, లాగూ, ముక్కూ, మొహమూ అంతా నక్షత్రాల్లా మెరసి పోతున్నాయ్. ఆ చుక్కల రేడు వేషం చూసి ఆ అమ్మాయి ఫక్కున నవ్వేసింది. అతనికి నవ్వాలో, ఏడవాలో తెలియు లేదు. దుమ్ము కొట్టుకుపోయిన కాళ్లూ, చేతులూ కడుక్కొంటుకు ఆమె, వేషం మార్చుకోడానికి అతను యింటిదారి పట్టారు.

అతను తొందర తొందరగా మళ్లీ డ్రస్సు వేసుకొని వచ్చే సరికి, ఆమె కూడ బస్ స్టాండ్‌లో ఉంది, గానీ బస్ అయిదు నిమిషాల క్రితమే వెళ్లిపోయింది. మరే బస్సులు కూడా లేవు. మరో పదినిముషాలే ఉంది కాలేజీకి. రిక్షామీద పోతే కనీసం పాతిక నిముషాలు పడుతుంది. ఫస్ట్ పీరియడ్ యింగ్లీష్ హాయ్రటీ ఉంది. ఎలాగైనా హాజరు కావాలి. టాక్సీలుకూడ కనపడ్డం లేదు. ఎలా చెప్పాలి అనుకొంటున్నాడు. సమయానికి ప్రక్కనుండో టాక్సీ దూసుక పోతుంటే ఆపి అందులో ఎక్కబోయేసరికి ఆ అమ్మాయి ప్రత్యక్షమైంది. అసలు ముందా అమ్మాయేటాక్సీని కేకేసింది. అయినా అతనే ముందుటెంటు రంగాలా తిష్ఠ వేశాడు. పాపం! ఆ అమ్మాయి పోనీ పరోపకారం అనుకొందేమో మరేపేచీ పెట్టకుండా కూర్చుంది. అతను మనసులో నవ్వుకున్నాడు. హుఁ! మనమంటే ఏమిటను కుందో అనుకొని చిన్న ఫోజు విసిరాడు. ఆ అమ్మాయి బుద్ధిగా కూర్చుంది.

ట్యూన్ చేసిన రేడియోలా ఎప్పుడూ వాగే రామానికి పట్టుమని పదినిముషాలు నోరుకట్టుకొని ఉండటమంటే అసాధ్యం. అందులోనూ మిఠాయి పొట్లాంలా ప్రక్కన కూర్చున్న అమ్మాయిని చూస్తుంటే నోరు కట్టుకోలేక పోయాడా అబ్బాయి. ఆ అమ్మాయి ముఖారవిందములోని అందమును గ్రోలుతూ లొట్టలేస్తున్నాడు.

"మీ పేరు?" అతనికి తెలియక కాదు. అయినా అడిగేడు. ఆ అమ్మాయి చురచుర చూసి ఊరుకొంది.

ఆ అబ్బాయి దరహాసంచేస్తూ తల బయటకు పెట్టి ప్రకృతిని తిలకిస్తున్నాడు. అతని చేష్టలకి ఆమె ఒళ్లు మండిపోతుంది.

టాక్సీ సగందూరం తెచ్చి జంక్షన్ దగ్గర ఆపి "టీ తాగి రెండు నిమిషాల్లో వస్తా సార్" అంటూ కేంటీన్‌వైపు వెళ్ళిపోయాడు డ్రైవర్. 'హారి! విడి తస్సాదియ్యా! ఇప్పటికే టైమయిపోయిం దంటుంటే యింకా లేట్ చేస్తాడేం.' విసుక్కున్నాడతను.

అంతలోకే ఎక్కణ్ణుంచి కొట్టుకొచ్చాడో ఓ కుర్రాడు, సజ్జలో పూలు పెట్టుకొని "సార్, సార్! చేమంతి పూలు డజను వేడు సార్! రెండు డజను వేసేదా సార్!" అన్నాడు. "ఛా! ఛా! నా కెందుకురా పూలు," అన్నాడు రామం. ఆకుర్రాడు ఉత్సాహంతో "మీ కొక్కరికు సార్! అమ్మగారికి తీసుకోండి సార్!"అన్నాడు.

"ఓరి యీడియట్, నీ కెంత ధైర్యంరా! అమ్మగార్ని చేసేశావ్ ఒక్కసారి" అనుకొని ఆ అమ్మాయివైపు ఓకసారి చూసి, అంతమాటన్నందుకు ఒక అణా దానం చేసేద్దామనుకున్నాడు. తీరా పాంటు జేబులో చేయిపెట్టేసరికి గుండె చల్లగా ఐపోయి, మెల్లగా గాముకీర్తనలు మొదలెట్టాడు. పాటు మార్చినప్పుడు డబ్బులు మార్చాలని జ్ఞాపకమే లేదు. 'మైగాడ్ ఎలా యిప్పుడు? టాక్సీ వాడికేం చెప్పను' అనుకొని వీలైనంతవరకూ తెల్ల మొఖం వేసినట్లు బయటవారు గుర్తించకుండా ప్రయత్నించాడు. "ఏం సార్! యివ్వనా" అన్నాడా పూలవాలా. వాడిగోల ఎలాగైనా వదలించుకొందామని "సంపంగి ఉంటే యివ్వరా" అన్నాడు బుట్టలో అవి లేకపోటం చూసి, వాడు ముఖం చిన్నబుచ్చుకొని "లేవుసార్" అంటుంటే డ్రైవర వచ్చిటాక్సీ నడిపేశాడు.

టాక్సీ కొంతదూరం పోయాక స్టాప్ చేయించి, ఒక స్నేహితుణ్ణి కలుసుకొని యిప్పుడే వస్తానంటూ ప్రక్క సందులోకి దూరాడు రామం. అదే వెళ్ళటం. అయిదు, పది నిముషాలైనా రాలేదు. జానకి డ్రైవర్‌తో పొమ్మని చెప్పింది. అతడు ఆ అబ్బాయిగురించి ఆగాడు. దాంతో జానకికి కోపంవచ్చి డబ్బు చెల్లించి చకచకా నడిచిపోయింది.


ఇన్ని చిలిపిపనులు చేస్తున్న ఆ అబ్బాయి తన్ని ఏడిపించేందుకే టాక్సీని మధ్యలో దింపించాడని అనుకొని అతని అంతు కనుక్కోవాలనుకొంది బుల్లెమ్మ. అతని చేష్టలు మాత్రం రోజురోజుకూ మితిమీరుతున్నయ్. స్వయంగా బుద్ధిచెప్పాలనుకొంది.

ఒకసారి జానకి టీపార్టీ కని తన స్నేహితురాళ్ళందరనూ ఆహ్వానించింది. అందరూ కలిసి ఆనందంగా విందారగిస్తున్న సమయానికి ఎదురింటి అబ్బాయి అప్పుడే ఎక్కణ్ణుంచో వస్తూ దర్శనమిచ్చాడు. ఎలాగైనా అతన్ని అవమానపరచా లనుకుంది జానకి. అనుకోవటమే తడవుగా అతన్ని ఆహ్వానించింది. రామం సంతోషంతో ఉప్పొంగిపోయాడు. గదిలోకి వస్తూ వస్తూ అరటిపండు తొక్క మీద కాలేసి వెల్లకిలా పడ్డాడు రామం. తన పని నెరవేరినందుకు హాయిగా నవ్వుకొంది జానకి. అందరూ గొల్లుమన్నారు, గాని వాళ్ళంతోసేపు ఆనందించలేకపోయారు. అనుకొన్న దానికంటే చాల పెద్ద దెబ్బ తగిలింది రామానికి. ఏదో సరదాకి ఏడిపిద్దామనుకొంది గాని యింతదూరం వస్తుందనుకోని జానకి అతని తలపై దెబ్బచూసి చాల గాబరాపడింది. ఎంతగానో తనని తానే నిందించుకొంది. ఎలాగైతేనేం ఆస్పత్రిలో చేర్పించింది. అతన్ని జాగ్రత్తగా చూసే బాధ్యతంతా తనే తీసుకోవలసి వచ్చింది జానకికి. అతనిపై ఉన్న కోపం పోయి ఎంతో జాలి కలిగింది. ఇంకొద్ది రోజులకు స్నేహంగా మారింది. ఆ గాయం నానాటికీ తగ్గిపోతున్నా, అతనితో స్నేహం రోజు రోజుకీ పెరిగిపోయింది. ఆ స్నేహం కొన్నాళ్ళకు ప్రేమగా మారటంలో వింతేమీ లేదు. దాని ఫలితమే పెళ్ళి. 'లవ్ మారేజ్,' అయినందుకు యిరుపక్షాలవారి తల్లిదండ్రులు అంగీకరించటం చెప్పుకోవల్సిన విషయం. అంతా చాల స్వల్ప వ్యవధిలోనే.


గత చరిత్రను తలచుకొని జానకి చిన్నగా నవ్వుకొంది.

"వెన్నెల్లో ఒంటరిగా కూర్చొని, విలాసంగా నీలో నువ్వే నవ్వుకోకపోతే ఆ మధురఘట్టమేదో నాక్కూడా కొంచెం వినిపించరాదూ!" ఏభయ్యో పడిలో అడుగిడబోతున్న రామం భార్య నడిగేడు చిరునవ్వుతో, అప్పుడే ఎక్కణ్ణుంచో వస్తూ.

"అన్నానికి లేవండి" అంటూ యింట్లోకి దారితీసింది జానకి కొంచెం సిగ్గుపడుతూ. ★



ముగ్గురు మహిళల ముచ్చట



అతివల అలంకరణకి అవధమంటూ, ఏమిటి? కనక ముస్తాబవుతున్న మణికి చెయ్యారుకుందంటే చేసినంతవరకూ చూసుకోవడానికేగాని చెయ్యదలచుకున్నదంతా చివరికి వచ్చి కాదు! ఆమె నేలమీది అద్దాన్ని నిలువెత్తున పెట్టుకుంది. పరిశీలనకి వీలుగా తల పక్కకి వంచింది. సింహావలోకనంలోని సంతృప్తి చిరునవ్వులో స్పష్టపడింది. ముచ్చటయిన ముస్తాబు. సాంప్రదాయానికి చిన్నమెత్తు భిన్నం కావచ్చు. కాస్త సాహసం కూడా కావచ్చు. అయితేనేం, ఆ కొత్తదనం ఆమె కళ్లని మెరిపించింది. ఆమె దరహాసందర్పణంలో తనను చూచుకున్న అతివ ఆనందం కాదు. కళాస్రష్ట తన సృష్టివైభవాన్ని తిలకించి పొందే తన్మయత్వం!

మణి మిగతా ముస్తాబును మొదలుపెట్టింది. అంతలోనే వాళ్లమ్మ కాంత గదిలోకి వచ్చి చూసి నవ్వుకుంది. "హాసి నీ ఇల్లు బంగారం గానూ! ఏమిటే ఆ పులుముకోవడం?"

పులుముకోవడంట, పాపం! ఏం, అందరూ అచ్చుగుద్దినట్లు ఒక్కలాగే అలంకరించుకోవాలా? అసలు బొట్టుకి కాస్త ఈశాన్యంగా తిలకం దిద్దుకుంటే తప్పా? బుగ్గని చుక్క సొదరుతో పెట్టుకోకూడదు? కాటుక కనురెప్పలకి కాస్త క్రిందుగా మెదుపుకుంటే కొత్తగా ఉండదూ? పిసరంత స్నో

వరికిణీమీద చిందితే, కాటుకా, గోళ్లరంగూ కలిపి మెదిపిన కొత్త చిన్నె కాస్త వేళ్లకి పట్టించుకుంటే, పులుముకోవడం అనెయ్యడమే? అదే ఆధునిక చిత్రకారుడి పనయితే అందరూ అభినందిస్తారు! అతడెలాంటి కొత్త రంగుల్ని కలుపుతాడో, అవి ఎక్కడెక్కడ పులుముతాడో పరికించండి!...కాంత చాదస్తపు విమర్శలని విరమింపజెయ్యడానికి వెయ్యి సమాధానాలు చెప్పొచ్చు! కాని మూడేళ్ల మణి కంతకంటె మహత్తరమయిన ఉపాయం తెలుసు: బావురుమనడం! నొచ్చుకున్న మణి కన్నీళ్లని నవ్వుతూ తుడిచింది కాంత, పొంగి పొరలే మాతృ ప్రేమతో పాపని బుజ్జగించింది.

* * *

ఇల్లాలి ఇంటిపని కవడం అంటూ ఏమిటి? కనక కాంతకి చెయ్యారుకుందంటే చేసినంతవరకూ చూసుకోవడానికేగాని

DL/P. 3A-X52 TL

చెయ్యవలసినదంతా చివరికి వచ్చికాదు! శాంత సావిట్లో నించుని నలుమూలలా పరికించింది. అంతా ఒబ్బిడిగా ఉంది. శుభ్రానికి అలవాటు పడిన ఆమె హృదయం సంతృప్తిపడింది. ఇప్పుడు చూడడానికి వచ్చిన జనానికి చాప వెయ్యడానికి సిద్ధంగా ఉంది. శాంత. స్వాగత సత్కారాలు కూడా సద్గృహిణి బాధ్యతే కదూ. మరి! ఇతర పనులకంటే అది ఉత్కృష్టమూ ఉన్నతమూ అనుకోండి. అయినా తతిమ్మావాట్లకి మల్లేనే దానికీ తయారీ అవసరం...ఇతర పనులా? ఇంటెడు! కళ్లు తెరిచేటప్పటికి కాఫీ వేళవుతుంది కుటుంబానికి. ఆపైన పాచీ, పనీ. అనంతరం పిల్లకి నీళ్లు పొయ్యడం. తర్వాత ఫలహారాలు. ఇంతలో వంట



వేళవుతుంది. కాస్సేపట్లో భర్త భోజనానికి ఇంటికి వస్తారు. ఆయన వెళ్లేక కాస్త అల్లికా, కుట్టుపనీ. తర్వాత మణి మధ్యాహ్నం ముస్తాబు. అమ్మయ్య! ఇప్పుడింక ఒక్క క్షణం కాళ్లు చాపుకోవచ్చునేమో? బహుశా ఒక్క కునుకు తియ్యవచ్చునేమో?...కునుకుకి బదులు చేసుకోవలసిన పనులు వెయ్యి చెప్పగలదు శాంత. ఈవేళ చూద్దురూ: "మణి ముస్తాబంతా మళ్లీ మొదలుపెట్టాలిగా?" అంటుంది. మరే, అమ్మ పనిలాగే అమ్మాయి అలంకరణకీ అంతుంటే కదూ?

* * *

పడతుల ప్రశ్నార్థకాలకి పూర్తవడమంటూ ఎక్కడ? కనక ఇరుగమ్మ రాధ ఒక ప్రశ్న అడిగిందంటే అది అనేకంలో ఒకటి! "ఇంటి పనంతా ఎంత తేలికగా చేసుకుపోతారండీ మీరు! ఇంటెడు పనీ చేసి కూడా అంత ఉత్సాహంగా ఎలాగ ఉండగల రండీ? పాపాయి కూడా మీ వెనక్కాలే పుణికింతాలు పెడుతూ ఎలా తిరుగుతుందో! దిష్టికొడుతున్నా ననుకోరుగదా? అంత ముద్దుగా, ఆరోగ్యంగా చలాకీగా ఉంటుంటే మెచ్చుకోవాలని పించిందండీ. అంతా పెంపకంలో ఉందనుకుంటాను. ఏం పెడతా రండీ. పిల్లలకి?..." సమాధానంగా శాంత పెద్ద లెక్చరు చెప్ప వచ్చు: సమమైన ఆహారాన్ని గురించీ: శరీరారోగ్యాన్ని గురించీ; శక్తికలగడానికి శరీరానికి తగినంత క్రొవ్వు పదార్థాలను సరఫరా చెయ్యడాన్ని గురించీ, చక్కని వంటకాలని గురించీ, వెయ్యి మాటలు చెప్పక్కర్లేకుండా, విషయాలన్నిటినీ ఇముడ్చుకున్న ఒక నిండైన జవాబు చెప్పగలదు శాంత: "డాల్డా వనస్పతి:"

* * *

"కాని..." చెప్పలేదూ, రాధ ఆఖరి ప్రశ్న ఆఖరిది కాదని? ఏ ప్రశ్నా ఆఖరిది కాదు!..."కాని 'డాల్డా' పిండి వంటలకి మాత్రమే వాడుకుంటారనుకున్నానండీ. వంటలన్నిటికీ వాడవచ్చునంటారా?" బూరెల మూకుడు గారెలు వండడానికి వాడవచ్చునంటారా? అని అడిగినట్లుంది అనవచ్చు శాంత. 'డాల్డా'ను పరిశుద్ధమయిన కాయగూరల నూనెలతో చేస్తారనీ, దానిలో శరీరారోగ్యాని కవసరమైన ఎ. మరియు డి విటమినులు కలుపుతారనీ, అది ప్రత్యేకం ఒక వంట సరుకేగాక, ఒక పోషక పదార్థమనీ, పైగా 'డాల్డా'తో చేసిన వంటకాలు ఎంతో రుచ్యంగా ఉంటాయనీ చెప్పవచ్చు. పోపులకి, వేపడాలకీ, ఫల హారాలకి పిండివంటలకీ, 'డాల్డా' వాడుతాననీ చెప్పవచ్చు. వెయ్యి చెప్పవచ్చు, 'డాల్డా' విశిష్టతను గూర్చి. కాని శాంత తన అనుభవ సారాన్నంతనీ ఒక్క వాక్యంలో పొందుపరచ గలిగింది: మా ఇంట్లో వారాని కేడు రోజులూ వంటంతా 'డాల్డా'తోటేనండీ!"

* * *

టిక్కచ్చిగా నిజం చెప్పాలంటే, "మణి వంట తప్ప మిగతా వంటంతా" అనాలి; ఏమంటే, పాప పాచకత్వం ప్రస్తుతం పప్పులూ, బెల్లం, అటుకులూ, బిస్కట్లు వగైరా పదార్థాలకే పరిమిత మయివుంది. అయితే ఆమె గుజ్జెన గూళ్లకి 'డాల్డా'తో అసలే సంబంధం లేదనుకోకూడదు! ఆ పసుపు పచ్చని డబ్బాలో ఆమె లక్క పిడతలని భద్రపరచుకుంటుంది. బాల్యంలో తన కానందాన్నిచ్చిన ఆ డబ్బామీద బొమ్మ 'డాల్డా' చిహ్నమైన ఖర్జూరపు చెట్టు క్రమేపీ ఆమె గుర్తిస్తుంది. పైగా 'డాల్డా'లో కల్తీలవకాశం లేకుండానూ, ఈగలూ, దుమ్మూ పడకుండానూ వేసిన భద్రమైన సీలుయొక్క అవసరాన్నామె అవగాహన చేసుకుంటుంది. చిన్నతనంనుంచీ తనకు చురుకుదనాన్ని శక్తినీ ఇచ్చి తన పెంపకంలో ప్రముఖ స్థానా న్నాక్రమించుకున్న 'డాల్డా'నే తనూ తర్వాత తర్వాత వంటింటికీ వాడుతుందని వేరే చెప్పాలా?

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ బొంబాయి.

DL/P. 3B-X52 TL


అక్కా చెల్లెలు

ఎదురుబొద్దం ముందు నిలబడి చేతికి బ్రేస్‌లెట్ కట్టుకుంటూంది లావణ్య. 'నాన్న ఎవర్నో తీసుకొస్తానన్నారు. ఇంకా రాలేదేమిటో' అనుకుంటూ సాలోచనగా ముఖం చూసుకుంటూంది.

ఆయన రానేవచ్చారు క్రిందనుండి కూడా వుషారుగా పిలుస్తున్నారు.

'లావణ్యా! అమ్మాయ్!'

'వస్తున్నా! నాన్నా! ఒక్క నిముషం' ముంగురులు కొద్దిగా సవరించుకుని చకచకా మెట్లు దిగింది.



'ఇతనేనమ్మా శ్యామసుందర్. నే చెప్పాను చూడు. అన్నట్లు ముందుగది ఖాళీ చేయించావు కదూ. మా పెద్దమ్మాయి లావణ్య. బి. ఏ. పాసైంది.' అంటూ పరిచయం చేశారు.

'నమస్తే' బిడియంగా చేతులు జోడించాడు.

'ఏమోయ్! మీ నాన్నా నేనూ ఎంత క్లోజ్‌గా వుండేవాళ్ళమని! అతని పోలికలు నీలోనూ వున్నాయి సుమా!'

కాఫీ త్రాగుతూ అడిగారు: 'కళ్యాణి ఏదీ?'

'నాన్నా! ఇవ్వాళ గులాబీలు' ఊగుతూ దూకుతూ వచ్చింది కళ్యాణి...దోసిలినిండా గులాబీలు. కొత్తమనిషిని చూసి బెగురుగా ఆగింది.

'మా చిన్నమ్మాయి కళ్యాణి. నేనలా స్నానానికి పోతాను. మీరు మాట్లాడుతుండండి' ఆయన గదిలోకి వెళ్ళారు.

'నాన్న చెప్పారు. ఉదయం మీగురించి' అంది కళ్యాణి.

కె. మాధురి

'ఆ! మీరేంచదివారు?' కుతూహలంగా అడిగాడు.

'నేనాట్టే చదువుకోలేదు. స్కూల్ ఫైనల్ పాసయ్యాను.

'తరువాత?'

'జీవితంమీద దృష్టి మళ్ళించాను.'

ఇద్దర్నీ చూశాడు. ఒకరు లావణ్య. ఒకరు కళ్యాణి.

అందంగా హుందాగా ఆ అమ్మాయిలిద్దరూ—గగనవీధిలో మెరిసే తారల్లా—ఒకే చెట్టుకి పూసిన రెండు అందమైన గులాబీల్లా. నిండుగా గంభీరంగా లావణ్య. అమాయకంగా చలాకీగా కళ్యాణి. ఏమిటో దివ్యానుభూతి.

'నా రూమ్ చూపిస్తే'—అంటూ లేచాడు.

'కళ్యాణీ! మనం పైకిపోదాం పద!'

'చాలా మర్యాదగా కన్పిస్తున్నాడు' అంది కళ్యాణి.

'అమాయకుడు' అంది లావణ్య.

రెండు నెలలు గడచిపోయాయి.

'ఎన్ని పూజలు చేసుకుని అన్ని వరాల్ని

ట్రామునిండా జనం క్రిక్కిరిసి ఉన్నారు లైట్లు ఫైలైపోయాయి. ఇంతలో ఒక పొడుగాటి ఆయన ఒక పొట్టి యువతీమణితో
'మీకు స్ట్రాప్ అందించమంటారా—' అని అడిగాడు.
'థ్యాంక్స్, నేదివరకే స్ట్రాప్ అందుకున్నాను' అన్నది ఆమె.
అతను "హమ్మయ్యా! అయితే కాస్త నా 'నెక్‌టై' వదుల్తారా" అన్నాడు ఎంతో ఆశగా.

పొందాడో శ్యామసుందర్. అందమూ, ఆకర్షణా అతని సొత్తు.' అనుకుంది లావణ్య.

రాగలినమూ, తను కోరుకున్నదేదో తనకే కావాలనే పట్టుదలా ఆమెలో వున్నాయి. 'అతన్ని కనుక్కొని నాన్నతో చెప్పేస్తాను' అనుకుంది నిట్టూరుస్తూ.

అర్ధరాత్రి ఉరుములూ, మెరుపులూ, వాన, హోరుమంటూ గాలి. అప్పటివరకూ ఏదో వ్రాస్తూ కూర్చున్న కళ్యాణి లేచి కిటికీతలుపు తెరచి నిలబడింది. చలికి ఒక్కసారి వళ్ళు జలదరించింది.

ఏ సుందర స్వప్నాల్లో విహరిస్తోందో లావణ్య అదమరచి నిద్రపోతోంది.

శ్యామసుందర్ ఎంత మంచివాడో ఎన్ని వసంతాలలో ఇలాటి ధీరుడికోసం కలలు కంటూ గడపింది: ఇన్నాళ్ళకి సాక్షాత్కరించాడు. నాన్న తనమాట కాదనరు. అయినా చెప్పట మెలా? ఆలోచిస్తూనే వచ్చి పక్కమీద వాలింది.



తరువాత కొన్నాళ్ళకి.

'అతనితో ఏమిటా వెకవెకలు. రిజర్వ్‌డుగా వుండటం తెలీదూ. లావణ్య విరుచుకుపడింది.

కల్యాణి హృదయం తెలియని బాధలో కలిగిపోయింది.

'శ్యామసుందర్ ! నిన్నొకమాట అడుగుతాను. నన్నపార్థం చేసుకోవు గదా!' అంది లావణ్య.

'నన్ను పెళ్ళి చేసుకోవటానికి నీకేమైనా అభ్యంతరముందా ? నీభార్య అనిపించుకునే అదృష్టం కావాలంటే నా కున్న అర్హతలు చాల్తాయా ?' అని అడిగింది.

'లావణ్యా! ఆమె గడ్డాన్ని మునివేళ్ళతో పైకెత్తాడు.

'ఇదే నా సమాధానం. నా కెందుకంత విలువనిస్తున్నావ్. నేనెంత అదృష్టవంతుణ్ని' అన్నాడు.

ఆ రాత్రి చందమామని చూస్తూ కిటికీలోనే కూర్చుంది. చంద్రుడింత హాయినిస్తాడనుకోలేదు. మల్లెలవాసన ఇంత మధురంగా వుంటుందనుకో లేదు. పరిసరాలన్నీ తన ఆనందం కోసమే సృష్టించబడ్డాయా అన్నంత హాయిని గొల్పాయి.

'శ్యామసుందర్ ! ఏం చేస్తున్నావ్ ?

'ఏం కావాలి నీకు' అన్నాడు.

'ఒక్కటే అడుగుతాను నిన్ను. సూటిగా జవాబియ్యి'

'అలాగే' అన్నాడు.

'నాన్న ఎందర్నో చూపించారు. మరెందర్ని గురించో చెప్పారు. వారెవరిలోనూ నే కోరుకున్న మనసు నాకు లభించలేదు. సుందర్ ! నువ్వు వచ్చినంతదగ్గరగా ఎవరూ రాలేక పోయారు. నా మనసు నీకిచ్చాను. దయతో స్వీకరిస్తావా !'

ఏదో విచిత్రానుభూతి కలిగిందతనికి. ఆశ్చర్యంతో ఆమెని రెప్పవాల్చకుండా చూశాడు.

'ఏమంటున్నావ్ ! కల్యాణీ !'

'ఆలోచించి చెప్పు సుందర్ ! నీ జవాబు నాకు నిరాశని కల్గిస్తే నేనేమైపోతానో కూడా వూహించు'

లావణ్యా? కళ్యాణా?

మాటయిచ్చిన లావణ్యను మోసగించనూ లేడు.

మరో మెత్తని మనసును గాయపరచనూ లేడు.

లావణ్య తనని ఆశగా చూసింది.

కళ్యాణికళ్ళు తన హృదయపు లోతుల్ని వెతుకుతున్నాయి.

లావణ్య, కళ్యాణీ ఇద్దరూ ఒకటే తనకి.

ఆరాత్రంతా ద్వంద్వభావాల సంఘర్షణలో నలిగిపోయాడు.

ఆమర్నాడు ఉదయం శ్యామసుందర్ గది ఖాళీగా కన్పించింది.

టేబుల్ మీద రెండు గులాబీల మధ్య పొందుపరచిన తెల్లని కాగితం వాళ్ళ గుండెల్ని మండించింది.

"మీరిద్దరూ నాకొక్కటే. మీరిద్దరిలో ఒకర్ని చేసుకుంటే మరొకరిలో కలిగే క్షోభని కళ్ళారా చూడలేను. మీలో రగులుకునే ఈర్ష్యాగ్నిని సహించటం నాఅభిమతం కాదు. అందుకే నన్ను మరచిపొండి. మన ఎడబాటు సుఖాంతంగానే వుండాలి. విడిపోయినా మనం ఆజన్మాంతం ఒకరి సుఖం ఒకరు కాంక్షించే వారిగానే వుండాలి. మీరు నన్ను ఎన్నటికీ చూడలేని ఏసుదూరతీరాలకో పయనమౌతున్నాను.

కళ్యాణీ! కన్నీళ్ళు తుడుచుకోవూ. లావణ్యా క్షమించవూ!


—శ్యామసుందర్"

కన్నీళ్ళు వాళ్ళని గుడ్డిగా చేశాయి.

'కలలాగావచ్చి ఆశల్ని రేపిపోయాడు' అనుకుంది కళ్యాణి.

'మోసగాడు. వంచనలోకూడా యింత దారుణం వుంటుందనుకోలేదు' అంది లావణ్య ఏడుస్తూ.

ఆ అక్కచెల్లెళ్ల మనసులో ఏవిధమైన భావాలు చెలరేగుతున్నాయో ఎవరికి తెలుసు? ★



రెండు బింట్లు పోయాయి...

పూసపాటి కృష్ణంరాజు



గంట నాలుగైనా వైశాఖమాసం ఎండ తీవ్రంగానే వుంది. సావిట్లో తాతగార్సూ నేనూ చదరంగం ఆడుతూ కూర్చున్నాం. అటు మంగళగిరి పానకాలరాయుడిలాగ అంత దూరం నుంచి ఎవరికో తొంగి చూస్తూ వాళ్ళు గట్టిగా నవ్వుతూ ఏదో చెప్పుకుపోతున్నారు.

సుబ్రడం శంకరం సైకిళ్ళు దిగేరు.

"ఏం బాబూ ఎక్కణ్ణుంచి రావడం?" అని నరసింహరాజుగారు తెలిసి పలకరించేరు.

ఆట ఆపి అంతా అటు తిరిగేం.

"ఎండలో వచ్చేరు ఏమిటి విశేషం తాతా" అని తాతగారు శంకరాన్ని పలకరించేరు. తాతగారికీ తెలుసు అసలు వాళ్ళెందుకొచ్చిందీను.

"పెళ్ళికి చెప్పడానికొచ్చినట్టుంది" అన్నారు శుభవంగా 'రాంభద్రరాజుగారు'.

ఇహా దాచడం ఎందుకని పెద్దవాడైన శంకరం తాతగారితో, 'వాళ్ళ పెత్తండ్రి కూతురు పుత్రికనివిని శ్రీ రాజా కలిదిండి సీతారామరాజుగారి కుమార్తెకు వరహాలరాజు గారికిచ్చి, వచ్చే శనివారం ఉదయం 6 గంటలకు సుముహూర్తంలో వివాహం జరిపించడానికి పెద్దలు నిశ్చయించినారని — మిమ్మల్నందర్నీ శుక్రవారం నాటికే దయచేయవలసినదిగా శ్రీ పెదబాబుగారు మనవి చేయమన్నారు" వినమ్రంగా చెప్పేడు.

"దానికేముంది. తప్పకుండా వస్తామని మీ పెదబాబుగారితో చెప్పు" అని తాతగారు సెలవిచ్చేరు.

"పెళ్ళికి ఎటూ వస్తాం. విశ్రాంతి జాగ్రత్త గనక వీసేడో యేమీ పెదబాబుగారికి?" అన్నారు భోజనప్రియులైన "బంగార్రాజుగారు".

"తమ దయవల్ల దేనికేం లోటు రానీండి" వెంటనే అందుకున్నాడు శంకరం.

అంతా ఘొల్లున నవ్వుకున్నాం.

శంకరం సుబ్రదానికి చేయి త్రిప్పేడు.

వాళ్ళిద్దర్నీ కూర్చోమని, ఫలహారం, మంచినీళ్ళు తీసుకొచ్చి ఇచ్చేను. వాటిని పుచ్చుకుని పెళ్ళికి తప్పకుండా రావాలని అందరితోనూ పేరుపేరున మరీమరీ చెప్పి సెలవు తీసుకుని వెళ్ళిపోయేరు.

"ఇంట్లో శాల్తీ కొడుకు శంకరంవుండగా దూరపు సమ్మంధాలకు పోయేదేమిటి చెప్పు" అన్నారు నరసింహరాజుగారు.

"ఈ పెళ్ళికొడుకు ఏం చేస్తున్నాడు బాబూ" అని ప్రశ్నించేరు తాతగారు.

"నిత్యంగా బెజవాడ మ్యూజియం ఆఫీసులో వున్నాట్ట" అన్నాను ఏదో కొంత తెలిసినట్టు.

తాతగారు చదరంగం ఎత్తుల్లో పడి; ఏమాత్రం ఆస్తిపాస్తులున్నాయి అక్కడేం చేస్తున్నాడు అన్న వివరంలోకి దిగేరు.

'బతుకు జీవుడా' అనుకున్నాను.

"ఏమిటో శక్తి తగ్గిపోతోంది. వారంతె పెద్దపెట్టున తిర్గొస్తూ నుకుంటాను. ఈ పెళ్ళికి తప్పకుండా వెళ్ళాలనేవుంది — ఏమోయ్ పెదబాబూ నీ సవారీబండికి రంగులు వేయించడం అయిందేమిటి? నలుగురం సరదాగా వెళ్దాం' అన్నారు తాతగారు.


"యివాళ పూర్తిచేసేం. మధ్యాహ్నం రంగులు వంచి పెట్టిద్దామనుకుంటున్నాను. తప్పకుండా అలాగే వెళ్దాం తాతయ్యా." అని నవ్వుకున్నారు పెదబాబు.

తిరిగి అంతా చదరంగంలో మునిగిపోయేం.

ఆడపెళ్ళివారి వూరు మా గ్రామానికి దగ్గరగా రెండు క్రోసుల దూరంలో వుంది. పెళ్ళి శనివారం ఆ మధ్యాహ్నం బండ్లు కట్టించి తీసుకుని సవారీబళ్ళు పూన్చుకుని అంతా ప్రయాణం అయ్యాం.

నేనూ తాతగారూ కొత్తగా రంగులు వేసిన పెదబాబు వెనూరిస్త బండిలో బెడ్డింగు పెట్టుకుని కూర్చున్నాం. పెదబాబు పగ్గాలు చేతిలో గట్టిగా పట్టుకుని 'ఏ హాయ్ ...' అని ఎద్దుల్ని ఉసిగొల్పేడు. పాలికాపు పరుగెడుతూంటే బళ్ళన్నీ ఒకదానివెనుక ఒకటి సాగిపోయినై.

పెళ్ళివారి ఊరు చేరుకోవడానికి మూడైనా పట్టలేదు. సావిటిదగ్గర బళ్ళు దిగేసి అంతా చేరేం. పెళ్ళి ఏర్పాట్లన్నీ పెద్ద ఎత్తున జరిగిపోతున్నాయి. సావిటిముందు పెద్ద పందిరి, ఎక్కడ



మాసినా మామిడాకు తోరణాలు. రంగుల గొలుసులూను, రాళ్లకు రంగు కాగితాలు మెత్తేరు. పందిట్లో కట్టిన కాగితపు బుట్టలు గాలికి రెపరెపలాడుతూంటే చూడ ముచ్చటగా వుంది.

పెళ్ళికూతురి తండ్రిగారూ, పినతండ్రిగారూ వచ్చి మమ్మల్ని దయచెయ్యమని ఆహ్వానించేరు సగౌరవంగా. పెట్టెలూ బంధువుల కోసం ప్రత్యేకం ఏర్పాటు చేసిన బసలో దింపమని పెదబాబు నౌకర్లకు పురమాయించేడు.

సుభద్రం వచ్చి "సీమనుకి పంపిన బట్టలు చాలవేమో మన బట్టలు కూడా పంపిస్తే బావుంటుంది" అన్నారు నసుగుతూను.

'దానికేముంది; తప్పకుండా, వెంటనే పంపిస్తాం" అని పెదబాబు పాలకొల్లు పిన్నిగారి జాగ్రత్తగా బట్టలు తీసుకుని సీమనుకి వెళ్ళమని చెప్పేడు.

"విడిది ఎక్కడ ఏర్పాటు చేయిస్తున్నారోయ్" అని తాతగారు అడిగేరు.

"మా స్తంభాల్లో అంతా శుభ్రం చేయించి జంబుఖానాలూ చాపలూ పరిపించేం తాతగార్కి" అని శంకరం తండ్రిగారు అప్పల నరసింహారాజుగారు చెప్పేరు.

"మా సత్రంలో ఏదిటోయ్! లక్ష్మీవిలాసంలోనో, మీ తోటమహల్లోనో చెయ్యవలసింది" అన్నారు తాతగారు.

"ఏదో అంతే; యిదే బావుంటుంది హాయిగా గాలి వేస్తుంది, అంటే సరే అన్నాను" అన్నారు పెద్దవారైన తాతగారి దగ్గర సెలవు తీసుకుంటూ పెళ్ళికొమార్తె తండ్రి గారు.

'బాగానే వుంది!" అన్నారు తాతగారు సంతోషంగా.

రెండు నిమిషాలు నిశ్శబ్దంగా అంతా వుండిపోయేరు. తరువాత ఎవరి పనులు వాళ్ళు ఎవరెవరు పెళ్ళి పెద్దలంతా హడావిడిగా వెళ్ళిపోయేరు.

సాయిత్రం పెద్ద రాజుగారి పరపతి ఖాతర్చుని తాతగారు దర్బారు మొదలెట్టారు.

అనుకున్న వేళకు మేళం రావటంతో మేం పెళ్ళివారంతా బస్సు దిగేరు. కాని అనుకున్నంతమంది తర్లి రాలేరు. బస్సు చార్జీలకు భయపడి వెనక్కి తిరిగొచ్చినా. మా పెళ్ళివారి బసలో అంతా స్నానాలు చేసి బట్టలు వేసుకుని పెళ్ళికొడుకుని ముస్తాబు చేసి విడిదికి బయల్దేరే వేళకి రెండు గంటలు దాటింది.

యీలోగా ఆడపెళ్ళివారంతా అటు తిరిగీ యిటు తిరిగీ నిలువుకాకిరి చేసేరు.

పెళ్ళికొడుకుని ముత్యాల పల్లకీలో కూచోపెట్టి బాజాభజంత్రీలతో తీసుకొచ్చేరు. పెళ్ళికొడుకు విడిదిలో కూర్చున్న తరువాత ఆడపెళ్ళివారంతా కలసి విడిదిలోకి వచ్చేరు. మా పెళ్ళివారంతా నిలుచుని ఒకరొకరికి నేస్తులు చూపిస్తూ పరిచయం చేస్తుంటే పరిచయం చేయించుకుని గౌరవించుకున్నారు. తలపాగాలు చుట్టుకుని తిలకం దిద్దుకుని యిస్త్రీమడతలు నలక్కుండా విడిదిలో వేసిన తివాసీ మధ్యకు వచ్చి సరాసరిగా అంగుళమైనా ప్రక్కకు జరక్కుండా జరిగి కూర్చున్నారు. 'బంగారాజు' యింతవరకూ ముడత నలక్కుండా వెనక్కి పెట్టి తెచ్చిన జరీ అంచు కండువాని విలిపి సాపుచేసుకుని భుజంమీద వేసుకున్నారు.

పురోహితులు లగ్నపత్రికలు చదివేరు. పనసలు కొర్రెం చేశారు. రెండుపక్షాల తరఫునా సత్కారాలు జరిగిన తరువాత గ్రామంలో వున్న పెద్దలు చేరి మా కొంపకి పెళ్ళికొడుకుని పెళ్ళివారిని చూసి 'శభాసు' అన్నారు.

పెళ్ళికుమారుడు పెట్రోమేక్సు లైటు వెలుగులో చెమక్కుమంటూ జరీతలపాగా 'జీరాసగ ఫేస్' మెరుస్తూంటే, మెత్తని పరుపుమీద సింహాసనం వేసుకుని ఎత్తుగా వున్న మా పురోహితుల్లో ప్రతిబింబిస్తూ కూర్చుంటూ, రాచఠీవితో కళకళలాడుతున్నాడు. అత్తరు మట్టూ గంధపు శీశాలతోనూ యిత్తడి పళ్ళెలతోనూ తెచ్చిన ఫలహారాలు 'ఘుమఘుమ' పరిమళాలు విరజిమ్ముతున్నాయి. పెళ్ళికొడుక్కి రెండువేపులా తోటిపెళ్ళికొడుకులు సురవాలూ షేర్వాణీలూ బిగించి నిలకచ్చాలు తలపాగాలు చుట్టుకుని బొమ్మల్లా కూచున్నారు యిద్దరూ ఒక్క పోలికనే వున్నారు.

"వడ్డన అయినాయి. భోజనాలకి ఎవరి

★ రెండు బంట్లు పోయాయి ★

చెయ్యండి" అని లోపల్నుంచి కబురొచ్చింది.

పెట్రోమేక్సులైట్లతోసహా అంతా పొలోమని భోజనాలకి వెళ్ళిపోయేం.

వంటకాలన్నీ రుచికరంగా చేవున్నాయి. తాతగారికిమాత్రం యీ శాకాహారం పడినట్టు లేదు.

"పూతచుట్టలు మా బాగున్నాయండీ" అని నా ప్రక్క కూచున్న పడమటరాజుగారు పాస్ చేసేరు. భోజనాలయింతరువాత తాంబూలాలు వేసుకుని బసలకు చేరుకున్నాం.

"ఏమిటో మొగపెళ్లివారు కొంచం తక్కువగా కనిపిస్తున్నారు!" అన్నారు తాతగారు. ఆ భాగం నాకేం కనుపించలేదు.

"దూరంకదా అందుకని ఏదో తకు మాత్రం వచ్చుంటారు" అన్నాను.

"అదేమిటి? మా రోజుల్లో మాత్రం దూరపు చుట్టరికం చెయ్యలేదూ? చిన బాబు పెళ్లికి మున్నై కార్లలోనూ ఇరవై బస్సులలోను తర్లి వెళ్ళేం. ఆ సప్లయి కేమిటి అమర్యాదేమిటి..." అన్నారు తాతగారు ఆవలిస్తూను.

"తెల్లవారుజామున లేపండి తాతగారూ కళ్యాణ మండపంలోకి వెళదాం అని చెప్పి తాతగారికి నిద్రాభంగం రాకుండా వుండాలని లేచి దూరంగా చతుర్ముఖపురాణంలో వున్న సుభద్రం శంకరంవాళ్ళ దగ్గరకు వెళ్ళి నేనూ ఒక చెయ్యి కలిపేను.

'రాజాకి మూడు పాళ్లూ మారాణీ' ఎత్తి మూడు బేసులూ పంపకం పెట్టేను. "నీకెందుకురా యీ తద్దినం. సత్తెప్ప

> బాకీదారు: నా లెఖ్ఖ తేలుస్తావా లేదా. దబ్బున తేల్చిచెప్పు.
>
> యజమాని: ఉండవయ్యా గొడవ, ఇప్పట్లో తేలేదా ఏమన్నానా.
>
> నీపని ఇట్లావుందా అని బాకీదారుడు టూకీగా ఇలా అన్నాడు.
>
> "సరే అయితే వెంటనే నా బాకీ చెల్లించావని మిగతా వాళ్ళందరికీ చెప్పేస్తున్నాను."

ఎత్తులూ నువ్వూనూ;" అన్నాడు శంకరం. అలిగి ఆట మానుకుని వెళ్ళి పడుకున్నాను.

అనుకున్నట్టూ తెల్లవారుజామున నాలుగు గంటలకే తాతగారు లేచిపోయేరు నిద్దర ముంచుకొస్తున్నా. నేనుకూడా లేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చెయ్యడానికి వెళ్లేను.

వసారా ప్రక్కనే గొత్తిపోతుల్ని చంపి చర్మాలు తీస్తున్నారు. 'బంగార్రాజూ రాంభద్రరాజూ' కత్తిపీటలు వేసుకుని చాపల ముందు కూచున్నారు. 'బంగార్రాజు'ని చూసి నవ్వుకుంటూ స్నానంచేసి బట్టలు వేసుకుని చదరంగంబల్ల పట్టుకుని తాతగారితోసహా కళ్యాణమండపంవున్న నాలుగిళ్ళ భవంతీ చేరుకున్నాను.

అప్పటికే బంధువులతో కళ్యాణమండపం, నాలుగిళ్ళ భవంతీ నిండిపోయేయి. పురోహితులు లయబద్ధంగా మంత్రోచ్చారణ చేస్తున్నారు. భజంత్రీమేళం ఎడతెరిపి లేకుండా మోగిపోతూంది.

పెళ్ళికుమార్తె తాతగారు హుక్కా పీలుస్తూ మా తాతగారినీ చదరంగం బల్లనీ ఆహ్వానించారు. యిద్దరూ చిన్నప్పటినుండీ చదరంగంలో జమాజట్టీలే. తాతగారే ఎత్తు వేసేరు. నేను దగ్గరకూచుని ఆసక్తితో దీక్షగా ఎత్తులు చూస్తున్నాను.

శంకరం వచ్చి పిలుస్తే లేచి వెళ్ళేను. సుభద్రం, శంకరం, నేనూ కలసి వెండి పళ్లేలలో అమర్చిన అత్తరు తాంబూలాలూ, కర్పూరపు పుల్లలూ తలా ఒకటీ యిచ్చి పన్నీరు చల్లేం. చందన తాంబూలాది సత్కారాలన్నీ యథావిధిగా జరిగిపోయినై.

దక్షిణాపు గదిలో అవిరేణి దించేరు. గదంతా పిల్లలతోనూ పేరంటాళ్లతోనూ నిండిపోయింది. తలుపుకి కొంచం సందు చేసుకుని పేరంటాళ్లంతా ఒకరిమీద ఒకరు పడి కళ్యాణమండపంలో జరుగుతూన్న తంతు చూస్తున్నారు. గది దాటి రావడానికి శక్యంకాదు. మండువానిండా రాజులే.

పెళ్లిపీటలమీద కూచుని పెళ్లికొడుకు హోమం చేస్తున్నారు పెళ్లికూతురు చుట్టూ తెర వేసి పట్టుకున్నారు. చెట్టంత విసినకర్రకు చుట్టూ జాలుకట్టి ఇంటి మంగలి విసురుతున్నారు. ముహూర్తం సమీపిస్తోంది.

పెళ్ళికొడుకు మేనమావ సూరపరాజుగారు బుగ్గమీసాలు దువ్వుకుంటూ తలపాగా ఎగరవేసుకుంటూ వచ్చి పెళ్ళికొడుకు చెవులో ఏదో చెప్పేరు. పెళ్ళికొడుకూ ఆయనా కలసి ఏవో గుసగుసలాడుకుంటున్నారు.

శంకరం తండ్రిగారు సుభద్రాన్ని దగ్గరకు పిలచి "ఏమిటి బాబూ ఆ మీసాల మహారాజు పెళ్ళికొడుకు చెవి కొరికేస్తున్నాడు" అన్నారు హాస్యధోరణిలో.

"ఏవుందీ గౌరీదేవిని ఎలా సంగ్రహించుకుపోవడమా అని ప్లాను వేసుకుంటున్నట్లున్నారు" అన్నాడు పెదబాబు.

"ఆ పప్పులేం వుడకవు. మా తమ్ముడ్ని సన్నాలుపాత్రం భద్రంగా చూడమని కాపలా పెట్టేనులెండి" అని శంకరం హుషారుగా చెప్పేడు.

"అవునర్రోయ్, అదే కాదు ఆ దుక్కపూజ, కొబ్బరిబొండం, గోకలీ అవన్నీ చూడమను. పెళ్ళిదగ్గర సామగ్రిలో ఒక్క పూచికపుల్లైనా పెళ్ళికొడుకుతో వెళ్ళడానికి వీల్లేదు జాగ్రత్త" అని చెప్పి హెచ్చరించేరు.

పెళ్ళికొడుకు చెవినుంచి వూడిపడ్డ సూరపరాజుగారు గొంతు చించుకుంటూ. "ఆపండి సిద్ధాంతిగారూ మీ మంత్రాలు" అని 'ఘర్జిం'చేరు. ఆ కేకతో వాయిద్యాలు కూడా ఆగిపోయినై.

"యీ పెళ్ళి జరగడానికి వీల్లేదు. సూరపరాజంటే ఏమనుకున్నారో" అని చిందులు తొక్కడం ప్రారంభించేరు. వాతావరణం అంతా స్తంభించిపోయింది. అంతా ఆశ్చర్యపోయి చూస్తున్నారు ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు. తెల్లముఖాలు వేసి ఒకర్నొకరు చూసుకుంటున్నారు.

కంకణం కట్టుకున్న పెళ్ళికుమారుడు పీటలమీదనుంచి లేచిపోయేడు.


"డబ్బులేని దర్జాలూ మెహర్బానీలూ ఎందుకూ? సాంప్రదాయంట! సాంప్రదాయం మాకూ వుంది చప్పినంత. మా తాతలంతా మహారాజులే. అవేం పనికిరావు. అనుకున్నట్టూ పదిహేను వేలూ నగదు చెల్లించవలసిందే. యిస్తారో లేకపోతే చెప్పండి వెళ్ళిపోతాం" అన్నాడు పెళ్ళికొడుకు.

చదరంగం ఆడుతోన్న తాతగారు 'అయ్యో' అని నోరు నొక్కుకున్నారు.

డబ్బు. కట్నం కాబోలు. తనకాలంలో యిలా ఏ పెళ్ళైనా జరిగిందా! పెళ్ళికొడుకు పీటలమీద కూర్చుని నోరు నదపడమే! హద్దూపద్దూ లేనట్టుంది. పైగా సాంప్రదాయంఅంటాడు! చదువుకున్నట్టు; చదువు. ఎందుకూ నామోషికూడా" అనుకున్నారు తాతగారు.

"క్షమించాలి అన్న సమయానికి లెఖ్ఖ జతపళ్ళేదు. తప్పకుండా యిచ్చుకుంటాను. ముందింతేదో కానివ్వండి" అని పెళ్ళికుమార్తె తండ్రిగారు సూరపరాజుగారి రెండు చేతులూ పట్టుకున్నారు.

"అంత్యనిష్ఠూరంకన్నా ఆదినిష్ఠూరం మేలన్నాడు. అవేవీ పనికిరావు – గతిలేకపోతే మానుకోవాలి. ముందు డబ్బు పడి


కీటక పత్రిక
పేరుపడ్డ దోమల నాయకురాలి దుర్మరణము!
ఆమెను ఫ్లిట్ ఆయుధదారుడు హఠాత్తుగా పైనబడి అమానుషంగా హత్యచేసేదని తెలుస్తోంది. ఆమె వెంటనే మరణించింది.
FLIT
KILLS
ESSO
ఫ్లిట్ ఆయుధదారుని ఘాతక చర్య!
మలేరియా దోమల సంఘమునకు పేరు పడ్డ నాయకురాలైన కుమారి చురుక్కు-కుట్టు అనాఫిలిస్ ఆదివారము ఉదయము దుర్మరణము పొందిందని తెలియవచ్చింది.
ప్రొద్దున్నే మానవ రక్తపానము తరువాత మామూలుగా మంచాల వారి వీధిలో షికారుకు వెళ్లిన
'మన రోజులు నిండేయి సుమా!'
స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ. లో సంస్థాపితము)

★ రెండుబంట్లు పోయాయి ★

తే నే శుభకార్యం జరుగుతుంది. అంతే."
అని పెళ్ళికొడుకు పెళ్లరుగు దిగిపోయేడు.

"వీడు రాచపుట్టుకే పుట్టాడా!" అనుకున్నాడు తాతగారు.

"కట్నం యిస్తున్నామన్నట్టు మా వెధవ నాతో చెప్పలేదండీ" అంటూ చదరంగం విడిచిపెట్టి లేచి వెళిపోయేరు పెళ్ళికూతురు తాతగారు.

బంధువులందరిలోనూ పెద్ద కలకలం బయల్దేరింది. పెళ్లికుమారుడితో వచ్చిన పెద్దా చిన్నా ఎందులోనూ కలుగజేసుకోవడం లేదు. పెళ్ళికుమార్తె తండ్రిగారికి ముచ్చెమటలూ పోసినై. పెళ్ళికొడుకు కెంత మాటన్నాడు! నలుగురిలోనూ పరువు పోయేటట్టుంది. ఎలాగ?

చరచర లోపల్లోకి వెళ్ళేరు. బొట్టుపెట్టె తెరిచి వున్న నోట్లకట్టలన్నీ పెట్టి దులిపి తీసుకొచ్చేరు.

డబ్బు సూరపరాజుగారి కందిస్తూ "యీ ఐదు వేలూ వుంచండి. మిగతా లెఖ్ఖ జతపడగానే యిచ్చుకుంటాను" అన్నారు.

"వీరేం పుచ్చుకోకండి మావయ్యా! యీ జతపడ్డాలూ లేకపోడాలూ నా కనవసరం. ఆమాట ముందే ఏడుస్తే జతపడిం తరువాతే వస్తుం, అనుకున్నట్టూ అక్షరాలా జరగాలి. డబ్బు ఒక్క పైసా తక్కువున్నా పనికి రాదు." అన్నాడు పెళ్లికొడుకు.

"ఏదో అంటున్నారు సర్దుబాటు చేస్తామని, ఎందుకు తొందరపడుతున్నావు బాబూ" అని మొగపెళ్లివారితో వచ్చిన ఒక పెద్దాయన కలుగజేసుకున్నారు.

"తమరు కొంచం నోరు మూయించండి" అని సూరపరాజుగారు ఆయనమీద విరుచుకుపడ్డారు. ఆయన వెంటనే లేచి తిరిగి చూడకుండా వెళ్ళిపోయేరు.

శంకరానికీ సుభద్రానికీ చిర్రెత్తుకొచ్చింది. పెద్దలంతా చూస్తూ వుండిపోయేరు. ఏవిటి చెయ్యడం? కాలుగాలిన పిల్లుల్లా తిరుగుతున్నారు. గదిలో పేరంటాళ్ళంతా, విడ్డూరంగా మాటలు విరుచుకుంటున్నారు. పెళ్ళికుమార్తె తండ్రిగారు బుడితిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నారు.

తమ్ముడిదగ్గరకొచ్చి "ఎక్కడైనా లెఖ్ఖ జతపడుద్దంటావా?" అన్నారు.

తమ్ముడు ఉగ్రరూపం దాల్చేడు. కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి.

"చాలు మీ పెద్దరికం" అని బావమరది వైపు ఒక్క చూపు చూసేడు.

"కుదురుతుంది కుదరకేం. మీ రక్కడే వుండండి." అని పెళ్ళికుమారుణ్ణి సమీపించేరు తమ్ముడుగారు.

బావమరది అప్పల నరసింహరాజుగారు "వాయించండర్రా భజంత్రీలూ, సిద్ధాంతిగారూ మీ మంత్రాలు కానివ్వండి, యీ పెళ్లి ఎలా జరక్కపోతుందో మేం చూస్తాం" అన్నారు.

"బాబూ మర్యాదగా పీటలమీదకూర్చో, లేకపోతే పరువు దక్కదు" అన్నారు పెళ్లికూతురి పినతండ్రిగారు.

"లేకపోతే ఏం చేస్తారేవిటి? యీ మోటువ్యవహారం నాదగ్గర సాగదు" అన్నాడు పెళ్ళికొడుకు ధైర్యంగా.

"అదేదో మా ద్దాం" అని శంకరం సుభద్రం కోసం చూసేరు. వాళ్ళు కనుపించలేదు.

"పెదబాబూ! నాలుగు తలుపులూ ముయ్యమ్మా యిదేదో చూస్తాట్ట వీడు" అని ఆజ్ఞాపించేరు పినతండ్రిగారు.

వెంటనే నాలుగు తలుపులూ మూసుకుపోయినై. పెళ్ళికొడుకుని తర్లించుకొచ్చిన వారందరికీ గుండెల్లో బెంగు పట్టుకుంది. ఎంతో కష్టంగా వచ్చేరు. చతురంగబలాలేవి తెచ్చుకోలేదు. ఆయుధాలసలే లేవు. యిక్కడ స్థానబలం విజృంభించింది. దూరాభారం నుండొచ్చేరు. గోడలతో కుళ్ళిపోతున్నారు. ఎక్కడ కూర్చున్న వాళ్ళక్కడే కూర్చున్నారు. గట్టిచిక్కే తెచ్చిపెట్టుకున్నారు. ఏంచెయ్యడమో ఎవరికీ ఏమీ పాలుపోవడం లేదు.

పెళ్ళికుమార్తె మావగారూ పినతండ్రిగారూ కలసి సూరపరాజుని ఒక్క తోపు తోసి పెళ్ళికొడుకుని అమాంతం ఎత్తి ఒక్క కుదుపుతో పీటలమీద కూర్చోపెట్టేరు.

కల్యాణమండపం చుట్టూ చేరిన పిల్లలంతా అదిరిపోయేరు. పురోహితులు ఒక్క గుక్కలో మంత్రాలందుకున్నారు. రాజులముఖాలలో రౌద్రం శౌర్యం వుట్టిపడిపోతున్నాయి. వాయిద్యాలు అనేక శ్రుతుల్లో మోగుతున్నాయి పెళ్లి చూడ్డానికొచ్చినవాళ్లంతా నోళ్లు గాలికి విడిచిపెట్టి చూస్తున్నారు.

"ఏమిటీ కంగాళీచట్రం" అనుకున్నారు తాతగారు.

అవిరేడు గదిలోనుండి ఒక్కసారి వంటకంచాలు మ్రోగేయి. కొంపలంటుకున్నంత గోల వినిపించింది. నలుగురం తలుపులుతోసుకుని వెళ్ళేం.

శంకరం, సుభద్రం చెరో తుపాకీ పుచ్చుకుని కల్యాణమండపం ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆడవారంతా అడ్డుకుని తుపాకీలు లాక్కోవడానికి చూస్తున్నారు. పిల్లన్నరూ వాళ్లకు తుపాకీలు అందకుండా మీదికెత్తి వీరావేశంతో చిందులు వేస్తున్నారు.

వీళ్ళకి మతులుపోయినై. ఏఅఘాయిత్యం చేస్తారో అని నలుగురం తలపడి, బ్రహ్మప్రళయంమీద తుపాకీలు లాక్కుని అవతల గదిలో పెట్టి తాళం వేసేం.

అవిరేడు గదిలో స్త్రీలంతా నోళ్ళు నొక్కుకుని "అయ్యో భగవంతుడా" అని దేవుణ్ణి ప్రార్థించుకుంటున్నారు.

శంకరాన్నీ సుభద్రాన్నీ గదిలో కూర్చోపెట్టి తిరిగి కల్యాణమండపం చేరి గుండెలమీద చేతులు వేసుకుని "హమ్మయ్య" అని కూర్చున్నాను.

ఇంతలో పెళ్ళిగుమీద మళ్లా గొడవ జరిగింది. ఈసారి పెళ్ళికుమార్తె చుట్టూవున్న తెర ఒక్క వూపుతో ఎగిరిపోయింది.

అందరి దృష్టి అటుమళ్ళింది. వాయిద్యాలూ మంత్రాలూకూడా ఆగిపోయినై.

పెళ్ళికుమార్తె లేచి నిలుచుంది. ఏడువారాల నగలతోనూ ముస్తాబై యింతసేపూ తలవంచుకుని సిగ్గుతో కందిపోయింది. ఇప్పుడందర్నీ తలెత్తిచూసి ఒక్క త్రుటిలో గిరుక్కున వెనుదిరిగి అవిరేడు గది తలుపులు తోసుకుని వెళ్ళి పేరంటాళ్లమధ్య పడింది. పెళ్ళికుమార్తె ననుసరించి తల్లిగారుకూడా వెళిపోయేరు.

తాతగారికిదేం అర్థం కాలేదు. ఇంతమంచి రాజుల్లోనూ పరువూ ప్రతిష్ఠా మంటగలిసేయి. "ఏమిటి దొమ్మరి మేళం! వెధవ సంత" అనుకున్నారు.

తక్కినవారంతా నిర్ఘాంతపోయి స్తంభించిపోయేరు. ఐదు, పది, పదిహేను అరగంట గడిచింది. ఏ విషయం తేల్లేదు. సిద్ధాంతిగారు ముహూర్తం దాటిపోతుం దన్నారు.

"దాటిపోతే పోనీయండి రాజాగోరిమాట కేటి. నోగిట్లో సిన్నమ్మిగోరు యీ పెళ్ళికొడుకుని సేసుకోడాని కొప్పుకోడం లేదని సెప్పిరమ్మని అమ్మాలంతా నన్నంపినారు" అని దాసీ చిట్టెమ్మ వర్తమానం తెచ్చింది.

"ఇదేవిటిది! ఈ యెత్తు మరీ పసందుగా వుంది!" అని తాతగారు చదరంగం బల్లకు అతుక్కుపోయి చూస్తూ వుండిపోయేరు.

పెదబాబు తలుపులన్నీ బాగుగా తెరిచేరు. పెళ్లివారంతా ఒకరితో ఒకరు చెప్పకుండా పెళ్ళిగంత ఖాళీచేసి చల్లగా జారుకున్నారు. పెళ్ళికొడుకు ఎలా వెళ్ళేడో తెలీదుగాని ఆవూళ్ళో ఆ రాత్రం పిళ్ళకు నిలువెత్తు బంగారం పోసినా బండి దొరక లేదు. ఆడపెళ్లివారు ఏడుపులతో భోజనాలు చెయ్యకపోయినా బాగా రాజాలు సుష్టుగా పెళ్లి భోజనం చసల్లేదు. ఏటపోతు లన్నీ మిగిలిపోయినై సాయంకాలానికి అంతా ఇళ్లకు తిరిగొచ్చేం.

వస్తూన్నప్పుడు బలగంలో రెండుబంట్లు ఎక్కడో పోయేయని దారిపొడుగునా తాతగారు నొచ్చుకుంటూనే వున్నారు ★



ఆస్ట్రేలియాలోని రెక్సోనా ప్రొప్రయిటరీ లి., తరఫున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారతదేశంలో తయారుచేయబడినది.

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

"మీరు అలా గట్టిగా అరుస్తే ఏ పనీ కాదు!" శివరాం నిశ్చయంగా సమాధాన మిచ్చాడు. భుజంగరెడ్డి కొంత శౌర్యం అవలంబించాలనుకుని అనునయంగా అడిగాడు శివరాంను టైపు చెయ్యమని.

"ఈసారికి చేస్తాను...మరోసారి యింక యివ్వకండి ఇటువంటి ఉత్తరాలు!" శివరాం టైపుచేసి భుజంగరెడ్డికి యిచ్చేశాడు ఉత్తరాలు.

తోటి గుమాస్తాలు కొందరు శివరాం పట్టుదలకు "సెభాష్" అన్నారు. మరి కొందరు "యిలా అయితే ఎంతోకాలం ఇక్కడ ఉండేలాలేవు!" పెదవి విరిచారు. "ఈ విశాల ప్రపంచంలో ఉద్యోగాలు కొరతా?" అనుకున్నాడు శివరాం.

మధ్యాహ్నం రెండుగంటలకు బంట్రోతు వచ్చాడు. శివరాందగ్గరకు.

"అమ్మగారు పిలుస్తున్నారు?"

"ఏ అమ్మగారు?"

"ప్రమీలమ్మగారు"

"ఎందుకు?"

"ఏమో?" సాగదీశాడు బంట్రోతు వ్యంగ్యంగా.

"రాను!" శివరాం మౌనంగా టకటక టైపు చెయ్యసాగాడు.

నానాస్వామి దగ్గరకువచ్చి చెవిలో ఏదో ఊదాడు. శివరాం కాగితం పెన్సిలు పుచ్చుకుని మేడదిగి క్రిందిగదిలో ఉన్న ప్రమీల దగ్గరికి వెళ్ళాడు.

"కాగితాలు పెన్సిళ్లు...రబ్బర్లు...టైపు రిబ్బన్లు...సరఫరా అంతా నేనే చేస్తాను... ఏమున్నా కావలిస్తే నాకు కబురంపాలి!" శివరాంవైపు చూడకుండా అద్దంలో ముఖం చూసుకుంటూ జడలు సర్దుకుంది ప్రమీల.

"ఒక ఉత్తరం చెబుతా...వ్రాసుకోండి!" ఠీవిగా ముఖంపెట్టింది ప్రమీల.

"మీరు ప్రత్యేకము మరికొంత జీతం యిస్తే నాకు అభ్యంతరము లేదు యిటువంటి పనులు చెయ్యడానికి!" నిర్లక్ష్యంగా నవ్వాడు శివరాం.

"ఏమిటలా మాట్లాడుతున్నావు!" కసిరింది ప్రమీల.

"ఉత్తమాటలు...క్రొత్తధోరణిలో" పకపక నవ్వాడు శివరాం.

"నువ్వనేమాటలు నీకర్థమౌతున్నాయీ!" చికాకుగా అరిచింది ప్రమీల.

"నా కర్థంకాకపోతే ఫర్వాలేదు... మీకు అర్థమౌతున్నాయిగా...యింతలో నే యింతకోపం. నమస్తే...వస్తా!" రివ్వున వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు శివరాం. ప్రమీల శివరాం ప్రవర్తన చూసి దిగ్భ్రాంతి చెందింది.

శివరాం సరైన ఉద్యోగి కాజాలడనే నిశ్చయం చేసుకున్నాడు వినాయకరెడ్డి. రెడ్డి అభిప్రాయాలను లెక్క చేయకుండా నియమితమైన గంటల్లో ఆఫీసుపనిచేసి నిర్మొహమాటంగా శివరాం బయటికి పోయేవాడు.

ఒకరోజు సాయంత్రం నానాస్వామి ఎవరో స్నేహితుని కలుసుకోడానికి వెళ్ళిపోయాడు. ఒంటరిగా శివరాం షికారుకు బయలుదేరాడు. ఆరుగంటలయింది. హుస్సేను సాగర్ కట్టవైపు రోడ్డుమీద మెల్లిగా నడుస్తున్నాడు.

'మిస్టర్! శివరాం!' కారు హారన్, స్త్రీ గొంతు ఒక్కసారివెనుకనుంచివినిపించాయి. శివరాం ఆశ్చర్యంగా వెనక్కి తిరిగాడు. ప్రమీల ఒకర్తె కారు నడుపుకుంటూ వచ్చి ఆగింది.

'ఎక్కడికి!' నవ్వుతూ అడిగింది.

'షికారుకు!'

'నేను సినిమాకి వెడుతున్నా...నువ్వు కూడారా!' ఆహ్వానిస్తూ తన ప్రక్కనే ఉన్న మెత్తటి సీటు చూపించింది. శివరాం కొంచెం జంకాడు. ఆ పరిస్థితిలోని వింత చూసి ధైర్యంగా వెళ్ళి కూర్చున్నాడు.

కారు నడుస్తోంది!

'నువ్వేం చదువుకున్నావు శివరాం?'

'బి. ఏ.!'

'అందుకేనా అలా గర్వంగా మాట్లాడుతావు?' పకపక నవ్వింది ప్రమీల 'నేను ఎం. ఏ. చదువుతున్నా!' గర్వగంధముందా అన్నట్లు చూసింది ప్రమీల. శివరాం కొంచెం కించపడ్డాడు.

'నీకున్నంత ధనం, హోదాగల తండ్రి ఉంటే!, నేనీపాటికి అమెరికాలో ఉండేవాణ్ణి!' శివరాం హాస్యధోరణిలో అంతర్గత భావాలను కప్పుకున్నాడు.

'నువ్వు బలేగా మాట్లాడుతావు...అందుకేనువ్వంటే యిష్టం...ఎప్పుడూ పేకాడుకుందుకైనా రాలేదే మా బంగళాలోకి... భోజనం ఎక్కడచేస్తున్నావు......ఈ వేళ నాతో గడపాలి......భోజనం, షికారు, సినిమా అన్నీ నాతో పాటే!' పకపక నవ్వింది ప్రమీల.

సినిమా హాలులోకి వెళ్ళికూర్చున్నారు ఇద్దరు.

ఇంగ్లీషు సంగీతం కమ్మగా మెమ్మదిగా వినిపిస్తోంది. హాలులో అందరు నిశ్శబ్దంగా ఉన్నారు. నాగరికతతో కూడిన ఒక నవీనత ఆప్రేక్షకులలో ప్రతిబింబించింది.

'నాకు ఇంగ్లీషు సినీమాలంటే చాలా యిష్టం!...నీకో!...

'తెలుగు సినీమాలు!'

'అందుకే అలాగున్నావు!' వికిలిగా నవ్వింది ప్రమీల. ఆమె నవ్వుకు చకితులై వారు హాలులోని ప్రేక్షకులు.

సినిమా మొదలైంది. పూర్వకాలపు అమెరికా జీవితం గురించి సినిమా... గుఱ్ఱాల పరుగులు. పిస్టల్ కాల్పులు... స్త్రీ పురుషుల చుంబనాల ఇంగ్లీషు నృత్యాలు - సన్నివేశాలు ఉద్రిక్తంగా ఉన్నాయి. నాయకుడు పిస్టలు కాల్చినప్పుడు గుఱ్ఱంమీద పరుగెత్తినప్పుడు, నాయకురాలిని రక్షించినపుడు శివరాం బుజం హూనమైపోయింది. ప్రమీల ఆవేశంలో ఉద్రేకంతో శివరాం బుజంపై తట్టేది గట్టిగా.

సినిమా పూర్తయాక ఇద్దరు వచ్చి కారులో కూర్చున్నారు.

'ఎలా వుంది?' ప్రమీల కారు నడపడం ప్రారంభించింది.

ఆబిడ్‌లోని పెద్దహోటలుకు తీసుకుపోయింది ప్రమీల. ఎత్తైన కొండమీద పూలతోటకు మధ్యనుంచి లోపలి సౌధాల వరండాలు దాటి ఒక పర్దా ఉన్న చిన్న చెక్క లగదిలోకి తీసుకువెళ్ళింది ప్రమీల.

"ఏం తింటావు?"

"భోజనం!"

ఒళ్ళు విరుచుకుని నవ్వింది ప్రమీల.

"మాంసం తింటావా?"

"అలవాటు లేదు!"

"అందుకే అలాగ ఉన్నావు సన్నగా బక్కగా!" చేతిమీది ఎముకలు తడిమింది జాలిగా ప్రమీల. బిర్యానీ, ఆమ్‌లేట్, బన్ను, రొట్టెలు, పళ్ళు, ఐస్ ఏమేమో తెప్పించింది ప్రమీల. ఇద్దరూ సుష్టిగా తిన్నారు.

"మాంసం తిననంటూ తిన్నావేం?"

'అలవాటు లేదన్నా కాని తిననని చెప్పలేదుగా!"

"భలే వాడివి!" మళ్ళీ శివరాం బుజం అదిరిపోయింది దెబ్బతో.

"నినొక్క కోరిక కోరాలని ఉంది!" శివరాం నవ్వేడు.

"ఈ రాత్రి ఏం కోరినా యిచ్చేస్తాను!" ప్రమీల మత్తుగా జాలిగా అర్ధనిమీలిత నేత్రాలతో మందస్మితంగా శివరాంవైపు చూసింది.

"ఏమీ లేదు. దయయుంచి మాటిమాటికీ నా బుజం మీద బాదకు. అసలే సన్నగా బక్కగా ఉన్నాను!"

శివరాం మాటలకు ప్రమీలకు ఉత్తేజం ఆనందం కలిగింది. మత్తుగా శివరాం దగ్గరిగా జరిగి అతనిమీద ఒరగబోయింది.

"ఆ...ఆ...దూరం... డ్రైవరు ఏమనుకుంటాడు?" శివరాం ద్వంద్వార్థప్రయోగం చేశాడు ప్రమీల ఒక్క నిమిషం కొయ్యబారినట్లు శివరాంవైపు చూసింది.

"మన కారుడ్రైవరు ఏమన్నా అనుకో గలడు!" శివరాం తన వాక్యాన్ని సమర్థించుకున్నాడు. ప్రమీల ముఖభంగిమలు సర్దుకుంది.

కారు హుస్సేనుసాగర్ కట్టమీదకు నడిచింది. ఆ సుందరమైన వంతెనక్రింద సాగర్ లోని నీళ్ళు అలలతో పొంగుతున్నాయి. దూరాన అవలిగట్టున ఎత్తు కొండల మిట్టపల్లాలరోడ్లపై నిలుచున్న భవనాలు విద్యుద్దీపాలు చిన్నగా కనిపిస్తూ ఆకాశవలయం చివరిభాగంలోని నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. పదిగంటల సమయం... జనం చాలా తక్కువగా ఉన్నారు వంతెన మీద. వంతెన రెండువగట్లు అంచులమీద పెరిగి నిలుచున్న పెద్ద పెద్ద వృక్షాలు సొగసుగా గాలిలో ఊగుతో ఆలింగనాలు చేసుకుంటున్నాయ్. ఆ వృక్షాల క్రింది లోయభాగమంతా పొలాలు చెట్లు పిల్లకాల్వలతో అల్లుకుని అగాధంలా కనిపించింది.

ప్రమీల, శివరాం ఒక బెంచిమీద కూర్చున్నారు. ఒక అరగంట మౌనంగా ఏవో ఆలోచనల్లో కొట్టుకున్నారు యిద్దరూ.

"శివరాం!" మత్తుగా చూసింది ప్రమీల.

ప్రమీల ప్రవర్తన గతరాత్రి చూసిన శివరాంకు ఆమెమీద ఏ ముక్కువ కలగలేదు. అయినా మనిషితత్వం అర్థంచేసుకోవాలనే ఆమెతో ఆ సాయంత్రం గడిపాడు.

"మనం యింటికి పోదామా!" లేచాడు శివరాం.

"అప్పుడేనా?"

"మీ నాన్న ఏమీ అనడు?"

"స్నేహితురాలి యింటికి వెళ్ళానంటా!"

> ## అసలు సంగతి
>
> నటుడు మరొకనటుడితో-
>
> "కిందటిసారి వీరవిక్రమ నాటకంలో పాల్గొన్న తరువాత మళ్లీ మీరు నాటకాలు వేయడం లేదేం?"
>
> ఆ మరొక నటుడిలా 'డీలాగా' బదులు ఇచ్చాడు.
>
> "ఆనాటకంలో నన్ను సింహాలకు పడవేసే సీన్‌లో ప్రేక్షకులంతా సింహాల కెందుకు? ఇలా పడవేయమని కేకలు వేశారండీ."

"పూర్తిస్వేచ్ఛ గడించిన నాగరిక నారీమణివి!" నవ్వాడు శివరాం.

ఇద్దరు గృహోన్ముఖులయారు కారులో.

"పండువెన్నెల బాగుంది కదూ!" ప్రమీల శివరాంవైపు చూసింది.

"ఆ. నా జీవితంలాగే తెల్లగా పాలిపోయింది!"

ప్రమీల నిశ్శబ్దంగా ఊరుకుంది.

తమ బంగళాకు అర్ధఫర్లాంగు దూరంలో కారు ఆపేసింది.

"దిగు!...!" శివరాంవైపు చూసింది ప్రమీల జాలిగా.

"ఏం?"

"మనిద్దరం యింట్లోకి వెడితే బాగుండదు"

"ఆ బుద్ధి మొదటనే కలుగుతే బాగుండేదికదూ!" ప్రమీల నివ్వెరపోయింది.

(34 -వ పేజీ చూడండి)

పుస్తక సమీక్షా పోటీ రూ

దక్షిణ భాషా పుస్తక సంస్థ ఆధ్వర్యాన ప్రకటితములైన ఈ క్రింది 30 పుస్తకాలనూ సాంగంగా, సవిమర్శగా చదవండి. ఇందులో ఏదైనా ఒక దాన్ని గూర్చి మీ అభిప్రాయమూ, ఏది ఎందుకు నచ్చిందో, ఎందుకు నచ్చలేదో సంగ్రహంగా వ్రాసి పంపండి. బహుమతి గెలుచుకోండి.

1. చివరకు మిగిలేది - బుచ్చిబాబు, 2-75
2. దేశం ఏమైంది! - ఏ. శుబర్, 4-50
3. సంసార సాగరం - రాజమ్ అయ్యర్, 2-50
4. సుబ్బన్న - 'శాస్త్రి', 1-00
5. సిద్ధార్థ - హెర్మాన్ హెస్, 1-25
6. కూలిన వంతెన - థ. వైల్డర్, 1-25
7. కోనాకీ - పొనాకిట్టుసు, 1-00
8. సంగ్రహాంధ్ర భాషా సరిత్సాగరం - పోతుకేవుకు, 1-50
9. కథామంజరి - సంకలన, 1-50
10. రాజాజీకట్టుకథలు - రాజాజీ, 1-50
11. ప్రసిద్ధనాటికలు - సంకలన, 1-50
12. పిసినిగొట్టు - మోలియర్, 1-00
13. నాలుగు నాటికలు - సంకలన, 1-25
14. మహాత్మా గాంధీ - డిక్వెంటోష్కీకా, 2-75
15. ఐన్‌స్టీన్ - కార్ల్‌సైలా కిమక్, 2-00
16. మంచుబెబ్బులి - టెన్సింగ్, 1-75
17. చైనాలో నా బాల్యం - చియాంగ్ యీ, 2-01
18. కదలివచ్చిన కోటకి - హెయర్డాహల్, 2-50
19. తొలిమానవులు - ఇర్వింగ్ & హన్నా గోల్డ్‌మన్, 2-00
20. కుంజరయూథం - విలియమ్స్, 1-50
21. నీవూ, నేటి విజ్ఞానం - లిసాఫూర్, 1-25
22. వంటింటి సౌభాగ్యం - జానకి, రత్నం, 1-25
23. సౌరము, రాజ్యాంగం - లక్ష్మిస్వామి, 1-00
24. నవీన కావ్యమంజరి - సంకలన, 1-25
25. ప్రాచీన కావ్యమంజరి - సంకలన, 1-50
26. దక్షిణభాషా కథా సంపుటం - సంకలన, 1-25
27. వేటగాడి కొడుకు - కుర్ష్టాండర్, 1-50
28. పేపరు హాయి - కల్కి గోపాలకృష్ణన్, 1-50
29. రాజా-అడవి ఏనుగు - ఆర్. కె. నారాయణ్, 0-90
30. మద్రాసు బీచ్‌లో ఒక సాయంకాలం - శ్రీమతి పి. మరాఠి, 1-50

SOUTHERN LANGUAGES BOOK TRUST

మొదటి మూడు బహుమతులు పొందిన సమీక్షలు
'ఆంధ్రసచిత్ర వారపత్రిక' లో ప్రచురితమవుతాయి
ఈ పోటీ నిర్వహణలో బహుమతుల నిర్ణయంలో
'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సంపాదకవర్గం
సహకరిస్తున్నారని తెలుపుటకు
సంతోషిస్తున్నాము

మీరు స
పములోని
కాలం

300.00 బహుమతి!

రెండవ బహుమతి రూ. 50.00

మూడవ బహుమతి రూ. 25.00

5.00

పోటీ నిబంధనలు

1. ఈ పోటీకి ప్రవేశరుసుము లేదు. పోటీలో ఎవరైనా పాల్గొనవచ్చు.
2. ఒకే పోటీదారు ఎన్నిపుస్తకాలమీదనైనా సమీక్షలు పంపించవచ్చు. కాని, ఒక ఎంట్రీలో ఒక పుస్తకాన్నే సమీక్షించాలి.
3. సమీక్షలన్నీ పోటీదారుల స్వంత రచనలై ఉండాలి.
4. సమీక్షలు తెలుగులో, అరఠావుకో ఒకవైపే, 30 పంక్తులకు మించకుండా ఉండాలి.
5. ఈ సమీక్షలను విఖ్యాతులైన పెద్దలు పరిశీలిస్తారు. ఆ న్యాయమూర్తుల నిర్ణయమే తుది నిర్ణయం.
6. సమీక్షలు పంపే కవర్లపై 'పుస్తక సమీక్ష పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. వచ్చిన ఎంట్రీలపై సర్వహక్కులూ ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు వారివే.
8. సమీక్షలన్నీ 1959 ఆగస్టు 14-వ తేదీ సాయంకాలం ఆఫీసుమూసే లోపల (7-30 గంటలు) ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాదుకు చేరాలి.

...క్షించదలచుకొన్న పుస్తకాలను దగ్గరలో వున్న గ్రంథాలయమునుండి తెచ్చుకోవచ్చు. లేదా మీ సమీ... బుక్ షాపులోగాని, న్యూస్ ఏజెంటు వద్దగాని కొనండి. ఎక్కడా దొరక్కపోతే, ఇంకా ఏవేనా వివరాలు ... మాకు వ్రాయండి.

ANDHRA PRADESH
RASHTRAPATHI ROAD
SECUNDERABAD

★ అన్వేషణ ★

(31 వ పేజీ తరువాయి)

"శివరాం...ఏమనుకోకు!" ప్రాధేయపడింది, ప్రమీల.

శివరాం కారు దిగాడు.

"వీధి గేటు తీసిఉంచుతా!"

"అక్కర్లేదు గోడదూకి రాగలను!"

ప్రమీల కిలకిల నవ్వింది.

"నీ గదిలో దోమలున్నాయేమో... బయట వరండాలో పడుకోకూడదూ!"

"నీ సలహాకు ఒక నమస్కారం!" శివరాం ఆమెమాటలు యింక వినకుండా నడిచాడు ముందుకు.

ప్రమీల కారులో వెళ్ళి యింట్లోకి నడిచింది. మేడమీద విశాలమైన గడ్డి చుట్ట పొగలు వదులుతూ కోపంగా కూతురు వైపు చూశాడు. భార్య కూతురుకు యిచ్చే చనువు వల్లనే తానేమీ అనలేకపోయి కోపం దిగమింగుకున్నాడు.

మేడమీద తండ్రిని చూడకుండా వీధి గేటు ఓరగా వదిలేసింది ప్రమీల. పైనుంచి రెడ్డి అరిచాడు తలుపు తాళంవెయ్యమని. ఒక్క నిమిషం ఆలోచించి గేటు తాళం వేసింది.

మరో అయిగు నిమిషాల్లో శివరాం వచ్చాడు. వీధి గేటు మూసిఉంది. గేటు తీయవలసివస్తుందని రెడ్డి తన గదిలోకి పోయాడు. మేడమీద శివరాం గోడదూకి లోపలికివచ్చేశాడు. మేడమీద కిటికీ లోంచి చూస్తున్న రెడ్డి నిర్ఘాంతపోయాడు. రెడ్డిగారి ఆఫీసులో ఒక నెలరోజులు గడిపాడు శివరాం. ప్రమీల ప్రణయం—రెడ్డి అధికారం... తోటి గుమస్తాల బానిసతత్వం...శివరాంకు అసహ్యం కలిగించాయి. ఈ ఉద్యోగం మానుకుంటే బాగుంటుందని నిశ్చయించాడు.

ఒకరోజు ప్రొద్దున్న మామూలుగా ఆఫీసులో అడుగుపెట్టాడు శివరాం. గుమస్తాల పెద్ద తిన్నగా అతనివద్దకు వచ్చాడు. తన సీటుమీద మరొక టైపిస్టు పనిచేయడం గమనించాడు శివరాం.

"క్రొత్త టైపిస్టు పనిలో చేరాడు?" గుమస్తా కళ్ళు పెద్దవి చేసి నోరు తెరచి సొట్టదవడలముఖం చిట్లించాడు.

"నన్ను ఉద్యోగంలోంచి తీసేశారని చెప్పలేవూ?" శివరాం ప్రశ్నకు గుమస్తాల పెద్ద కోపంతో ఉరిమాడు.

"నాజీతం యిమ్మను!" కోపంతో శివరాం ఉద్రిక్తుడయాడు.

"ఒకవారం పోయాక రెడ్డిగారు రమ్మన్నారు...బ్యాంకులోంచి డబ్బుతీయ్యాలి"

"ఆ సంగతి నే తేల్చుకుంటా!" శివరాం రుసరుసలాడుతూ అడ్డువచ్చే గుమస్తాల పెద్దను ప్రక్కకు నెట్టి లోపలికిపోయాడు.

రెడ్డి నిశ్చలంగా చుట్ట త్రాగుతూ కాగితాలు చదువుకుంటున్నాడు. శివరాం గదిలోకి వచ్చిన సంగతి గుర్తించి తల ఎత్తకుండానే "ప్యూన్!" అరిచాడు రెడ్డి

"నాజీతం యిప్పించండి... చాల అవసరం!"

రెడ్డి మాట్లాడలేదు.

బంట్రోతువచ్చి శివరాంను గెంటెయ్యబోయాడు.

"ఒంటిమీద చెయ్యివేస్తేమాటదక్కదు!" అరిచాడు శివరాం. బంట్రోతు వణికాడు. రెడ్డి కుర్చీలోంచి లేచాడు.

"ఒకవారం తర్వాత కనిపించు!" నిర్లక్ష్యంగా చూశాడు రెడ్డి.

"నాకు తక్షణం కావాలి జీతం!" శివరాం అరిచాడు.

"ఇవ్వను!" రెడ్డి బల్లగుద్దాడు.

"ఇవ్వవు?" ఒళ్ళుమరచిన ఆవేశంతో శివరాం తిన్నగా రెడ్డి బల్లదగ్గరకువెళ్ళి పటపట పళ్ళుకొరుకుతూ కాగితాలుకోసే చాకు తీశాడు.

"ఏంచేస్తావు?"

"జీతం తీసుకుంటాను!" రెడ్డికూర్చున్న కుర్చీమీదకు జరిగి అతనికోటు పట్టుకొని గుంజాడు శివరాం.

ఆఫీసులోని గుమస్తాలు రెడ్డిగదిలోకి త్రోసుకువచ్చారు. శివరాం ఉద్రిక్త భంగిమ చూసి సొట్టదవడల గుమస్తా అడ్డువచ్చాడు. రెడ్డి కోటు సర్దుకున్నాడు. అంతమంది గుమస్తాలు ఆ సన్నివేశం చూసినందుకు సిగ్గుపడ్డాడు రెడ్డి.

"ఇతని జీతం యిచ్చి పంపెయ్యండి!" కోపంగా గుమస్తాల పెద్దవైపు అరిచాడు రెడ్డి.

మరుక్షణంలో వందరూపాయలు శివరాం చేతిలో రాలాయి. నెలాఖరుకాగనే చేతిలోని డబ్బంతా ఖర్చయిపోగా ఉద్యోగం పోయిందని చిన్న శివరాం హతాశుడయాడు. తక్షణం జీతం దొరకకపోతే యీ నగరంలో బ్రతుకు గడపడం ఎలా అని చీకాకుపడ్డాడు. ఉద్రేకం ఆపుకోలేక రెడ్డిమీద యౌవనరక్తపుపొంగుతో ఉరికాడు ఫలితం సానుకూలంగా పరిణమించినందుకు సంతోషించాడు.

బెడ్డింగు చేత్తోపట్టుకుని వీధి గేటుదగ్గరకు వచ్చాడు శివరాం. మేడమీదినుంచి ప్రమీల జాలిగా చూస్తూ చెయ్యిఆడించింది బొట్టు కుక్క మొరిగింది. నానాస్వామి వచ్చి "నమస్తే ... అప్పుడప్పుడు కన్పిస్తుండు... యీ చెరసాలలో కాదు...బయట!" అంటూ వీడ్కోలు యిచ్చాడు.

ఇంతలో మేడమీదనుంచి బంట్రోతు పరుగెత్తుకుంటూ క్రిందికివచ్చాడు.


"అమ్మగారు మీ బెడ్డింగు బస్సుస్టాండు దాక తీసుకవెళ్ళమన్నారు" రెడ్డిగారి ఆజ్ఞతోతన్ను గెంటెయ్యబోయిన బంట్రోతు ఎగురుగా వినయంగా నిలుచున్నాడు. మేడమీద ప్రమీల నవ్వింది.

శివరాం బస్సుఎక్కి తిరిగి మునుపటి హోటలుకు వచ్చేశాడు.

మునుపు తానున్న గదిలో జనం మారిపోయారు. ఫైల్సు వ్రాసుకునే ముసలాయన సంసారం తెచ్చుకుని నగరంలో నివసిస్తున్నాడని విన్నాడు శివరాం.

క్రితం నెల దొరికిన జీతముతో రెండు జతల క్రొత్తబట్టలు కుట్టించాడు ఒక ట్రంకు పెట్టె కొన్నాడు. మర్నాడు ఉద్యోగాలిప్పించే ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లాడు.

వంకీలు తిరిగినజుట్టు, పెద్దతల, లావుపాటి శరీరంతో ఏదో నములుతూ ఒక ఆఫీసరు హాల్లో నిలుచున్న జనంవైపు చీకాకుగా చూస్తూ అరుస్తున్నాడు.


ప్రత్యేక త్రిగుణచర్యతో
గూడియున్న మెక్లీన్స
పెరాక్సయిడ్ టూత్ పేస్టు
1
చాలా బాగుగా
* శుభ్రపరచును!
ప్రత్యేకంగా మెక్లీన్సలోనున్న 'లైపాయిడ్' సాల్వెంట్ మీ పళ్ల మీద యేర్పడు చుండే — మురికిని క్రిములను గలిగియుండే పాచి పొరను నిర్మూలించును. ఈ పొరను కరిగించుటవల్ల మెక్లీన్స మీపళ్లను బాగుగా శుభ్రపరచును.
2
చాలా బాగుగా
* తెలుపుజేయును!
మెక్లీన్సలోనున్న ప్రసిద్ధమైన "పెరాక్సయిడ్" మీ పళ్లకు గల వికృతమైన ధాగులను, గారపట్టిన రంగును తొలగించును — అందువల్ల వాటిని మెరిసేటట్లు తెల్లగా జేయును.
3
మెక్లీన్స
*
బాగుగా కాపాడును!
మీరు మెక్లీన్సను స్వయముగా వాడి దానియొక్క సుప్రసిద్ధమైన రుచిని తాజాదనమును కనుగొనండి. ఇది పనుచిగుళ్లను ఉత్తేజ పరచి, దంతక్షయమును కలిగించే క్రిములను నిర్మూలించును.
బాగుగా పరిశుభ్రపరచును + బాగుగా తెలుపుజేయును + బాగుగా కాపాడును
ఈ మూడు గుణముల సుప్రసిద్ధమైన. కూడిక మీకు త్రిగుణ చర్యను గలిగించును, ఇది మెక్లీన్సలోమాత్రమే ఉన్నది.
అతి శుభ్రమైన, అతి తెల్లని, అత్యారోగ్యవంతమైన పళ్లకోసం.. నేడే మెక్లీన్స కొనండి!

★ అన్వేషణ ★

శివరాం చెప్పిన వివరాలు వ్రాసుకుని, ఒక కార్డు అతని చేతి కందించాడు ఆఫీసరు. శివరాం ముఖంలో ఏ ఆకర్షణ కనిపించిందో, ఆ ఆఫీసరు అతనివైపు తేరిపారి చూశాడు.

"ఏవూరు మీది?"

"గోదావరి ప్రాంతం!"

చిరానందంగా నవ్వాడు ఆఫీసరు.

"రేపు కనిపించు ఒకసారి... ఏదైన ఖాళీ ఉంటే చూస్తా!" భుజంమీద తట్టాడు ఆఫీసరు. ఆ అసూచితమైన ఆదరణ చూసి, బహుశా ఆయన కూడా ఆప్రాంతంనుంచే వచ్చివుంటాడని ఊహించాడు శివరాం.

వాగ్దానం చేసినట్లుగానే ఆఫీసరు శివరాంకు ఒక కంపెనీలో గుమాస్తా ఉద్యోగానికి పంపించాడు. మర్నాడు కంపెనీ డైరెక్టరు అతన్ని ఉద్యోగంలో చేరమని ఉత్తరువు జారీ చేశాడు.

తాను పనిచెయ్యవలసిన టేబిలు చూపించాడు బంట్రోతు. టేబిలుమీద పెద్ద పెద్ద రిజిష్టర్లు దొంతరలుగా పడిఉన్నాయి. మరొక తోటి గుమాస్తా దగ్గరకు వచ్చి ఆఫీసు పని నేర్పాడు. గుమాస్తాల జీతాలను పంచడం, ఆఫీసర్ల ప్రయాణ భత్యాలు నిర్ణయించడం, మొదలైన భాధ్యతలతో, ఆఫీసు డబ్బు దాచవలసిన భారంకూడా అతనిమీద పెట్టబడింది.



ఒకటవ తారీఖు వచ్చింది. ఆఫీసులో జీతాలు పంచవలసిన దినం. బ్యాంకుకు వెళ్ళి డబ్బు తెచ్చి ఇనపపెట్టెలో పెట్టాడు శివరాం. డైరెక్టరు పిలిచాడని వార్త బంట్రోతు అందివ్వగానే కంగారుగా ఆయనగదిలోకి నడిచాడు.

క్రిందటినెల తన ప్రయాణభత్యపు బిల్లు త్వరగా తయారు చెయ్యమని ఆజ్ఞ యిచ్చాడు డైరెక్టరు. ఆలోచిస్తూ తన టేబిలు చేరుకున్నాడు శివరాం.

మధ్యాహ్నము కాఫీఫలహారాలు సేవించటానికి గుమాస్తాలు యథాప్రకారం ఆఫీసు విడిచి వెళ్ళిపోయారు. ఆఫీసు అంతా చాలావరకు ఖాళీగాఉంది. ఏదో ఒకమూల గుమాస్తా లిద్దరు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

గుమాస్తాలకు జీతాలిచ్చే రిజిష్టరు తెరిచాడు. శివరాం ఇనప్పెట్టెలో పెట్టిన సొమ్ము కట్టలు సవరించాడు. ఒక వెయ్యి రూపాయల కట్ట కనిపించలేదు. డైరెక్టరు దగ్గరకు వెళ్ళే ముందు తొందరలో ఇనప్పెట్టె తాళం వెయ్యడం మర్చిపోయేడు శివరాం. తన అజాగ్రత్తకు కంగారుపడి ఆత్రుతతో అంతా వెదికాడు మళ్ళీ, కాని కనుపించలేదు వెయ్యిరూపాయల నోట్లకట్ట.

మూలగా కూర్చున్న గుమాస్తాలను పిలిచాడు. శివరాం జరిగినసంగతి చెప్పాడు. గుమాస్తాలు ఆశ్చర్యపోయారు. తక్షణం డైరెక్టరుకు చెప్పమన్నారు, యీ సంగతి. శివరాం వెళ్లి డైరెక్టరుకు చెప్పాడు సొమ్ము పోయిన సంగతి. డైరెక్టరు ఆవేశంతో శివరాం టేబిలు దగ్గరకి వచ్చాడు. గుమాస్తాలంతా ఫలహారాలకు వెళ్లి రావడంవల్ల ఎవరినీ ఏమనలేక, కోపంగా, చీకాకుగా తన గదిలోకి వెళ్లిపోయాడు డైరెక్టరు.

సొమ్ముపోయిన సంగతి అడవిలోని కార్చిచ్చులా ఆఫీసంతా వ్యాపించింది. గుమాస్తాలు అంతా ఏవో గుసగుసలాడుకున్నారు. డైరెక్టరు అందరినీ పిలిచి సంజాయిషీ అడిగాడు. తక్షణం పోలీసులకు రిపోర్టుయిచ్చాడు. పోలీసులు వచ్చి తనిఖీ చేశారు. కాని పోయిన సొమ్ము దొరకలేదు. పోలీసువాళ్లు తీరికగా కేసు సోదా చేస్తామని వెళ్ళిపోయారు.

"క్రొత్తగుమాస్తా ఉద్యోగం ఊడిపోతుంది!" గుసగుసలాడుకున్నారు తక్కిన గుమాస్తాలు.

"ఉద్యోగం ఊడడమే కాకుండా జైలుకు వెడతాడేమో!" మరొక ముసలిగుమాస్తా భయంతో కళ్ళజోడులోంచి శివరాం భవిష్యత్తు జాగ్రత్తగా ఊహించాడు.

డైరెక్టరు ఉత్తరువుజారీచేశాడు శివరాంకు జీతం యివ్వకూడదని. శివరాంకు మరొక పని అప్పగించాడు. పోలీసుల కేసు విచారణ జరిగి దొంగ దొరికేదాక శివరాంకు జీతం ముట్టదని డైరెక్టరు తెలియజేశాడు.

పోయిన సొమ్ము తెలివిగా శివరాం జీతంలోంచి తీసుకోవాలని డైరెక్టరు పన్నుగడ వేశాడు. చేసేదిఏమీలేక శివరాం ఉద్యోగం నుంచి విరమించలేదు.

రెండు నెలలు గడిచాయి. రెడ్డి ఇచ్చిన జీతం ఏనాడో ఖర్చయిపోయింది. నారాయణ సహాయంవల్ల కోమటి యింట్లో ఒక గది దొరికింది. తన పరిస్థితి తెలుసుకున్న కోమటి యజమాని జాలిగా అద్దెకు తొందర పెట్టకుండా, ధనసహాయంకూడా చేస్తున్నాడు. కష్టదశలో సహాయం చేస్తున్న కోమటి యజమానికి, మానవుడుగా కృతజ్ఞత చూపవలసిన విధ్యుక్తధర్మం తనమీద ఉందని విశ్వసించాడు శివరాం.

వరండా కిటికీ తెరచి బయటికి చూశాడు శివరాం. వేగుచుక్క ప్రకాశవంతంగా మెరుస్తోంది. కోడికూతలు ఎక్కడినుంచో వినిపిస్తున్నాయి. ఆ దినం ప్రయాణం ఆరంభించిన బస్సుల చప్పుడు వినిపించింది. మరొక్క కునుకు తీసుకోవాలని బద్ధకంగా బలవంతంగా కన్ను మూసేడు శివరాం.

మర్నాడుప్రొద్దున్న ఆలస్యంగా లేచాడు ఎనిమిది గంటలకు. ఆదివారం. సెలవుదినం. ఏ కార్యక్రమం చేద్దామా అని ఆలోచించాడు. అన్ని కార్యక్రమాలకు అవసరమైన డబ్బు తనకు లేదని, మౌనంగా పుస్తకపఠనం కాని, వీధిలో కాలు అరిగేలా తిరగడం కాని, చెయ్యడమే తాను చెయ్యగల కార్యక్రమమనుకుని ఒక నవ్వు నవ్వుకున్నాడు.

ముఖప్రక్షాళనానంతరం శివరాం గుడ్డలు వేసుకున్నాడు, నగరంలోకి పోదామని. కోమటి కోడలు కాఫీ తెచ్చి ఎదురుగా నిలుచుంది.

"తీసుకోండి!" శాంతగా నవ్వింది కోమటి కోడలు, కొంగుతో కన్నీరు తుడుచుకుంటూ.

"అక్కర్లేదు!" కసిరాడు శివరాం.

నిలువునా నీరైపోయినట్లు దీనంగా నిలుచుంది కోమటి కోడలు.

శివరాంకు మరుక్షణంలో జాలి వేసింది. అంత్యమైన సహాయం దారిలేనివారికి, అభిమానం చూపించే హృదయానికి ప్రత్యాభిమానం చూపడం మానవధర్మ మనిపించింది శివరాంకు..

ఒక్క నవ్వు నవ్వేశాడు కోపం మానుకుని. కోమటికోడలు కూడా నవ్వింది.

(ఇంకా వుంది) ★

నక్షత్ర ఫలితాలు

| 22-7-59 మొదలు 28-7-59 వరకు |

గ్రహ స్థితి.

శ			
	మకర, కుంభ, మీన మేష ములలో చంద్రుడు.		ర బు
			కు శు
కే	గు		రా

* అశ్విని [చూ. చే. చో. లా] *

ఈ వారము మీకు యోగ్యప్రదము. ధన ధాన్య వృద్ధి కలుగుతుంది వివాహాది కార్య లాలోచనలు ఫలప్రాప్తి పొందుతాయి. ఇష్ట వస్తులాభము, పరోపకారమువల్ల కీర్తి కలుగుతవి. విద్యార్థులకు చదువు బాగా సాగుతుంది. ఖరీదైన వస్తువుల క్రయవిక్రయములలో వర్తకులకు లాభము ఎక్కువ. వాహనయోగము కలుగుతుంది. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు హోదా పెరుగుతుంది. 25 కుటుంబ కలహము.

* భరణి [లీ. లూ. లే. లో] *

ఈ వారము మీకు కార్య భారము ఎక్కువ. వింతమాటలు వినుట పరాక్రమముచే ఘనత, ప్రయాణము, ధనలాభము కలుగుతవి. అనారోగ్య సూచనలు కనపడగా నే జాగ్రత్తపడుట మంచిది. ఉద్యోగస్థులకు స్వల్ప అనుకూలత. విద్యార్థులకు ప్రతికూలఫలితాలు కలుగును. గజస్వామీగులకు వారమంతా అలజడితో పాటు అనుకూలత 22 న పితృవర్గ సహాయము, కార్యలాభము, ప్రయాణము. 28 న అనారోగ్య సూచనలు.

* కృత్తిక [అ. ఈ. ఊ. ఏ]

ఈ వారము యత్న కార్యసిద్ధికి ఆలస్యము కలుగుతుంది. వర్తకులకు లాభగం తక్కువ ఆత్మీయుల ఆరోగ్యము చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్థులకు వనపర్వత ప్రాంతములకు బదిలీఅయే సూచన లున్నవి. రహస్యములను కనిపెట్టుటకు నియోగించబడుతారు. వారమంతా చికాకుగావున్నా వారాంతామంగు అజ్ఞాతమిత్రుని సహాయమువల్ల కార్యసిద్ధి కలుగుతుంది.

* రోహిణి [ఓ, వా, వీ, వూ] *

ఈ వారము ధనాభావము ఎక్కువ. ఎవరి సహాయమువల్ల కార్యసాధన చేద్దామనుకున్నారో వారివల్లనే ఆటంకములు కలుగుతవి. అయినా దైవబలమువల్ల క్రమేణా కార్యానుకూలత అవుతుంది. ఇంట్లోవారి ఆరోగ్యము బాగుండదు. ఉద్యోగస్థులకు ఒత్తిడి. వర్తకులకు నిరాశ. వారమంతా ఆందోళనగా వున్నా సాధుసాంగత్యము, పుణ్యక్షేత్ర సంచారము, నష్టద్రవ్యలాభము కలుగును.

* మృగశిర [వే. వో. కా. కీ] *

ఈవారము ప్రతికూలత ఎక్కువ యత్న కార్యములు శ్రమాధిక్యముతో ఫలిస్తాయి.

బి. నరసింగరావు

కోరుదావాలు అనుకూలిస్తాయి. పరోపకారానికి యత్నపడి సాగక నిందలు పొందుతారు. భార్య ఆరోగ్యము సరిగావుండదు. ఇచ్చిపుచ్చుకొనేసల్ల వివాదాలు. ఉద్యోగస్థులకు అధికారుల ఒత్తిడి వున్నా తోటివారి సహకారము లభిస్తుంది. వారమంతా నిరాశగా వున్నా వారాంతమందు కొంత కార్యసిద్ధి కలుగుతుంది.

* ఆర్ద్ర [కూ. ఖ. జ. ఛ] *

ఈ వారము ఎన్ని అవాంతరములు వచ్చినా లెక్కచేయక పట్టుదలతో ప్రయత్నించి కార్యలాభము పొందుతారు. ఆశించిన సొమ్ము సమయానికి అందక అప్పుచేస్తారు. సోదర సహాయము కలుగుతుంది. ఆత్మీయుల వల్ల నిందలు పొందుతారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, ఇంజనీరింగు శాఖ ఉద్యోగులకు, రంగులు లోహపుసామానుల వ్యాపారస్థులకు కష్టముతోకూడిన యోగము. 23 న ప్రమాదసూచన.

* పునర్వసు [కే, కో, హా, హీ] *

ఈ వారము మీకు యోగ్యప్రదము. బంధువుల సహాయముతోనూ, అధికారుల సహాయముతోనూ ఆటంకములను గడిచి ఫలం పొందుతారు. ఆదాయము వృద్ధి అవుతుంది. వైద్య జ్యోతిషశాస్త్ర ప్రసంగాలు చేస్తారు. ఈశాన్యదిక్కునుండి కుశలవార్త తెలుస్తుంది. కవులకు, గణితశాస్త్రజ్ఞులకు, శిల్పులకు, నటీనటులకు యోగకాలము. 22, 23, 24 తేదీలు ధనలాభము. కార్యసిద్ధి.

* పుష్యమి [హూ, హే, హో, డా] *

ఈవారము మీకు యోగదాయకముగా వుంటుంది. ఆశించిన సొమ్ము చేతికివస్తుంది. నూతన కార్యములు ప్రారంభిస్తారు. కోర్టు దావాలలో అనుకూలత వుంటుంది. పండిత గోష్ఠి జరిపి నూతన విషయాలు తెలుసుకుంటారు. వారమంతా శుభ యోగముతో కూడివున్నా కొంత ఆందోళన కూడా వుంటుంది. 22, 23 ధనలాభము, కార్యసిద్ధి 25, 28 అధిక ఖర్చులు. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగస్థులకూ, పండితులకూ, ఉపాధ్యాయులకూ మేలుగా వుంటుంది.

* ఆశ్రేష [డీ, డూ, డే, డో] *

ఈ వారము వినోదములలో పాల్గొనుట,

★ నక్షత్రఫలితాలు ★

దధి, క్షీర, మధుర పదార్థయుక్త భోజనము రజిత పాత్రలలో భుజించుట, తలచిన కార్యములలో జయము, నీటిమీద ప్రయాణము, తెల్లని వస్తువులు కొనుట మొదలయిన దియోగములు కలుగును. ప్రత్తి, దూది, నూలు బట్టలు, వెండి, బియ్యము, ద్రవ పదార్థజన్యములు క్రయవిక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుగా వుంటుంది. విద్యార్థులకు మంచికాలము. 25, 28 అధిక ఖర్చులు, ఆందోళన.

* మఖ [మా, మీ, మూ, మే.]

ఈ వారము మీకు ధనధాన్య వృద్ధి, కృషి మూలకముగా లాభము, వివాహాది శుభకార్యములగురించి ఆలోచనలు, ఇష్టవస్తులాభము పరోపకారమువల్ల కీర్తివంటి రాజయోగములు కలుగును. విద్యార్థులు వినోదములలో పాల్గొన్నా చదువు బాగా సాగుతుంది. విలువగల వస్తువుల క్రయవిక్రయములతో వర్తకులకు ద్విగుణీకృత లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు యోగకాలము. ఆప్తులతో విందు, వినోదము.

* పూర్వఫల్గుణి (పుబ్బ) *
[మో, టా, టీ, టూ,]

ఈ వారము మీకు కార్యభారము ఎక్కువ, రాబడి తక్కువ. గృహోపకరణములు తీరక కలతలు. ఆరోగ్యము సరిగా లేని సూచనలు కనబడగానే ఔషధ చికిత్స పొందడమే కాకుండా గ్రహరాజైన రవికి శాంతి చేయించుట మేలు. ఉద్యోగస్థులకు కొత్త సమస్యలు. వర్తకులకు ఆందోళన. 23, 24 పితృవర్గ సహాయము, ధనలాభము, ప్రయాణము. 28 ఆరోగ్యభంగము.

* ఉత్తరఫల్గుణి (ఉత్తర) *
(టే, టో, పా, పీ)

ఈ వారము మీకు మిశ్రమయోగము. మొదట్లో నిరాశగా వున్నా మిత్ర సహాయమువల్ల కార్యలాభము పొందుతారు. ధనలోపమువల్ల ఆందోళన. ఉద్యోగస్థులకు ఏమంత బాగుండదు. విద్యార్థులకు బద్ధకమువల్ల చదువుసాగదు. ఆప్తుల ఆరోగ్యము ఆందోళనకలిగిస్తుంది. వారములో అవయోగములు వున్నా మిత్రసహాయము, కార్యసిద్ధి, విదేశీయుల పరిచయము, విచిత్రవస్తు సంపాదనవంటి శుభయోగములు కూడా ఉంటవి.

* హస్త [పూ, ష, ణా, ఠ] *

ఈ వారము మీరు సహాయముపొందదలచుకున్న వ్యక్తి మూలముగా కార్యహాని కలుగుతుంది. ధనాభావం కూడా ఎక్కువ. ఇంట్లోవారి అనారోగ్యము ఆందోళన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక చింతవల్ల దైవముపై భారము వేసి కార్యలాభము పొందుతారు. ఉద్యోగస్థులకు ఒత్తిడి. వ్యాపారస్థులకు నిరాశ. విద్యార్థులకు మంచికాలము కాదు. పుణ్యక్షేత్ర సంచారము, దేవతాదర్శనము, విచిత్రములను చూచుట జరుగును. వారమంతా అవయోగ శుభయోగ మిశ్రమముగా ఉంటుంది.

చిత్త [పే, పో, రా, రీ]

ఈ వారము ఎన్నో ఆటంకములువచ్చి పట్టుదలతో ప్రయత్నించడమువల్ల కూడా లాభము అంతే కలుగదు. ఎక్కువ శ్రమతో ఫలిస్తాయి. కోరు దావాలు అనుకూలిస్తాయి. ఇతరులకు సహాయము చేయబోయి ఫలించక నిందలుపొందుతారు. లావాదేవీలలో వివాదములు కలుగుతాయి. ఉద్యోగస్థులకు అధికారుల అనాదరణ, తోటివారి సహకారము ఉంటాయి. వర్తకులకు వారమంతా నిరాశ, వారాంతమున మేలు. 28న భార్య అనారోగ్యముచే ఆందోళన. విద్యార్థులకు చదువు బాగా సాగదు.

* స్వాతి [రూ, రే, రో, తా]*

ఈ వారము పట్టుదలతో ప్రయత్నించడమువల్లను కార్యలాభమును పొందుతారు. ఆశించిన డబ్బు సమయానికి అందక అప్పు చేస్తారు. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. రసాయనిక శాస్త్రజ్ఞులకు, లోహ సామానులు, రంగుల వ్యాపారస్థులకు కష్టముతో కూడిన లాభము. గనుల యజమానులకు యంత్రములు నడుపు నిపుణులకు, ఇంజనీరింగుశాఖ ఉద్యోగులకు మేలుకాలము.

—ఈ వారము ధరలు:—

నూలు, వస్త్రములు:-నిలకడగా వుండును.
నూనెదినుసులు:-సమస్థాయిలో వుండును.
ఆహారధాన్యములు:-మార్పు లేదు.
బెల్లము, పంచదార, చింతపండు:-మార్పు లేదు.
పప్పుదినుసులు:-మార్పు లేదు.
వెండి, బంగారము:- స్వల్ప తేడాలో వుండును.
సస్యానుకూలముగా వర్షించును.

జన్మనక్షత్రమును బట్టిగాని, జన్మనక్షత్రము తెలియనివారు నామనక్షత్రము (వారివారి పేర్ల ననుసరించి పేరు మొదటియక్షరము)ను బట్టిగాని ఫలితాలు తెలుసుకొనునది. కృష్ణుడను పేరునకు మృగశిరానక్షత్రమును, హృష్ణను పేరునకు స్వాతియు, శ్రీధరుడను పేరునకు చిత్తయును, క్షేత్రపాలుడను పేరునకు హస్తయును, భీముడు, భైరవుడు అనే పేర్లకు పూర్వాషాఢయును చూచుకొనునది.

*** విశాఖ [తీ, తూ, తే, తో] ***

ఈ వారము మీకు యోగకాలము. బంధు సహాయము, అధికారులసహాయము కలుగుట చేతను అన్ని చిక్కులు వీడి కార్యసిద్ధి అవుతుంది. ఆదాయము వృద్ధిపొందుతుంది. శాస్త్ర ప్రసంగాలలో పాల్గొంటారు. కవులు నూతన రచనలు చేస్తారు. బంధువుల క్షేమవార్త తెలిసి సంతోషము పొందుతారు. విద్యార్థులకు ఉత్సాహముగా ఉంటుంది. గణితశాస్త్రజ్ఞులకు, కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలుకాలము.

*** అనూరాధ [నా, నీ, నూ, నే] ***

ఈవారము మీకు మంచి భాగ్యయోగము. అనుకున్న డబ్బు చేతికివస్తుంది. ఇబ్బందులు తీరుతవి. దావాలలో గెలుపుపొందుతారు. పిల్లల అభివృద్ధికిచేసే ప్రయత్నాలు ఫలిస్తవి. నూతన గ్రంథములు చదువుటవలన విజ్ఞానాభివృద్ధి అవుతుంది. విద్యార్థులకు మేలుకాలము. న్యాయస్థాన ఉద్యోగులకు, న్యాయవాదులకు, పండితులకు, ఉపాధ్యాయులకు యోగప్రదం.

*** జ్యేష్ఠ [నో, యా, యీ, యూ,] ***

ఈ వారము మీకు యోగదాయకము. ధనయోగము కలుగుతుంది. సంగీతసభ, కవితాగోష్ఠి వంటి వినోదాలలోపాల్గొని మృష్టాన్న భోజనము వెండిపాత్రలలో చేస్తారు. శుభకార్యాలోచనలు చేస్తారు. నూలు, బట్టలు, బియ్యము, వెండి వర్తకులకు లాభము. విద్యార్థులు ఉత్సాహముగా చదువుకుంటారు. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుగా ఉంటుంది.

*** మూల [యే, యో, బా, బీ] ***

ఈ వారముకూడామీకు గతవారమువలెనే యోగదాయకముగావుంటుంది. అసంపూర్తిగా వుండిపోయిన పనులు లాభదాయకముగా నుకు స్తవి. పుణ్యకార్యాలలో పాల్గొంటారు. నూతనగృహనిర్మాణమునకు ఆలోచనలు చేస్తారు. ఉద్యోగస్తులకు హోదా పెరుగుతుంది. వర్తకులకు విలువగల వస్తువుల క్రయవిక్రయములలో ఎక్కువ లాభము. వారమంతా శుభయోగములతో కూడివున్నా వారాంతమున కుటుంబకలహముచే ఆందోళన కలుగుతుంది. స్త్రీలతోనూ, ఆప్తులతోనూ విందు, వినోదము, విద్యార్థులకు మేలుగావుంటుంది.

పూర్వాషాఢ [బూ, ధ, భా, డా]

ఈ వారము రాబడి తక్కువ. ఖర్చులు ఎక్కువ. గృహావసరములు తీరక స్పర్ధలు వస్తాయి. అనారోగ్య సూచనలు కనబడగానే ఔషధ చికిత్స పొందడము, రవికి శాంతి చేయించడము మంచిది. ఉద్యోగస్తులకు కొత్త సమస్యలు. వర్తకులకు ఆందోళన. విద్యార్థులకు చదువు సరిగా జరుగదు. వారమంతా భయాందోళనలతో కూడివున్నా, పితృవర్గసహాయము, కార్యలాభము కలుగుతవి.

ఉత్తరాషాఢ [బే, బో, జా, జీ]

ఈ వారము నిరాశగా వున్నా మిత్రసహాయమువల్ల కార్యలాభము అవుతుంది. ఇంట్లో వున్నవారి అనారోగ్యమువల్ల ఆందోళన కలుగుతుంది. ఉద్యోగస్తులకు స్వల్ప అనుకూలత. వర్తకులకు వారాంతమందు లాభం. వారమంతా ఉద్రేకముగా వుంటుంది. విదేశీయుల పరిచయము, అపురూపవస్తు సంపాదన కలుగుతాయి. 25, 28 అధిక ఖర్చులు, మనోవ్యథ. విద్యార్థులకు బద్ధకమువల్ల చదువు సాగదు.

*** శ్రవణము [జూ, జే, జో, ఖా] ***

ఈ వారము మీకు మిశ్రమయోగము. ఆశించిన సహాయము లభించక అవసరములు తీరక ఆందోళన కలుగుతుంది. అయినప్పటికీ దైవానుగ్రహమువల్ల కష్టములు గడిచి కార్యసిద్ధి పొందుతారు. ఉద్యోగస్తులకు అధికారుల అనాదరణ, వర్తకులకు చాంచల్యము పుణ్యపురుషుల సాంగత్యమువల్ల మనోవికాసము కలుగుతుంది. వారమంతా అశాంతి వున్నా నష్టద్రవ్యలాభము పొందుతారు. 25 న అధిక ఖర్చులు.

*** ధనిష్ఠ [గా, గీ, గూ, గే] ***

ఈ వారము అనుకూలత కన్నా ప్రతికూలత యెక్కువ. ఇచ్చి పుచ్చుకునే పట్ల వివాదాలు వచ్చి మనోవ్యథ కలుగుతుంది. కోర్టు వ్యవహారములు అనుకూలించినా అమిత ఖర్చులవల్ల ఆ సంతోషము వుండదు. భార్యకు అనారోగ్యము కలిగే సూచనలున్నవి. మినుములు, కొర్రలు, రాగులు. ఉప్పు, నువ్వులు, నూనె వ్యాపారస్తులకు లాభయోగము. ఇతర జాతులవారివల్ల గౌరవము కలుగుతుంది. 25 న భార్యకు అనారోగ్యము, బంధువుల రాక, అధికఖర్చులు.

శతభిషం [గో, సా, సి, సూ]

ఈ వారము ఎంత ప్రయత్నించినా యత్నకార్యములకు ఆటంకములు కలుగుతునే వుంటవి. అయిననూ పట్టుదలతో యత్నించి కార్యలాభము పొందుతారు. సోదరసహాయమువల్ల ఒడిదుడుకులు సర్దుకుంటాయి. దెబ్బలు తగిలే ప్రమాదము జాగ్రత్తవల్ల తప్పవచ్చును. గనుల యజమానులకు, లోహ ఖనిజ వ్యాపారస్తులకు, పోలీసుశాఖ ఉద్యోగులకు మేలుకాలం. 28 న ప్రమాదసూచన, అధికఖర్చులు.

*** పూర్వాభాద్ర [సే, సో, దా, దీ] ***

ఈవారము మీకుయోగకరము. ప్రయత్నించిన పనులు నెరవేరుతవి. ధనలాభము కలుగుతుంది. ఈశాన్యదిక్కునుండి క్షేమవార్త తెలుస్తుంది. శుభకార్యములలో పాల్గొంటారు. బంధుదర్శనము కలుగుతుంది. గణిత జ్యోతిషశాస్త్రచర్చలు జరుపుతారు. ప్రత్తి, దూది, నూలు, బట్టలు, ఇత్తడి, కంచు వర్తకులకు లాభదాయకము. కవులకు, శిల్పులకు, నటీనటులకు మేలుకాలము. 22, 23 న కార్యసిద్ధి. 25 న అధిక ఖర్చులు.

ఉత్తరాభాద్ర [దూ, శం, ఝా, ధా]

ఈవారము మీకు శుభయోగము. ఆశించిన డబ్బు చేతికి వస్తుంది. ఇంట్లో శుభకార్య ప్రయత్నములు చేస్తారు. పుణ్యకార్యాచరణ, ప్రభుత్వ సన్మానము, శాస్త్ర చర్చలు జరుగుతవి. విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకుంటారు. న్యాయవాదులకు, న్యాయస్థాన ఉద్యోగులకు మేలుగా వుంటుంది. ఇంట్లో వున్నవారి అనారోగ్యమువల్ల కలిగిన ఆందోళన తొలగుతుంది. పిల్లలాభక్షేమములకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

*** రేవతి [దే, దో, చా, చీ] ***

ఈవారము మీరు తలపెట్టిన పనులలో జయము పొందుతారు. నీటిపై ప్రయాణము చేయవలసివస్తుంది. బంధుమిత్రులతో వినోదములలో పాల్గొని మృష్టాన్న భోజనము చేస్తారు. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకుంటారు. ప్రత్తి, దూది, నూలు, బటలు, వెండి, బియ్యము, ద్రవ పదార్థ జనితవస్తువులు క్రయ విక్రయములలో వర్తకులకు లాభము. కవులకు, గాయకులకు, కళాకారులకు, నటీనటులకు మేలుకాలము.

★



నెమళ్ళ రాజు

(గతవారం తరువాయి)

ఆ రాజ్యంలో ఎక్కడ చూసినా నెమళ్ళే. చెట్లమీద, గట్లమీద, పొలాల్లో అన్నీ నెమళ్ళే. వాటి అరుపులతో చెవులు చిల్లులు పడి పోయాయి. సోదరులిద్దరూ రాజధానిలో ప్రవేశించారు. అక్కడి ఆడవాళ్ళు, మగవాళ్ళు అంతా నెమళ్ళ మాదిరిగా దుస్తులు వేసుకున్నారు. వాళ్ళని చూసి వింతపడుతూ నడుస్తూ ఉండగా "తప్పుకోండి, తప్పుకోండి" అనే కేకలు వినిపించాయి. రాజమార్గంలోని జనమంతా అటూ ఇటూ తప్పుకుని బారులుతీర్చి నిలబడ్డారు. దూరాన ఒక రథం కనిపించింది. ఆ రథాన్ని పన్నెండు అందమైన నెమళ్ళు లాగుతున్నాయి. వాటి మెడలో కట్టిన వెండి మువ్వలు కిణకిణమంటూ ఎంతో తియ్యగా మోగుతున్నాయి. రథంలో నెమళ్ళ రాజు కూర్చుని ఉన్నాడు.

నెమళ్ళ రాజు ఊరికే మెరిసిపోతున్నాడు. కొత్తగా చూసినవాళ్ళు, మెళ్ళో వజ్రాలహారం వల్ల మెరిసిపోతున్నాడేమోనని అపోహ పడతారుగాని, నిదానించి చూస్తే ఆ మెరుపంతా అతని సొంతమని గ్రహించక మానరు.

దారిపక్కల నిలబడిన జనం చేసే నమస్కారాలు అందుకుంటూ నెమళ్ళ రాజు అజయ విజయుల్ని చూశాడు. చూడగానే వారి దుస్తులనిబట్టి వారు పరదేశీయులని కనిపెట్టాడు. రథం ఆపి వారిని దగ్గరికి పిలిచాడు.

"ఏ దేశం మీది? ఏం పనిమీద ఇక్కడికి వచ్చారు?" అని అడిగాడు.

"మాది చాలా దూరదేశం. మీకోసమే ఇంత దూరం వచ్చాము," అన్నారు సోదరులు.

"నాతో మీకేం పని?" అన్నాడు రాజు.

"చిన్న పని అంతే. మీతోనే ఉంది," అంటూ తమతో తెచ్చిన పద్మప్రియ రూప చిత్రం చూపించారు.

అది చూడగానే నెమళ్ళ రాజు కుంచెపరి గభేలున [illegible] పడ్డాడు. నెమ్మదిగా లేచి వళ్ళు గిల్లుకుని, కళ్ళు నులుముకుని, "ఇది కలయా" అన్నాడు.

"కాదు ఇలయే!" అన్నాడు విజయుడు.

"ఇలలో ఇంతటి అందగత్తె లుంటారా?" అని ఆశ్చర్యపడ్డాడు నెమల్లి రాజు.

"ఇలలో మీలాంటి అందగాళ్లు ఉండగా, గత్తెలు మాత్రం ఎందుకుండకూడదు?" అని జవాబులేని ప్రశ్న వేశాడు విజయుడు.

"సరిగ్గా ఇంత అందమైన అమ్మాయి ఉందంటారా? నేను నమ్మను" అని రత్నాలకిరీటంలో తురిమిన నెమలి ఈకలు అటూ ఇటూ ఊగేట్టు తల అడ్డంగా తిప్పాడు నెమల్లి రాజు.

"అయ్యా, మీరన్నది నిజమే. ఇంత అందమైన అమ్మాయి లేకపోవచ్చుగాక, ఇంతకంటె పదిపది హేనురెట్లు అందమైన అమ్మాయి మాత్రం ఉంది. ఆమె మా చెల్లెలే. కావలిస్తే ఆ అమ్మాయిని ఇక్కడికి రప్పిస్తాము," అన్నాడు విజయుడు.

"మీరు చెప్పింది నిజమైతే, పోనీ, నిజంలో సగమైతే, ఆ అమ్మాయిని నేను పెళ్లి చేసుకుంటాను. చేసుకుని తీరతాను," అన్నాడు నెమల్లి రాజు.

"అయ్యా! మీరు పెళ్లి చేసుకుని తీరతానని శపథం చెయ్యనక్కర్లేదు. మీకు మా చెల్లెల్ని ఇచ్చి పెళ్లి చేయటానికే మిమ్మల్ని వెదుక్కుంటూ వచ్చాము," అని విజయుడు చెప్పాడు.

"సరే. ఆ అమ్మాయి కోసం కబురు పంపిద్దాము. ఆమె మీరు చెప్పినంత అందంగా ఉంటే సరేసరి. లేకపోతే మీకు శిరశ్ఛేదం తప్పదు. అందాకా మీరు నాకు బందీలు" అన్నాడు నెమల్లి రాజు.

"ఇంకో చిన్నసంగతి చెప్పాలి మీతో. ఆమె మీముందుకు వచ్చినప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఆమె అందానికి అదిరిపోయి కిందపడితే ముక్కు మొహం బద్దలవుతుంది," అని సమాధానమిచ్చాడు విజయుడు.

"సరే. అదీ చూద్దాం," అంటూ నెమల్లి రాజు ముందుకు సాగిపోయాడు.

వెంటనే కొందరు రాజభటులు అజయ విజయుల్ని పట్టుకుని కోటలోని ఖయిదుకు లాక్కుపోయారు. పద్మప్రియ పటాన్ని నెమల్లి రాజు తనతో తీసుకుపోయాడు. పరదేశీయులు రాజవంశీయులని తెలియటంచేత ఖయిదులో పెట్టినా సకల మర్యాదలూ చేస్తూ గౌరవంగానే చూశాడు.

పద్మప్రియకు ఒక నెమలిద్వారా కబురందింది. అన్నలు రాసిపంపిన ఉత్తరం చదువుకుంది. నెమల్లి రాజు తన్ను పెళ్లాడతానన్నాడని ఆమె పొంగిపోయింది. ఉత్సాహం పట్టలేక చెలికత్తెలతో కలిసి నెమల్లి నాట్యం చేస్తూ చందమామ మీద పాట కూడా పాడుకుంది. రాజ్యభారమంతా మంత్రుల మీద వదిలిపెట్టి తను నెమల్లి రాజ్యానికి బయలుదేరింది. తను ఒంటిస్తంభం మేడలో ఉండగా రోజూ అన్నం తెచ్చిపెట్టిన దాసీదాన్ని, ఆమెకూతుర్ని, తన సొమ్ములు కొన్నీ, బోలెడు డబ్బునీ వెంటపెట్టుకుని ప్రయాణమైంది.

చాల దూరం నేలమీద ప్రయాణం చేశారు. ఆఖరున సముద్రంమీద ప్రయాణం చేయాల్సి వచ్చింది. మంచి అందమైన పడవని మాట్లాడుకుని అందులో ఎక్కారు. కొన్ని రోజులు ప్రయాణం హాయిగా, సుఖంగానే సాగింది. ఆ తరువాత ఒకరోజున రాత్రిపూట పద్మప్రియ నిద్రపోతుండగా, ఆమెతో వచ్చిన దాసీదానికి ఒక దురాలోచన కలిగింది.

దాసీది పడవవాడిని చాటుకు పిలిచి ఇలా అడిగింది.

"నీకు వెయ్యి బంగారు నాణాలు కావాలా?"

"అందులో సగం చాలు" అన్నాడు పడవవాడు.

"సగం దేనికి? సగానికి రెట్టింపు తీసుకుని నేను చెప్పినట్లు చెయ్యి" అంది దాసీ.

"ఏమిటి కథ?" అన్నాడు వాడు.

"ఏమీ లేదు. మా యజమానురాలిని సముద్రంలోకి తోసెయ్యి. నేను మా అమ్మాయికి రాజకుమారి దుస్తులు వేసి తీసుకు వెడతాను. అప్పుడు దాన్ని నెమల్లి రాజు పెళ్లి చేసుకుంటాడు."

"పాపం, నీ కూతుర్ని చూస్తూ చూస్తూ గుడ్డివాడికి కట్టబెడతావా?" అన్నాడు పడవవాడు జాలిగా.

"నెమల్లి రాజు గుడ్డివాడా?" అని దాసీ అంది.

"ఏమో, నాకేం తెలుసు?

★ నెమళ్ళ రాజు ★

నీ మాటల్నిబట్టి గుడ్డివాడేమో అనుకున్నాను. కళ్లున్నవాడైతే నీ కూతుర్ని పెళ్లాడగలడా?" అన్నాడు వాడు.

"ఏం, నాకూతురికేం తక్కువ?" అంది దాసీ.

"అందం," అన్నాడు పడవవాడు.

దాసీదానికి చాలాకోపం వచ్చిందిగాని, వాడితో పనిఉంది గనక ఏమీ అనకుండా ఊరుకుంది. తరవాత తన మూటలోంచి కొన్ని కల్లుసీసాలు తీసింది. పడవవాడిచేత పూటుగా తాగించింది. వాడు కల్లు నిషాలో వళ్లుతెలియక ఆమె చెప్పినట్లల్లా చేయటానికి ఒప్పుకున్నాడు.

సరిగ్గా అర్థరాత్రయింది. పద్మప్రియ నెమళ్లరాజును కలకంటూ హాయిగా హంసతూలికా తల్పం మీద నిద్రపోతోంది. ఆమె కాళ్ల దగ్గిర పెంపుడుకుక్క నిద్రపోతోంది. అప్పుడు పడవవాడు, దాసీది కలిసి పద్మప్రియకు గాని, కుక్కకు గాని మెలుకువరానంత నెమ్మదిగా పరుపు ఎత్తి సముద్రంలో విడిచిపెట్టారు.

తన కూతురు ఎలాగూ నెమళ్ల రాణి అవుతుంది గదా, ఇహనుంచీ తను మోకాళ్లలోతున డబ్బులో నడవచ్చు, బంగారపు గుట్టమీద పడుకోవచ్చు, రత్నాలతో పచ్చీసాట, ముత్యాలతో చింతగింజలాట ఆడుకోవచ్చు, అని తియ్యగా ఆలోచించుకుని దాసీది యజమానురాలి డబ్బంతా పడవవాడికిచ్చేసింది. వాడదంతా జాగ్రత్తగా దాచుకున్నాడు.

మర్నాడు తెల్లారేసరికి పడవ నెమళ్లరాజ్యపు తీరం చేరుకుంది. ఆరోజుకు పద్మప్రియ వస్తుందని తెలిసిన నెమళ్లరాజు అద్భుతమైన నెమళ్లరథం సిద్ధం చేసి తీరానికి పంపించాడు. బోలెడుమంది భటులు, దాసీలు పద్మప్రియకు స్వాగతం చెప్పటానికి బారులు తీర్చి, దూరం నుంచి వస్తున్న పడవనిచూస్తూ నిలబడ్డారు.

పడవ ఒడ్డుకి వచ్చింది. దాసీది, కూతురుతో సహా దిగింది. ఇంకా ఎవరన్నా వస్తున్నారేమోనని భటులంతా కొన్ని క్షణాలు ఎదురు చూశారు. ఎవరూ దిగకపోయేటప్పటికి రాజభటుల నాయకుడు ముందుకువచ్చి "రాజకుమారి పద్మప్రియాదేవిగారు తరవాత వస్తామన్నారా?" అని అడిగాడు.

"ఇదేం! కళ్లు కనబడటంలేదా?" అని దాసీది తనకూతుర్ని చూపించింది.

హాహాహా అని రాజభటుల నాయకుడు నవ్వాడు. "మీరు చాలా హాస్యంగా మాట్లాడతారండీ! బావుందిగాని, ఆవిడ పడవలో ఉన్నట్లున్నారు. రథం సిద్ధంగా ఉంది రమ్మనండి," అన్నాడు.

"హాస్యమేమిటి నీ బొంద. ఎదురుగా రాజకుమారి కనిపిస్తుంటే పడవలో ఉందంటావేమిటి?" అని దాసీది గద్దించింది.

రాజకుమారి వేషంలో ఉన్న దాసీకూతుర్ని చూసి భటులు, పురజనులు తెల్లబోయారు.

"మూర్ఛపోవలసినంత అందంగా లేదు," అన్నాడొకడు.

"బహుశా కళ్లుమూసుకు చూస్తే ఇంకాస్త అందంగా ఉంటుందేమో" అన్నాడింకొకడు.

దాసీది,ఆమెకూతురు రథమెక్కి రాజధానిలోకి బయలుదేరారు. దారి పొడుగునా పద్మప్రియకు స్వాగతమివ్వటానికి చెట్లమీద కూర్చున్న నెమళ్లు "పద్మప్రియాదేవికీ జై" అని క్రేంకరిద్దామని నోళ్లుతెరిచి దాసీ కూతుర్ని చూడగానే నోట మాట రాక అలాగే ఉండిపోయాయి.

అసహ్యంవేసి "రోత రోత" అని అరిచాయి. వాటి అరుపులతో దాసీ దానికి కోపం ముంచుకొచ్చింది. "ఈ నెమళ్లన్నిటినీ చంపేయండి. మీ రాణిగార్ని అవమానం చేస్తుంటే ఊరుకుంటారా?" అని భటులను ఆజ్ఞాపించింది. కాని ఎవరూ ఆమెమాటలు లెక్కచెయ్యలేదు.

పద్మప్రియ వస్తోందని విని నెమళ్లరాజు ఆమెకు ఎదురేగి తీసుకురావాలని బయలుదేరాడు. పద్మప్రియ పటాన్ని తన రథంలోనే ఉంచుకున్నాడు. చూసేదాకా కుతూహలంఆపుకోలేక,"ఈపటంలో కంటే అందంగా ఉందా ఆమె?" అని ఒక భటుణ్ణి అడిగాడు.

ఆ భటుడు "ఇందులో సగం కూడా లేదు" అని జంకు గొంకు లేకుండా జవాబిచ్చాడు.

"పోనీలే.ఇందులోసగం అందంగా ఉన్నా అందంగా ఉన్నట్లే లెక్క," అని సంతోషించాడు

చప్పున చెప్పుకోండి

ఈ క్రింద ఎదురుబదురుగా కొన్ని వాక్యాలున్నాయి. మీరేం కొత్తగా సమాధానాలు కనిపెట్ట నక్కరలేదు. దేనికేది సరిపోతుందో చురుగ్గా జతపరచడం లోనేవుంది మీ తెలివి!

ప్రశ్నలు

వాగుడుకాయ నోటికీ గొడుగుకీ ఉన్న తేడా ఇది.
మెదలకుండా కూర్చోటంకూడా ఇంగుకే శ్రమగా వుంటుంది.
మొహాన్ని చందమామతో పోలుస్తే కొందరికి దీనివల్ల ఎబ్బెట్టుగా వుంటుంది.
చేతులూ, కాళ్ళూ ఉంటానికేం ఉన్నయ్. కాని ఇవి వాటితో ఏం చేయలేవు.
చిన్నగా ఉన్నప్పుడే నయానో భయానో వంచి దోవలో పెట్టాలి పిల్లల్ని.
వాగుడుమూతి దాదాపు ఈ మాటలతో పూర్తి అవుతుంది.

జవాబులు

మొక్కగా వంగనిది మ్రానై వంగకపోవటంచేత.
లాగూలూ, చొక్కాలూ.
గొడుగు కావాలనుకున్నప్పుడు మూయగలం.
'దొరికాడు దొంగ!'
అంగులో చేసేది ఆపటంగాని, చేసిం తర్వాత విశ్రాంతిగాని లేదు గనుక
ముక్కూ, మూతీ, చెవులూ లేని పిబ్బెలా వుంటుందని.

నెమళ్ల రాజు.

కొంతదూరం ముందుకుపోగానే నెమళ్ల రాజుకు "రోత! రోత!" అని అరుపులు వినిపించాయి. పద్మ ప్రియతోపాటు ఎవరన్నా దాసీదో, మరుగుజ్జు మనిషో వచ్చారేమో, నెమళ్లు అసహ్యించుకుని 'రోత రోత' అంటున్నాయేమో అనుకున్నాడు నెమళ్ళ రాజు.

ఇంతలో పెళ్ళికూతురు వస్తున్న రథం ఎదురుపడింది. "ఈవిడే పద్మ ప్రియాదేవి!" అని రాజభటుల నాయకుడు రాజుగారికి చూపించాడు.

"నాతో వేళాకోళ మాడుతున్నావా?" అని నెమళ్ళరాజు కోపంగా అన్నాడు.

"వేళాకోళంకాదు మహాప్రభూ! నిజమే" అని రాజభటులు చలేస్తున్నట్లు వణికిపోతూ వినయంగా విన్నవించారు.

"అవును మహాప్రభూ! ఈమెయే తాము వలచి, వలపించుకుని కోరి వివాహంచేసుకోబోతున్న రాజకుమారి పద్మప్రియాదేవి!" అని దాసీది చెప్పింది.

"ఛప్. నోరుముయ్. నేను వలచినది ఈ పద్మప్రియనుకాదు; ఇంకో పద్మప్రియను. ఈ పటంలోఉన్న పద్మప్రియను. నువ్వుచెప్పే పద్మప్రియ ఛద్మప్రియలాగా ఉందిగాని నా పద్మప్రియలాగాలేదు. దారుణం, దారుణం. ఘోరకలి. అన్యాయం, అక్రమం, అసంభవం. సహించను. ఈ కోతిని నేనా పెళ్ళిచేసుకునేది! కోతులరాజ్యానికి రవాణా చేసి కోతులరాజుకిచ్చి పెళ్లి చేయిస్తాను. ఏరీ ఆ ద్రోహులు? ఎక్కడున్నారు? నన్ను మోసం చేసి అవమానం పాలుచేసిన ఆ వంచకసోదరులను ఇలా లాక్కురండి," అని జుట్టంతా పీక్కుంటూ నెమళ్ళరాజు సింహాల రాజుమల్లే గర్జించాడు.

వెంటనే రాజభటులు పరుగెత్తుకుపోయి అజయ విజయుల్ని లాక్కొచ్చారు.

"నీచులారా! ఇదేనా మీ చెల్లెలు పద్మప్రియ?" అని నెమళ్ళ రాజు వారిని అడిగాడు.

"ఇదా? కాదు. ఇది మా దాసీదాని కూతురు," అన్నాడు అజయుడు.

"కాదు నెమళ్ళరాజా! ఇది నా కూతురుకాదు. రాజకుమారే" అని దాసీది ధైర్యంగా బుకాయించింది.

నెమళ్ళరాజు అజయ విజయుల్ని చూసి కోపంతో మండిపడుతూ "ఛీ, తుచ్ఛులారా! మోసంచేసింది చాలక ఇంకా అబద్ధాలాడుతున్నారా? మీ మోసానికి తగిన శిక్ష విధిస్తాను. నేటికి పదవరోజున సూర్యాస్తమయ సమయానికి మీ రెండు తలలూ తెగి మీ రక్తకాంతులతో ఆకాశం ఎరుపెక్కుతుంది. మీ వళ్లు చల్లబడటంతో నా కోపం కూడా చల్లారుతుంది," అని నెమళ్ళ రాజు వారు చెప్పకునేది వినకుండ చరచర తనభవనానికి వెళ్ళిపోయాడు.

(63-వ పేజీ చూడండి)

విమానం కథ

పి. దక్షిణామూర్తి

దానితోపాటు పడగతోకకి కట్టిన బుట్ట అందులో మనిషితోపాటు ఆకాశంలోకి లేచింది. ఈ దెబ్బతో ఒక గొప్పసంగతి బుజువైపోయిందన్నమాట. గాలిపడగలాంటి దాన్ని గబాగబా ఏదైనా ముందుకులాగేది ఉంటే మనుషులు ఆకాశంలో ఎగరవచ్చు అని తేలింది.


గాలిపడగ నిటారుగాను ఉండదు బల్ల పరుపుగానూ ఉండదు. కొస్త ఏటవాలుగా ఉంటుంది. భూమిచుట్టూ తిరిగే గాలి ప్రవాహాలు దాన్ని తోసినకొద్దీ మనం దారం వదిలిన కొద్దీ అది పైకివెళ్తుంది. పల్టీలు కొట్టకుండా ఉండడానికి దానికి బరువు వేలాడ కట్టాలి. ఒకొక్కసారి పెద్దపెద్ద పడగలికి ఎంతపెద్దతోక కట్టినా బరువుచాలక పల్టీలు తింటుంది. మా అన్నయ్యావాళ్ళూ పోటీలు వేసినపుడు తోకకి రాళ్ళుకూడా కట్టేవారు. రాళ్ళంటే జ్ఞాపకం వచ్చింది. శివాజీ కథలోనో ఎందులోనో ఒకసారి చదివాను. ఒకకోట ముట్టడించారు. శత్రువుల కోట గోడలూ తలుపులూ దిట్టంగా ఉన్నాయి. కోటలోనివాళ్లు పైనించి మరుగుతున్న నూనె వేడినీళ్ళు గుమ్మరిస్తున్నారు. రాళ్ళు బండలూ దొర్లిస్తున్నారు.

కోటని ముట్టడించినవాళ్ళు చాలా ఆలోచించి ఒక ఉపాయం చేశారు. కోటలో మందుగుండు సామగ్రి దాచేగదులు ఏవో కనుక్కున్నారు. అవటా ఓ అర్ధరాత్రివేళ ఒక గాలిపడగకి పెద్ద తోక కట్టి నూనెలో ముంచిదానికి నిప్పంటించి ఎగరేశారు. గాలి కోటవేపే వీస్తోంది. దారం వదలగా వదలగా మండుతున్న ఆ గాలిపడగ మెల్లిగా మందుగుండు కొట్టుదగ్గరకు చేరుకొంది. కొద్దిసేపటిలోనే అక్కడ పేలుడు సామగ్రి అంటుకొని చిత్రంవచ్చినట్లు పేలింది. ఆ దెబ్బకి గదులు కోటగోడలు బద్దలై తునకలైపోయాయి. కోటలో ఉన్న సైనికులు చాలమంది చచ్చిపోయారు. ఉన్నవాళ్లు కోలుకుని లేచేలోగా అవాజీదండు కోటమీదకి దండెత్తి లోపలికి జొరబడిపోయి కోట పట్టుకుందిట.

సరే ఈ గాలిపడగల కథలు ఇలా ఉండగా ఇంకోవేపు గ్లయిడర్లు అంటూ ఇంజనులేని విమానాలు తయారుచేసి కొందరు ఎగరడం మొదలుపెట్టారు.

గ్లయిడరు అంటే గాలివాలుమీద అలా తేలిపోయేది. గద్దలాగా బారజాచిన రెక్కలుండే విమానం అన్నమాట. పూర్వకాలపు గ్లయిడర్లు ఇప్పటి వాటికిమల్లే నాజూగ్గా వుండేవి కావనుకో. 1890 ప్రాంతాలలో ముగ్గురు ఆసాములు వీటితో బోల్డు సాములు చేశారు. జర్మనీలో ఆటో లిలియంతార్, ఇంగ్లాండులో పెర్సీ పిల్చర్, అమెరికాలో ఆక్టేవ్ కొన్యూట్, ప్రొఫెసర్ పియర్ లాంగ్లీ అనేవాళ్ళు ఈ విద్యలో గొప్పవాళ్ళు.

మీ మేడమీదనించి ఓ చిన్నరాయి పడేశావనుకో. అది తిన్నగావెళ్ళి నువ్వేసిన



ఆనాడు పెర్సీపిల్చర్ ఎగిరిన గ్లయిడరు. కొండమీదికి ఎక్కి, ఇందులో తలదూర్చి గట్టిగా పట్టుకొని దూకేసేవాడు.

చోటునే సరిగా క్రిందపడిపోతుంది. అదే ఓ చిన్న కాయితంముక్క వదిలావనుకో. అది అంత జోరుగా నేరుగా కిందపడిపోదు. అటూ యిటూ ఊగుతూ ఆడుతూ, నువ్వు బడినించి ఇంటికి వచ్చినట్లు మెల్లిగా కిందికి దిగుతుంది. అదీ కొంచెం దూరంగావెళ్ళి దిగుతుంది. ఏం? అలాగే ఓ అట్టముక్కని పట్టుకుని, విష్ణుచక్రంలా గుండ్రంగా కత్తిరించి (కత్తిరించకపోయినా ఫర్వాలేదనుకో) దానినిరివ్వున విసిరావనుకో. అది రివ్వున్న జోరుతో గాలిలోంచి దూసుకుపోయి పోయి అవతలివీధి కూడా దాటేసి దాని అవతల వెళ్ళి పడుతుంది. దీన్నే గ్లయిడింగ్ అంటారన్నమాట.

ఇందాక చెప్పిన కొన్యూటూ వాళ్లూ ఎగిరిన గ్లయిడర్లు ఇలా వల్లినవే. వాటిని గాలి అలా తేల్చి తేల్చి తీసుకుపోయి ఎక్కడో దింపేది. వాళ్ళు ఎలా వెళ్ళేవారో తెలుసా? బారుగా రెక్కలు కట్టిన ఒక యంత్రం (ఇదే గ్లయిడరన్నమాట) పట్టుకుని ఓ పెద్దకొండ మీదకి ఎక్కేవారు. అక్కడ దాన్ని పైకెత్తి పట్టుకుని (అందులో పట్టుకు వేలాడడానికని రెండు ఊచలు ఉంటాయి) అమాంతంగా ఆ కొండమీంచి దూకేసేవారు. దూకినా దభీమని కింద పడిపోకుండా గ్లయిడరు రెక్కలు ఆపేవి. అంటే, అది కిందకి దిగిపోతున్నా గాలి ఆ రెక్కలకి అడ్డుపడి ఆపేదన్నమాట. అప్పుడు ఆ రెక్కలు అడ్డొచ్చిన గాలిమీద కొంచెం అటుజరిగి కొద్దిగా కిందకి దిగేవి. అక్కడ మళ్ళీ అడ్డొచ్చేది గాలి. ఇలా కిందకి దిగేలోపుగా కొంత దూరం పోయేది గ్లయిడరు.

ఈ రోజుల్లోనే ఇంకో రెండు పద్ధతులు కూడా కనిపెట్టారు ఎగరడానికి. రెండూ మంచివి కావని వెంటనే తెలిసిపోయిందనుకో. ఈ రకం విమానాలు బొమ్మలుకట్టి ఆడుకోడానికీ, లేనిపోని ఆశలు పెట్టుకోడానికి పనికొచ్చాయి తప్ప మనుషుల్ని మోసుకుని ఎగరడానికి కాదు. ఈ రెండిటికీ మూలసూత్రం రబ్బరు తాడే.

పల్చటి చెక్కతో విమానం ఒకటి చేసి, దానికి ఆడే రెక్కలు అమర్చారు. రబ్బరు తాడుని ఇంగుంగా బిగించి బాగా మెలిపెట్టి వదిలిపెట్టేవారు. ఆ పురి విప్పడంలో ఈ రెక్కలు కొట్టుకునేవి సీతాకోక చిలక రెక్కలలా. అప్పుడు విమానంకూడా కొద్దిగా పైకి ఎగిరేది.

రెండో పద్ధతి కొంచెం మెరుగు. విమానం ముక్కుకి ప్రొపెల్లరు (ఎయిర్ స్క్రూ) అమర్చి దాన్నించి తోకదాకా రబ్బరుతాడు కట్టి దాని మెలిపెట్టి వదిలేవారు. అప్పుడు ఈ ప్రొపెల్లరు గిరగిర తిరిగి విమానాన్ని ముందుకు లాగేది. అయితే అలా ముందుకు పోనిస్తే ఎగురుతుందని ఖచ్చితంగా తెలీక, విమానాన్ని పైకి నిలబెట్టి పట్టుకుని ప్రొపెల్లరు ఫాను తిరగ్గానే వదిలేసేవారు. అది

కిట్టీవున పైకెగిరిన తరవాత పూరీ అయిపోగానే కూలిపోయేది. చివరకివి మనుషుల్ని మోసేందుకు పనికిరావని తేల్చారు. ఒకళ్లిద్దరు ఎగరబోయి పడిపోయి కాళ్ళు చేతులూ విరగ్గొట్టుకున్నారు.


పెనాడ్, మూర్, సర్ జెయిలీ మొదలైన వాళ్లు ఇలాటివి చాలా తయారు చేశారు.

చివరికి ఇవి పనికిరాలేదు కాబట్టి ఇంక గ్లయిడర్లు ఏదో ఒకదారి చూపాలని, వాటి మీదనే చాలా ఆశలు పెట్టుకుని చాలా ప్రయత్నం చేశారు. పెర్సీ పిల్చర్, లిలియంతాల్ వీటికోసమే ప్రాణాలు అర్పించారు.

సరే ఈ గ్లయిడర్లు పైకివెళ్లాక తేలుతూ పోకారు వస్తే బాగానే ఉంది కాని, అసలు పైకి ఎగరడం ఎలా? ఎన్నాళ్లు వీటిని మోసుకుని కొండ లెక్కి దూకడం—?

ఇలా ఆలోచించగా ఒక ఉపాయం తట్టింది. ఓ మూడుచక్రాల సైకిలుకి పాడూ గూడూ పోసి దాన్ని ఈ విమానం ముక్కు కింద కట్టారు. సైకిలు వేగంగా తొక్కేసరికి అది గ్లయిడరును లాగసాగింది. గ్లయిడరు కొద్దిగా పైకి లేచింది. అంటే ఇందాక గాలి పడగగురించి చెప్పలేదూ? పెద్ద పడగకి దారం పోసి దాన్ని జోడు గుర్రాలకి కట్టి గుర్రాలు తోలేసరికి పడగ పైకి లేచేదిగదా, అలాగే సైకిలు కన్న కారు మెరుగని ఒకాయన కారుకి ఈ గ్లయిడరుని కట్టి లాగించాడు. అది బాగానే ఎగిరింది కాని ఏం లాభం కాసేపయాక, అది, అందులో మనిషీ నేల కూలి పోవడం జరిగింది.

ఆ మనిషి వెల్లకిలా పడ్డాడు. పైన ఓ దోర చుట్ట బెలూను నిమ్మళంగా ఎగురుతూంది. అందులో దోర చుట్టకాలుస్తు కూర్చున్నాడు హాయిగా. ఆ బెలూన్కి ముందర పెట్రోలు ఇంజనుతో ప్రొపెల్లరు తిరుగుతోంది. అది చూడగానే ఈ ఆసామికి అద్భుతమైన



ఈనాటి గ్లయిడరు అందంగా నాజూకుగా ఉంటుంది.

ఉపాయంతోచింది. ఆ ఇంజన్ని ఈ గ్లయిడర్కు బిగిస్తేనో? అనుకున్నాడు. అప్పుడు దీనికి తాడుకట్టి లాగనక్కరలేదు. ప్రొఫెసర్ లాంగ్లీ ఈ పద్ధతితో విమానం కట్టి ఎగిరాడు. అయితేనేం అనుకున్నంత బాగా ఎగిరిందికాదది. గొప్పగొప్ప పనులు అన్నీ ఇలాగేఉంటాయనుకో, బాగా ఎగరలేక పోయినా, అసలు ఎగరనేమంటూ ఎగిరాడు కాబట్టి, యంత్రంతో మొట్టమొదటి సారి విమానాన్ని ఎగరేసిన కీర్తి ఈయనకే దక్కింది.

లాంగ్లీ చనిపోయాక, ఆయన ఇంట్లో మూలపడి ఉన్న విమానాన్ని బయటికి తీసి కొందరు మళ్ళీ ప్రయత్నించేసరికి అది బాగానే ఎగిరింది! గమ్మత్తుగా లేదూ! లాంగ్లీ విమానం ఒక చిన్న పడవ. దానికి ముందూ వెనకా రెండుజతల రెక్కలు కట్టి వాటి మధ్య రెండు ప్రొపెల్లర్లూ, చివర చుక్కానీ అమర్చారు.

కొన్నాళ్ళతరవాత అమెరికాలో హీరాం మాక్సిం అనే ఆయన ఇంతకన్న ఎక్కువ రెక్కలతో ఎక్కువ హంగులతో ఒక విమానం కట్టాడు

పూర్వకాలం ఓడలకి బోలెడన్ని తెరచాపలుండేవి చూడు. అలా దీనికీ చిన్న రెక్కలూ చిట్టిరెక్కలూ పొట్టిరెక్కలూ బోలెడు కట్టారు పద్దెనిమిది అడుగుల ప్రొపెల్లరు పెట్టాడు. విమానానికి చక్రాలు అమర్చి దాన్ని రైలుపట్టాలమీద ఎక్కించి ఇంజను తిప్పాడు.


ప్రొపెల్లరు గిర్రున తిరిగింది. విమానం మెల్లిగా కదిలి, మెల్లిగానే వేగం హెచ్చించి రైలుబండిలా ఆ పట్టాలమీదనే కొంతదూరం పోయింది. తరవాత మెల్లిగా పట్టావదిలి పైకిలేచింది అలా కొంచెం దూరం ఎగిరి—

—పాపం మళ్ళీ నేల కూలిపోయింది.

అయితేనేం విమానాలకథకి ఇది గొప్ప విషయం. ఇప్పుడు విమానాలన్నీ ఈ పద్ధతిలోనే గదా ఎగురుతున్నాయి

(ఇంకా వుంది)

గ్లయిడరు నేలవదలి పైకితేలాలంటే ఏదో ఒకటి దాన్ని లాగాల్సి వచ్చేది. ఒక గ్లయిడరను మోటారు కారుకి కట్టి లాగించడానికి తిప్పలు పడుతున్నారు ఈ బొమ్మలో.



బాలల సంఘం

కొందరు సభ్యుల పేర్లు

తమిడిపాటి వెంకట శ్రీరామమూర్తి (ఖర్గపూర్, మిడ్నపూర్ జిల్లా) జయంతి లక్ష్మీ ప్రసన్నకుమారి (హైద్రాబాదు) కె. ఆర్. సన్యేశ్వరరావు (పాలూరు శ్రీకాకుళంజిల్లా) కేతిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు (నాగూరు, శ్రీకాకుళంజిల్లా)


మరడాప మురళీకృష్ణ (పాలూరు, శ్రీకాకుళంజిల్లా) కె. యస్. ప్రభావతి (బెంగుళూరు) జె. యల్. నరసమాంబ (నూజివీడు, కృష్ణాజిల్లా) గజ్జరపు వెంకటేశ్వరరావు (కృష్ణాయపాలెం, ప గో జిల్లా) కొండపర్తి భవాని (హనుమకొండ, వరంగల్ జిల్లా) పుల్లాభొట్ల వెంకటసుబ్బలక్ష్మి (కుండుగొలను ప గో జిల్లా) కొత్త వెంకటరమణాజీ (పిఠాపురం, తూ గో జిల్లా) యస్. పి. శివకుమార్ (హైద్రాబాదు) బిదరహళ్ళిగీతాబాలి [ఆదోని, కర్నూలుజిల్లా] మంచళ్ళ హనుమత్ ప్రసాద్ [చేబ్రోలు, గుంటూరుజిల్లా] బాళినేని లక్ష్మీనారాయణమ్మ [ముదిగుబ్బ, అనంతపురంజిల్లా] వోరంపాటి రామిరెడ్డి [పాలిమేరపల్లి, కడపజిల్లా] విశ్వనాథ అన్నపూర్ణ [బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా] గరిమెళ్ళ సూర్యనారాయణశాస్త్రి [విజయనగరం, విశాఖజిల్లా] చివుకుల శ్రీరామశర్మ [నెల్లూరు] కొత్తూరి శీతాలక్ష్మి [తెనాలి గుంటూరుజిల్లా] గుర్గంపూడి విజయకుమారశర్మ [కుండుగొలను, ప గో జిల్లా] మధ్వాన్నపు లీలానంది సుబ్రహ్మణ్యస్వామిల [ఏలూరు, ప గో జిల్లా] సుంకర సతీష్ [ఎమ్రరు, కృష్ణాజిల్లా] తమ్మాబసవపున్నారెడ్డి [రామచంద్రపురం, గుంటూరుజిల్లా]

కొకుమాను రామప్రసాదు [తెనాలి, గుంటూరుజిల్లా] పాటి అమృతారెడ్డి [వెల్లుగల్లి, నల్లగొండజిల్లా] హేగల కోటేశ్వరమ్మ [యేటుకూరు, గుంటూరుజిల్లా] గవళేశ్వరపు ఇందిరాభాయి [కవులపల్లి, విశాఖజిల్లా] దేవరకొండ రత్నమాల [చిలకలూరిపేట, గుంటూరుజిల్లా] అందుకూరి కళ్యాణరావు [అనకాపల్లి, విశాఖజిల్లా] కూర్మాపు హరిహర రవిబాబు [శ్రీకాకుళం] కుంగేటి సావిత్రి [చీరాల, గుంటూరుజిల్లా] కుంకేటి రమాశారద [చీరాల, గుంటూరుజిల్లా] కుంకేటి సుబ్బరామలక్ష్మి [చీరాల, గుంటూరుజిల్లా] బలుసు వెంకట కుటుంబ పూర్ణచంద్రరావు అడ్డాడ, కృష్ణాజిల్లా] దేవరపల్లి కుసుమకుమారి [దేవరపల్లి. కృష్ణాజిల్లా] మూర్తి రవీంద్ర మోహనరావు [సంగారెడ్డి, మెదక్ జిల్లా] ధవళ ఆంజనేయులు [ఊల్లాము] హనుమంతు రాజగోపాలరావు [సోం.పేట, శ్రీకాకుళంజిల్లా] దడ్డ గోపాలు (సోంపేట, శ్రీకాకుళం జిల్లా) బి. కిషన్ [ఆర్మూర్, నిజామాబాదుజిల్లా] కట్టెకోల నిర్మలాదేవి [సూర్యాపేట, నల్లగొండజిల్లా] వేములపల్లి చంద్రశేఖర్ రావు [మిర్యాలగూడెం, నల్లగొండజిల్లా] ముళ్ళపూడి లక్ష్మిదేవి [హైదరాబాదు]

ముళ్ళపూడి సరస్వతి (హైద్రాబాదు) వెలమకన్ని హనుమాయమ్మ (సూర్యాపేట, నల్లగొండజిల్లా) పర్వతరెడ్డి శరత్ కుమార్ రెడ్డి (నిజామాబాద్) హెచ్. యస్. వి. రామకృష్ణ (కదిరి, అనంతపురంజిల్లా) యార్లగడ్డ వెంకట జనార్ధనచౌదరి (గ. మేడపాడు, తూ గో జిల్లా) రంభాల నారాయణకుమార్ (కాకినాడ, తూ గో జిల్లా) గొబ్బూరు జ్యోతి (పూనా) పాకర్లపూరి లక్ష్మి (హైద్రాబాదు) గోవెళ్ళ గాయత్రి (మచిలీపట్నం, కృష్ణాజిల్లా) శృంగారం శీతాకుమారి (హైద్రాబాదు) వి. రామమూర్తి (వనపర్తి, మహబూబ్ నగర్ జిల్లా) పువ్వాడ సుబ్బరాజు (విజయనగరం, విశాఖజిల్లా) కె. గౌరమ్మ (ఆదోని, కర్నూలుజిల్లా) మగూరు అశ్వత్థమ్మ (మదనపల్లి, చిత్తూరుజిల్లా) టం. రంగాచారి (శ్రీరంగాపురం, మహబూబ్ నగరంజిల్లా) ఎ. ఆల్వారయ్య (కౌసల్. మెదక్ జిల్లా, రాయసం విశ్వేశ్వరశర్మ (తిరుపతి, చిత్తూరుజిల్లా) లక్కొ నందకుమార్ రెడ్డి (కణేకల్లు, అనంతపురంజిల్లా) పాకల వెంకటలక్ష్మి (పెదపూడి, తూ. గో. జిల్లా) పుణ్యమూర్తుల విజయభారతి (జబల్ పూర్).

పుల్లేపువిశాల (పలాసా, శ్రీకాకుళం జిల్లా) తిరుమూరు రమణారెడ్డి (పేడూరు, నెల్లూరుజిల్లా) కంది శ్రీపాదరావు (హైదరాబాదు) ఆచంట వరసత్యప్రసూన (భీమవరం, ప. గో. జిల్లా) పడిమిటి వెంకటరమణమూర్తి (పాలకొల్లు, ప. గో. జిల్లా) రాయబారం మాచరి సూర్యానతి (పెనుమంట్ర, ప. గో. జిల్లా) వాండ్రంకి పార్వతీభాయి (రాజాం, శ్రీకాకుళంజిల్లా) మహాకాళి సులోచన (హైదరాబాదు) గుమ్మారి మోహనరావు (బొబ్బిలి, శ్రీకాకుళంజిల్లా) యస్. టి. సోమయాజులు (కళింగపట్నం, శ్రీకాకుళం జిల్లా). ★

రంగులరాట్నం-14. వాల్ డిస్నీ



"తినేదాంతో అలా ఆడుకోవచ్చా? తప్పు కాదూ?"



"అనుమానం" అనే మాట వింటే చాలు గుండె ఝల్లు మంటుంది. ఎవరికయినా అనుమానం వుందీ అంటే, ఒకజబ్బు ప్రవేశించిందన్నమాటే. ప్రపంచంమీద యెంత రోగాలున్నాయో అన్ని విధాలఅనుమానాలూ వున్నాయి.

ఈ అనుమానాలు కొన్ని కొంతకాలముంటేవి. కొన్ని శాశ్వతంగా బాధపెట్టేవిన్నీ. రాజ్యాలకి రాజ్యాలే నాశనం అయినాయంటే - ఎన్నెన్నో కార్యాలు జరక్కుండాఆగిపోయినాయంటేఎన్నెన్నో జీవితాలు నాశనమయి పోయినాయంటే - ఆశ్చర్యం ఏముంది ?

ఒక భర్తకు పెళ్ళాం మీద అనుమానం, —ఆమెనెక్కడికీ పంపడు, ఎవరికంటా పడనీడు ఎవరినీ యింటికి తీసుకురాడు, అవసరం తీసుకవచ్చినా - ఆ పెళ్ళాం ఏమూలో ఎక్కడో కనబడకుండా, ఊపిరయినా తీయకుండా, (అక్కడ అనవాసన పెయ్యకూడదు) వచ్చినవాళ్ళు వాళ్ళే చూసుకుంటారని కిక్కురు మనకుండా.


ఆమె ఎవరితోను మాట్లాడరాదు, ప్రయాణాలుకూడా వీలయినంత తక్కువ పెట్టుకోవాలి. ఒకవేళ వెళ్ళితే - జరపాలి! - ఎవ్వరి విషయాలూ ఆమె దగ్గర ఎత్తడు, పై మగవాళ్ళ విషయం ఆమె ఎత్తరాదు!, ఆమె అభిప్రాయం - వ్యక్తం చేయకూడదు...భర్తంజాలక - ఏ పని మనిషితోనయినా, మాట్లాడినటయినా... వాడిని ఆమెని, యాక్షప్రశ్నలువేసి మాట్లాడినదంతా వల్లెవేయించి, లోపల ఉడికిపోతూ, నమ్మక, విధిలేక - పళ్ళు కొరుకుతూ ..

'అంతసేపు ఆ వెధవతో మాట్లాడే పని ఏమిటి?" అని అంటాడు—మరే మనడానికీ తోచక.

ఎక్కడికైనా తను వెళ్ళేమాటయితే తలుపులు బిడాయించుకోమని, వీలయితే తాళం పైనికొక్కి మరీ వెడతాడు...

ఇంక యింట్లో వున్న నౌకర్లూ, అల్లప్పటి కబుర్లు యిప్పటి సంఘటనలూ, జ్ఞాపకం చేసు- అలా ఎందుకు చేశావు?-ఆ పెట అలా వేసావేం? ఆ చీర అలా కడతావేం? అంత పల్చనిది కొనకపోతే ముతకది కట్టుకోరాదూ? అని వ్యాఖ్యానిస్తాడు.

అంతటితో వదిలి పెడతాడా...'తప్పకుండా నువ్వేదో చేసివుంటావు నాకనుమానం' అంటాడు. యింకా తను పెళ్ళాడకపూర్వం-ఆమె యింటికి- ఎవరెవరు వచ్చి వెళుతుంటేవారో! యీమె, ఎక్కడికయినా



వెళుతుంటేదా! లేదో? ఏంపనిమీదవెళ్లే వలసి వచ్చేదో, వెళ్ళి ఏంచేసేదో! యివన్నీ చెప్పమని కొరుక్కుతింటాడు.

ఆమెకి, మేనమామలు, బావలూ, ఇలాటి వరసగలవాళ్లుంటే-వాళ్లకి యీమెకి ఏదో సంబంధంవున్నట్లు, తనకు తెలుసునన్నట్టు మాటాడి, రకరకాలుగా ఆమెని విసిగిస్తూ, ఆమె ఎంతకీ ఒకేజవాబు చెప్పి విసిగి కసురుకోగా...అప్పటికి మరేమీ అనలేక-"ఉన్నమాటంటే కోపం!" అని పూరుకుంటాడు.

ద్వివేదుల కమల

అలా అడిగి చికాకు పడితే ఎప్పుడయినా ఎక్కడయినా, ఎలాగయినా, ఏదయినా తప్పు దొరుకుతుందేమోనని, అయినా తన భార్యమాత్రం అలాటిది కాకూడదు...కాని ఆమె తప్పుచేసినట్టు తను అనుమానిస్తున్నాడు కాబట్టి-ఆమె, అవునుఅనాలి!—అలాగ్గాని అందిఅంటే...నిజం తెలిసింది కదా అని పూరుకుంటాడా?...తన అనుమానం నిజమే అని-ధీమయిందా! అని తిరిగి నిజం చెప్పినందుకు భార్యనే బాధపెడతాడు. ఇదేం మన సత్యమో! ఇలా విసిగించి పోయేక ఆభార్య విశ్వాసంతప్ప ఏంచేస్తుంది? అమాయకురాలు అయినాక ఏంచెబుతుంది?

ఒకవేళ ఎవర్తయినా తప్పు చేసివదే అయితే-తనకు తాను అటువంటి మనిషితో చెప్పి-గోతులోదిగుతుందా? అలాటి నమ్మకం వున్న అతని తెలివి తక్కువగాని...

ఈవిధంగా కొందరు మొగాళ్ళు, భార్యలని వేధిస్తూంటారు...కొంతమందికి, కొత్తగా పెళ్లిఅయినాక, కొన్ని కారణాల వల్ల పెళ్లాంమీద అనుమానం కలిగినా దాని నిజానిజాలు తెలుసుకొని వివేకంగా ప్రవర్తిస్తారు; కొందరికయితే కొత్తేఅక్కర్లేదు,

ఎంతపాతయినా, పదిమంది పిల్లలున్నా, ఏళ్ళతరబడి సంసారం చేస్తున్నా-రోజూ ఒకళ్ళ మొఖాలొకరు చూసుకుంటున్నా జీవితాంతం...గోలుకుతూ వుంటారు యిదే దీర్ఘ వ్యాధి...దీనికి మందు లేదు.

'అనుమానం' కొందరికి, నైజం, మరి కొందరికి, యితరుల ప్రోద్బలంవల్ల చెప్పుడు మాటలవల్ల, కలుగుతుంది; కొందరికి- వంశ పారంపర్యంగా వారసత్వం కూడాను. అదో ఆస్తి లాగ. ... ఇతరులకి అనుమానాలని, ప్రబోధించే వాళ్ళే, అసలు రోగక్రిములు. తమకున్న అంటు రోగాన్ని బలవంతాన్ని మరొకళ్ళకి ఎక్కిస్తారు. నిర్మలమయిన మనసుల్లోకి, లేత హృదయాల్లోకి గుచ్చు కొనేట్టు చేస్తారు; ఇంక అవి, మాయవు-పోవు! ఈ విధంగా వారి జీవితాలు నాశం కాగా యింకొకరి బ్రతుకులను కూడా గంగలో కలుపుతారు.

ఈ రకంగానే, స్త్రీలకి, భర్తల మీద అనుమానం, యీ రకం అనుమానంతో-భర్తని తన వయిపు త్రిప్పుకుందాం అనే ఆశతో-ఒకరు చెప్పిన మందులను, ఎవరో తెచ్చి పెట్టగా, ఎలాగో కలిపి పెట్టడం...అవి వికటించి కొట్టి కొంపలు ముంచడం..., లేకపోతే-, చేసేది లేక; ఆ అనుమానాన్ని భరించలేక, తామే, నూతిలోనో, గోతిలోనో ఏదో విపంతాగో చావడం...లేదా ఆ రెండో ఆమెతో జట్టీకి దిగి అవమానం పొందడం భర్తచేత నాల్గు తినడం, జీవితమంతా క్షోభ పడడమూను.

ఇంక నలుగురు కలిసివున్న యిల్లయితే, చెప్పలేనన్ని — అనుమానాలు పుడతాయి. ఒకళ్ళ పిల్లలమీద మరొకళ్ళకి అనుమానం.— యింట్లో ఏ వస్తువ కనిపించక పోయినా 'నీ పిల్లలం'టే, 'నీ పిల్లలే' అనేవరకూ వచ్చి సిగపట్ల వరకూ కూడ వస్తుంది. తమ పిల్లలకి పెట్టకుండా యితరుల పిల్లలకి ఎక్కడ ఎక్కువ పెట్టేస్తున్నారో అని, తమ పిల్లలిని వాళ్ళెక్కడ పాడు చేస్తున్నారో, కొడుతున్నారో అని అనుమానం:

తోటి కోడళ్ళకి, చీరల దగ్గర్నించి, తిండి దగ్గర వరకూ అనుమానాలే- ఆమె పనిచేయ లేదేమో! అని అనుమానంతో యీమె చెయ్యదు. అందరూ కలిసి ఏక కుటుంబంగా వుంటే, ఎవరికి వారికే తమడబ్బే ఎక్కువయి పోతూంది అని అనుమానం, తన భార్య చేతనే పనులన్నీ చేయిస్తారని తతిమ్మా కోడళ్ళు అవుపించరని, అదో అనుమానం.

ఎవరికయినా డబ్బిచ్చి బజారుకి పంపడానికి అంగులో ఎంత కమిషన్ వాడుకొంటి. ఎలాంటి చచ్చు సరుకు, చవకరకం, తెచ్చి పడేస్తాడో అన్న అనుమానం—

ఇంక ఉద్యోగాల్లో—


అధికారికి, కిందవాళ్ళు పని ఎగదొబ్బుతున్నారేమో! లంచాలు కొడుతున్నారేమో, అని అనుమానం.

ఒకరిపని మరొకరికి చెప్పడం అంటే అనుమానం-అంగులో ఏం చేస్తారో అని... కొందరికయితే. చేసినపనే చేయడం, కాక నాలుగయిదు సార్లు అందరినీ అడిగి మరీ చేస్తూండడం, అలవాటు...ఏమో ఏంతప్పు వస్తుందో అనే అనుమానంచేత.

లేడీ టైపిస్టువుంటే, ఆమె ఏక్లర్కుతోనైనా మాటాడేస్తుందేమో అని అధికారికి అనుమానం, ఎదురుగుండా వుండాలి! ఆ ముసలి మొహం చూస్తూ ఆమె డొక్కున్నా సరే!

రెండో పెళ్ళి వాడికి, పెళ్ళాం ఎవడితో పోతుందో ఏం చేస్తుందో అన్న అనుమానం.

దొంగకి, దొరికిపోతాడేమో అన్న అనుమానం. పొరపాటు చేసినవాడికి పట్టుబడతా



చిట్టిపాపల గౌన్లమీదికి

చిన్నపిల్లలు మందపాటిబట్టలు వేసుకోరు. వాయల్, గ్లాస్కో-లాటివే వాళ్ళ కిష్టం. అవే బాగుంటాయి కూడా. ఇవి ప్లెయిన్‌గా వుంటాయి కనుక వీటిమీదికి సింపుల్‌గా వుండి, తొందర్లో అయిపోయే కుట్లు-నిజానికివేవో పెద్దకుట్లనుకు నేరు-రంగుదారంతో టాకాలు రకరకాలుగా వేయటం అంతే. బొమ్మల్లో చూస్తే తెలుస్తుంది. తొందర్లో పూర్తి అవుతాయి; అట్టే శ్రమ అవసరంలేదు; అదంగా వుంటాయి. ముదర రంగులే ఎక్కువ నదరుగా ఉంటాయి. మొదటి రెండురకాలు కేవలం టాకాలే-మూడు నాలుగు టాకాల మధ్య ఒక్కో ఫ్రెంచినాట్. ఇలాటివి అనేకవిధాలుగా సృష్టించుకోవచ్చు-ఇచ్చిన వాటినిబట్టి. పెన్సిల్‌తో గీతలు గీచుకోవచ్చు బట్టమీద; లేదా-ఒక్కో పోగు లాగి ఆ స్థలంలోగుండా రంగుదారం కావలసిన మోస్తర్లలో నింపవచ్చు-కుట్టి చూస్తారుగా. టాకాలు ఆటేకాలం నీవ్వు అనుకుంటే గొలుసుకుట్టు సన్నగా వేసుకోవచ్చు. ఇంకో పదినిముషాలు శ్రమపడాలి అంతే.

గొట్టిపాటి శారదావాణి

(వేటపాలెం.)

★ అనుమానాలు

...మేమోనన్న అనుమానం.

వ్యాపారస్తుడికి భాగస్తునిమీద, ఏంలాభం తనకు తెలీకుండా లాగేస్తున్నాడో అన్న అనుమానం-మంత్రిగారికి ఓటర్లమీద అనుమానం.

ఇద్దరు స్నేహితులమధ్య మరొక స్నేహితుడు కలిస్తే రెంతోవాడితో ఆ మూడో వాడెక్కడ ఎక్కువ కలిసిపోతాడో అన్న అనుమానం.

బజారుకెళ్లి ఏదైనా వస్తువు కొనేసేక-మరోదగ్గరయితే, యింకా తక్కువకి, మంచి సరుకు దొరుకునేమో అన్న అనుమానం - కొందరికి తమకి తమమీదే అనుమానం.

విద్యార్థినులకి, విద్యార్థులు, తమవేపే చూస్తున్నారని, తమగురించే, మాటాడుకుంటున్నారని, తమ పేర్లు రాస్తున్నారని... అనుమానం—విద్యార్థులకయితే తప్పేచెడిపిల్ల కళ్లయినా, తనవయిపు తిరిగేయీ అంటే అనుమానమే, పైవాడివేపు చూస్తే వాడిమీద ఉడుకుమోత్తనం కొద్దీ అనుమానం.

విద్యార్థులు చదవలేదని ఉపాధ్యాయులకి అనుమానమయితే - మేష్టర్లు పాఠాలు సరిగ్గా చెప్పడం లేదని, హెడ్‌మాష్టరుకి అనుమానం.

పనివాళ్ళకి జీతాలు సరిగ్గా అందుతాయో అందవో అన్న అనుమానం.

పూజారికి, దక్షిణ యిస్తారో యివ్వరో అన్న అనుమానం.

దేవుడికి భక్తులమీద అనుమానం. భక్తుడికి దేవుడిమీద అనుమానం.

క్రొత్తగా ప్రేమలో పడ్డవారికి, ఒకరికొకరు అభిప్రాయాలు చెప్పుకుందికి 'ఏమను కుంటారో' అనే అనుమానం.

కొందరికి వృత్తిపత్తినే ఇందరినిచూస్తే అనుమానం, "వాడినిచూస్తే అనుమానం వేస్తూంది" అని ఏం ఎందుకూ? అంటే "ఏమో! అలా అనిపిసూంది!" అంటారు.

వీళ్ళకదో అనుమానంతోటిఅప్పుళ్ళయితే, ఎవడికి మావగారు తమకన్నా ఎక్కువ ప్రేమిస్తున్నారో అని అనుమానం. ఇద్దరల్లుళ్లు కలిసే—తనమీద ఏం చెప్పేసుకుంటున్నారో అని మావగారికి అనుమానం.

కోడలు, తనమీద కొడుకుతో ఏం నూరిపోస్తూందో అని అత్తగార్కి అనుమానం అయితే, తల్లి, కొడుకూ ఒకటే అనికోడలికి అనుమానం. సవతులిద్దరుంటే—రెండో దెక్కడ మొగుణ్ణి, మంచిచేసుకు, లొంగదీసుకుంటుందో అని అనుమానం.

రోగికి మందుమీద అనుమానం, పనిచేస్తుందో చెయ్యదో అని.

దినుసులమ్మేవాడి త్రాసుమీద కొనేవాడికి అనుమానం.

వియ్యాలవారికి పెళ్లివారిమీదఅనుమానం. పెళ్ళికూతురిమీద పెళ్ళికొడుక్కి అనుమానం. కట్నండబ్బు పళ్ళెంలో కనుపించేవరకూ మగపెళ్ళివారికి అనుమానం.

తల్లికి పిల్లమీద, తండ్రికి కొడుకులమీద, అన్నకి తమ్ముడుమీద, అక్కకి చెల్లిమీద, భర్తకి భార్యమీద, నీమీద నాకు, నామీద నీకు, వాడికి వీడిమీద, వీడికి వాడిమీద, అందరికీ అనుమానమే. అసలు మనిషికీ మనిషికీ మధ్యనే అనుమానం, ఆఖరికి మనసుకీ ఆత్మకీ మధ్యకూడ అనుమానమే అంతా అనుమానమయమే...దీనికి ఉపాయంఏమిటి?

ఇది రాసేనుగాని, పత్రికలో వేస్తారో? అని అనుమానం. వేసినా మీరు చదువుతారా అని అనుమానం. చదివినా ఏమంటారో అని అనుమానం... ★

"అధ్యక్షోపన్యాసం"

ఒకానొక మహిళా సంఘం సభకు అధ్యక్షత వహించిన మంత్రిగారు ఉపన్యాసం ఇస్తూ ఇలా అన్నారు: "ఆడవాళ్ల సభల్లో మాట్లాడటమంటే నాకు చాలా ఇష్టం. మగవాళ్ల సభల్లో అయితే, ఏం చెప్పినా మగవాళ్లు ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తారు. ఆడవాళ్లు అలా కాదు. చెప్పింది రెండు చెవుల్తో విని నోటితో వదిలేస్తారు."

వంటలు

కొబ్బరితో అట్లు

కావలసిన సామానులు:—ఒక కొబ్బరి కాయ, సోలెడు బియ్యము, అరసోలెడు పంచదార, తగినంత నెయ్యి.

మధ్యాహ్నము అట్లు వేసుకుంటామనగా ప్రొద్దున పదిగంటలకి బియ్యము నాన వేసుకోవాలి. మధ్యాహ్నము అయ్యేటప్పటికి ఆ బియ్యము బాగా నానివుంటాయి. అప్పుడు ఆ బియ్యాన్ని బాగా వార్చి వుంచుకోవాలి. తర్వాత తొక్కుపోకుండా కొబ్బరి కాయ మెదుబాగా తీసేసి, కొబ్బరి కోరును ఒక పళ్ళెములోకి కోరుకోవాలి. ఇప్పుడు వడబోసిన బియ్యాన్ని రోట్లో పోసుకొని బాగా మెత్తగా రుబ్బాలి. ఇంక ఈ బియ్యపు పిండిని రోట్లోంచి తీసెస్తామనగా, మనము కోరుకుని వుంచుకొన్న కొబ్బరికోరును కూడా రోట్లో పోసి, ఒక్క గుబ్బ గుబ్బేసి, ఒక గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఈ పిండిలో అరసోలెడు పంచదారను పోసి, పిండిని గరిట జారుగా—అంటే—అట్లు వెయ్యడానికి వీలుగా కలుపుకోవాలి. ఇప్పుడు కుంపటి మీద పెనము కాలేసి రెండు గరిటెల నెయ్యివేసి అట్టు కాల్యాలి. తిరగేసి యింకో రెండు గరిటెల నెయ్యి వేసి, కాలేక అట్టుని తీసివెయ్యాలి.

ఈ అట్లు వెయ్యడానికి కమ్మని నెయ్యి వుండాలి. పంచదార ఎక్కువగా కావలసిన వారు పంచదార ఎక్కువ వేసుకోవచ్చును. ఈ అట్లు మధ్యాహ్నము టిఫిను కింద పనికి వస్తాయి. కమ్మని నెయ్యి వాసనతో, తియ్యతియ్యగా ఈ అట్లు చాలా రుచిగా వుంటాయి.

డబ్ల్యు. వి. బేబీ, (చీపురుపల్లి.)

బొప్పాయికాయ హల్వా

ముందుగా మనకు కావలసినంత కాయను (చిన్నదైతే రెండు) తెచ్చుకొని శుభ్రముగా కడిగి సన్నగా తురిమి నీళ్ళను పిండి వేయాలి. ఆ తురిమిన దానిని నేతిలో ఎఱ్ఱదాలుగా వేయించాలి. తర్వాత (కోరును బట్టి) పంచదారను ఒక గ్లాసు నీళ్ళలో వేసి పాకము వచ్చునంతవరకు పొయ్యిమీద నుంచవలయును. తరువాత ఆ తురుమును పాకములో వేయాలి. కొంచెము సేపయిన తరువాత దానిని తీసి వేరే ఒక పళ్ళెములో వేసి ఆర బెట్టాలి. ముక్కలు కావలసిన వాళ్లు ముక్కలుగా చేసికొనవచ్చును. లేదా అలా గుండ్రముగా నుంచుకొనవచ్చును.

తిరుకోవళ్ళూరు ఉషారాణి,
(గుంటూరు.)

ములంకాడలతో కూర

ఇది గర్భపాకో పెట్టిన కూర: ములంకాడలు చెలిచేసి పొడుగున ముక్కలు తరగాలి. ఒక స్పూను, గసగసాలు, రెండు స్పూనులు ధనియాలు, కొద్దిగా లవంగాలు, కొద్దిగా ఏలకులు, కొద్దిగా దాల్చిని చెక్క, చారెడు ఉల్లిపాయలు, దానికి తగిన ఉప్పు, అన్నియు కలిపి, రుబ్బి, ముద్ద ఒక పళ్ళెములో తయారుగ ఉంచి. తరిగిన ములంకాడలు జీడిపప్పు నిమ్మకాయంత చింతపండు నీళ్లలో పల్చగా పిసుక్కొని ఆ నీళ్లలో తరిగిఉంచిన ములంకాడల ముక్కలు జీడిపప్పు మెత్తగా ఉడకపెట్టి. ఉడికిన తరువాత నీళ్లు ఉన్నను, ఒక గిన్నెలోనికి తీసివేయవలెను. తరువాత గిన్నె కుంపటిమీద కాలవేసి దానికి తగిన నూని వేసి, శనగపప్పు, మినపపప్పు మిరపకాయ ముక్కలు పోపు వేయించి, వేగిన తరువాత రుబ్బి పెట్టుకున్న ముద్ద పోపులో వేసి ఒకసారి వేయించి. ఉడికిన ములంకాడ ముక్కలు జీడిపప్పు అందులో పోయవలెను. ఒకసారి బాగను ఉంచినట్లయితే గట్టిపడును.

బులుసు లక్ష్మీకుమారి (కాశీలంక,
అమలాపురం తాలూకా)

పచ్చిమిరపకాయలతో

ఓ బొగ్గుల కుంపటిమీద చిన్న బూరెల మూకుట్లో కొంచెం నూనె కాగనిచ్చి, (మనుషుల్ని బట్టి కావలసినన్ని) పచ్చిమిరప కాయలు దోరగా వేయించి ఓ పళ్లెంలో వుంచుకోవాలి. అదే బూరెలమూకుట్లో కొంచెం నూనె మళ్ళా వేసి ఇంగువ, ఆవాలు, మెంతులు కొద్దిగా వేయించి, యీ మూడు అయిటములకు సరిపడిన వుప్పు, చింతపండు వేసి శుభ్రపర్చిన రోట్లో మొత్తం అన్నీ కలిపి అనగా పళ్లెంలో ఉంచుకొన్న మిరప కాయలతో సహితమూ రుబ్బి మామూలు పచ్చళ్ల మాదిరిగానే తయారు చేసుకో వచ్చును. కారం అంతగా భరించలేనివారు కొంచెం బెల్లంకూడ కలిపి రుబ్బితే పచ్చడి చక్కగా తయారవుతుంది.

కావలసినన్ని పచ్చిమిరపకాయలు, కాయలు మాదిరిగానే వుండేలా నాలుగు చీలికలు తరిగికొని ఓ పళ్లెంలో వుంచుకోవాలి. ఈ పచ్చిమిరపకాయలకు సరిపడే నువ్వుల పప్పు బూరెలమూకుట్లో నూనె పోయకుండా బాగా వేయించి మరో పళ్లెంలో పోసుకోవాలి. ఈ వేగినపప్పుకి సరిపడే చింతపండు. వుప్పుచేర్చి రోట్లో మెత్తగా దంచగా కొట్టాలి. అప్పుడు బాగా నలిగిన యీ దంచ చీలికలుగా తరిగి వుంచుకున్న కాయల్లో కొంచెం కొంచెంగా పెట్టాలి. అన్ని కాయలకి యీ దంచ సరిపెట్టుకోవాలి. తరువాత కుంపటిమీద ఓ గిన్నెలో కొద్దిగా నూనెవేసి బాగా కాగినతరువాత దంచకూరి, పెట్టుకున్న పచ్చిమిరపకాయలు కాగిననూని గిన్నెలో వేసి బాగా గిన్నెని కుదిపి కొంచెం నీటిచుక్కలు జల్లి పచ్చిమిరపకాయలు వుడికేంతవరకూ కుంపటిమీదనే వుంచాలి. గిన్నెలో అడుగంట నివ్వకూడదు. ఇలా వుడికినతరువాత కూర అన్నంలోకి కొంచెం నెయ్యి వేసుకుని కాయలుగా ఒక్కొక్క ముద్దకొకటితింటే బాగుంటుంది.

దర్భా భవానీదేవి (మద్రాసు.

లోకువ

"అమ్మా వాళ్ళింట్లో అంతా నన్ను లోకువగా చూస్తారు, నే వెళ్ళనమ్మా"

"ఛీ వెధవ్వేషం నువ్వూను. లోకువేమిటి, లోకువ! ఇంతున్నావో లేదో ఇప్పట్నించి వెధవాలోచనా నువ్వూను. వెళ్ళి సరదాగా ఆడుకునిరా!"

"ఊహు నే వెళ్ళను"

ఇది ఒక ఇంట్లో గొడవ.

"ఛీ! ఛీ! వెధవలు, వెధవలాని, ఉత్త లోకువకట్టి పారేశారు. పాఠం చెపితే వినరు గదా! ఉట్టి కాకిగోల! వెధవ గోలాని" ఇది ఒక మేష్టారి గోల.

"వచ్చి చెడి, కని, పెంచి నా నాయనకు ఎప్పుడు పెళ్ళవుతుందా కోడలు ఎప్పుడు వచ్చి "అత్తగారూ" అంటుందా అన్న ఆశతో నే యెదురు చూసినంతసేపు పట్టలేదు. హాయ్యో రాత! అత్తయ్యా అంటే నోటి ముత్యాలు రాలిపోతాయా! అది. నే నిచ్చుకున్న లోకువే. అతిగా ప్రేమించి కూర్చున్న చోటినుండి కదలకుండా చేస్తే ఏమవుతుంది"

ఇది ఒక అత్తగారి ఆవేదన.

"అయినకాడికి ఏం కావాలంటే అన్నీ కొని అమర్చేస్తాను. చెప్పినట్లల్లా వింటాను. అయినా అదేం ప్రారబ్ధమో! నా ముఖారవిందమో! ఒకటే లోకువకట్టి పారేసి ఆడించేస్తోంది. దీనికి ఏమిటి మార్గం? ఒక భర్తగారి గోడు.

ఏమిటి లోకువ అంటే:—చేతులారా మనం ఒకళ్ళకి మన యావత్తు శరీరంమీద ఇచ్చే అధికారమా? ప్రతివారిలో తెలియకుండా ఇది కాస్తో కూస్తో ఉంటుందేమో? (లోకువ అవుతామేమో అనే భయం). మన వచ్చి మనసు పుచ్చుకునేటప్పుడు, మనిషికి మనిషి లోకువేమిటి?

అసలు ఆలోచిస్తే లోకువ అనే భావం వేరుపురుగులాటిదని నా విశ్వాసం. ఇదిగాని మనసులో ప్రకటిస్తే ఇంక ఎపనికీ చోటీయక మనసులో స్థిరనివాసం ఏర్పరచుకుని అహర్నిశలు "నన్ని ఎవరైనా లోకువ చేస్తున్నారేమో? ఛీ వెధవ జీవితం! అందరికీ లోకువే" అనే నీరస భావాన్ని మనిషిలో సృష్టించి, హాయిగా ఆనందంగా గడపవలసిన జీవితాన్ని, అపవిపాలు చేసినట్లు సుఖం లేకుండా చేస్తుందనుకుంటాను. నలుగురు కలిసినపుడు ఏదైనా వస్తుంది. ప్రతీది తీసుకుని సరదాగా పోనిస్తే పర్వాలేదు. "అబ్బే, ఆ మాట నన్నే అంట! మిగతా వాళ్ళని అనడానికి ఎన్ని గుండెలుండాలి? లోకువగనక నన్నే అంట!" అనే అర్థం తీసుకొని, బాధపడ్డట్లుగనుక మిగతావాళ్ళకి కనిపిస్తే "ఏడిచేవాళ్ళని ఇంకా ఏడిపిస్తాం" అనే ధోరణిలో ఇంకా లోకువ కట్టేస్తారు. ఈ సందర్భంలోనే ఒక సంగతి రాయాలనిపించింది.

ఒక డ్రాయింగుమాష్టారు ఉండేవారట. ఆయన స్కూల్లో క్లాసుకు వస్తుంటే దారిలో చెట్టుమీద నుండి చిన్న పిచ్చికగూడులో చెత్త నెత్తిమీద పడిందట. ఆయన దాన్ని చూసుకోకుండా క్లాసుకు వచ్చేశారట. పిల్లలు చెప్పగా ఆయన అదితీసి కిందపారేశారుట. తర్వాత ఆయన మీకు తోచిన బొమ్మ వేసి తీసుకొని రమ్మంటే అందరూ ఏవో తోచినవి వేశారుట. ఒక కొంటెకుర్రాడు పిచ్చికగూడు వేసి తీసికెళ్ళాడుట. ఆయన దానితో అపరరుద్రుడై "ఆరి వెధవా! నేనంటే నీకింత లోకువ. పిచికగూడు వేస్తావురా!" అని తన్నాడుట. పిల్లలంటే సామాన్యులా? ఆయనకి ఓ "పిచ్చికగూడు" అని ఓ టైటిలు ఇచ్చేశారు మళ్ళా క్లాసుకు వచ్చేసరికి బోర్డునిండా పిచ్చికగూళ్ళు! ఇంకేం చేస్తాడాయన? అగౌరవం మానేసి ఏమీ ఎరుగనట్టుగా ఇచ్చేస్తే, ఇంత చిక్కెందుకు? ఆ లోకువబాధే ఇంత చేసిందంటాను. కొందరు పెద్దవారే, తప్పుచేస్తున్న తమ శిష్యులున్నా లోకువ అవుతానని (ప్రేమ నేత కానీండి) ఎదటి పిల్లల్ని తిట్టి వాళ్ళ ప్రపంచానికి లోకువవుతారనుకుంటాను. ఎన్ననుకున్నా, ప్రేమఇచ్చి ప్రేమ, మర్యాదఇచ్చి మర్యాద పుచ్చుకునేటప్పుడు, లోకువ అనే పదానికి ఆస్కారం లేదంటాను. ఏమంటారు?

సీత (పెద్దాపురం).

★ కోటి నదులు ★

క్రిందటి వేసవిసెలవుల్లో మా స్నేహితురాలి వివాహార్థం అన్నవరం శ్రీ సత్యనారాయణస్వాములవారి సాన్నిధ్యానికి వెళ్లాము.

మేం మొత్తం పదిమంది బయలుదేరాం. నలుగురు ఆడవాళ్ళం, సామానులు ఎక్కువైనందువల్ల ప్రయాణం కొంచెం చికాకు కలిగించింది. మర్నాటిఉదయంరాజమహేంద్రవరంనుండి ఏదో సంపూర్ణ యాత్రా స్పెషల్ ట్రైన్ బయలుదేరబోతోందిట. నిండుగర్భంతో తడబడు అడుగులు వేసే ఆడపడుచులా ఉంది ఆరోజు బండి.

మేం భీమవరంనుండి అన్నవరం వెళ్ళవలసివుంది. ఎందుచేతనో డైరెక్టు టిక్కెట్లు లభ్యం కాలేదు. సుమారు రాత్రి పదిన్నర గంటలకు నిడదవోలు చేరాం. తెల్లవారుజాము నాల్గుగంటలవరకూ స్టేషనులో జాగరం చేయవలసివచ్చింది. జనతా రైలు ఎక్కి వెళ్లడం దుర్లభం. మిగిలింది పాసింజరు బండి. అది యాత్రా స్పెషలుకు కనెక్షనట. బండిలో పుష్కలంగా ప్రయాణీకులున్నారు. సెకండ్ క్లాస్ అసలు ఖాళీయే లేదు. మొత్తం కంపార్టుమెంట్లన్నిటికీ ఒకటి మాత్రం ఖాళీగా ఉంది. అది రిజర్వ్డ్.

లేడీస్ కంపార్టుమెంటుకు వెళ్లాం బండి కదిలిపోతుందనే తొందరలో. మగవారుకూడ స్థలంకోసం సాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. సాహసించి సామానంతా బండిలోకి వేసి ఇంచుక ప్రయత్నంతో బండెక్కాం నలుగురం. మగవాళ్లకు కూచలేకరణమైనట్టున్నాయి!

ప్రయాణీకుల మాటలధోరణి చూస్తే ఆ ఆడపడుచులంతా యాత్రకువెళ్తున్నట్టు పొడగట్టింది. ఒక్కొక్కరూ నలుగురుకూర్చుండే స్థలం ఆక్రమించి వాళ్ళు చూడబోయే వింతలనుగూర్చి ఖులాసా కబుర్లు చెప్పుకుంటున్నారు. మాబోటి యువతులు నల్గురైదుగురు నిద్రకు జోగుతూ స్థలం సంపాదించలేక నిల్చున్నారు

నాకు ఆశ్చర్యం వేసింది! వారు దివ్యప్రదేశాలను దర్శించడానికి వెళ్తున్నారు. హరినామస్మరణ వినపడితే ఒళ్ళుపులకరించే భక్తిపరాయణులు. మాధవసేవకే గాత్రగావిస్తూ మార్గమధ్యంలో తమబోటిస్త్రీలు కూర్చుంటానికి స్థలంలేక నిద్రకు, నిలబడి జోగుతూ బాధపడుతూంటే హాయిగా తలగడపై తల గడవేసికొని థర్డ్ క్లాస్ కంపార్ట్ మెంటులో ఓరగా శయనించి కబుర్లుచెప్పుకునే దైవభక్తులు!

కోటినదులు ధనుష్కోటిలోనుంపగ ఏటికి తిరిగదవే అని పాడుకుంటున్న బామ్మగారిని చూస్తే నవ్వొచ్చింది.

"మానవసేవయే మాధవసేవ!" అని తలచి ఒకరిని కష్టపెట్టకుండా దైవదర్శనానికి వడికడతారని ఆశిస్తాను, అని నాలో నేనే అనుకున్నాను. పైకంటే ఏమన్నా ఉందా? ఒక్కఉదుటను మమ్మల్ని మింగివేయరూ?

మాఅదృష్టంకొద్దీ ఆగ్రహాలు రాజమండ్రితోనే వదిలాయి! అటువంటి భామినీమణులు ఇకపైనైనా తోటిస్త్రీలు తమ సోదరీమణులుగా భావిస్తారని తలుస్తాను.

పుష్పావతి.

★ మహిళా సంఘాలు ★

విజయనగరంలో మహిళాభ్యుదయం

కేంద్రసాంఘిక సంక్షేమసమితి ఆధ్వర్యాన నిర్ణీతమైన పథకాలేర్పడి, సాంఘిక రంగంలో యెంతో కృషి జరుగుతోంది. ప్రజల దృక్పథాల్లో మార్పులు వస్తేనేగాని ప్రజాస్వామ్యం సుస్థిరమై ప్రగతిని సాధించలేదు; ప్రజలు విద్యావంతులై వివేకవంతులైననాడు, తమ హక్కుల అవధులను, బాధ్యతల విలువను గుర్తించి, గౌరవిస్తారనే సత్యం తెలుసుకొని ప్రభుత్వం యెన్నో ప్రజాభ్యుదయ పథకాలు తయారుచేసి, ఆచరణలోనికి తెస్తూంది. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకుగాను, రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో ప్రభుత్వం దేశమొత్తంమీద ముప్పదికోట్ల రూపాయిలు ఖర్చుపెట్టాలని నిశ్చయించినసంగతి విషయం అందరికీ తెలిసినదే.

ప్రణాళిక ప్రకారం, ఈ లక్ష్యాల కనుగుణంగా, విజయనగరంలోని మహిళా మండలిలో సంఘసేవాపరాయణులైన కొందరు స్త్రీల నిర్విరామ కృషి ఫలించి, ఒక వయోజన పాఠశాల యీ మధ్యనే, క్రొత్తగా స్థాపింపబడింది. విజయనగరానికి, ఈ మధ్య వెళ్ళినపుడు యీ పాఠశాలను గురించి తెలుసుకొనుట తటస్థించింది. దాని గురించిన వివరాలు సేకరించి, వనితాలోకానికి అందజేయాలనే కుతూహలం యీ వ్యాసం వ్రాయటానికి ప్రోత్సహించింది. దీనివలన యీ విద్య తమ జీవితపథాన్ని సరిదిద్దటానికి అవసరమనే అభిప్రాయంగల ఇతర ప్రాంతాల్లోని మహిళలు యీ పాఠశాలను గురించి, తెలుసుకొని దానివలన ప్రయోజనాలు పొందగలరని నా ఊహ.

విజయనగరంలోని యీ వయోజన పాఠశాల కేంద్రసాంఘిక సంక్షేమసమితియొక్క ప్రత్యేకశిక్షణక్రింద నడుపబడుతుంది ఇందులో విద్య నభ్యసించేవారంతా స్త్రీలే. ఇరవై, ముప్ఫైయేండ్ల మధ్య వయసుగల స్త్రీలకు ఇందులో ప్రవేశముంటుంది. వితంతువులు, అవివాహితలు, భర్తృతిరస్కృతలైన స్త్రీలు ఇందులో చేరి చదువుకొంటున్నారు

ఈ పాఠశాలలో ఇ. ఎస్. ఎల్. సి. కోర్సుకు స్త్రీలకు శిక్షణయిస్తారు. అయిదవ క్లాసు పరీక్ష ఇచ్చిన స్త్రీలు ఇక్కడ మూడేండ్లు చదివితే, ఇ. ఎస్. ఎల్. సి. కోర్సు పూర్తవుతుంది. మూడేండ్లు కోర్సు రెండేండ్లలోనే పూర్తిచేయాలి. అందుచే దీనిని కండెన్స్‌డ్ కోర్స్ అంటారు. ఇంగ్లీషు కూడా పాఠ్యభాగమే ఈ రెండేండ్లు పూర్తికాగానే మిగతా ఒక సంవత్సరము ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఉంటుంది. ఒక వృత్తి విద్యలో శిక్షణ ఇస్తారు, శిక్షణా కేంద్రము ఆయా కేంద్రాలకు దగ్గరగానే ఉంటుంది.

ఈ పాఠశాలలో చేరదలచుకొన్న స్త్రీలు మూడు సంవత్సరములు పూర్తయిన తర్వాత సాంఘిక సంక్షేమ ప్రణాళికా పథకముల క్రింద గ్రామసీమలలో ఉద్యోగము చేస్తామని హామీయిస్తూ ఒకపత్రం వ్రాసి ఇవ్వాలి. ఇతర ప్రాంతలనుండి వచ్చి, బంధుమిత్రుల యిండ్లలో సంరక్షకులు క్రింద నుండే వాళ్ళకు నెలకు కొంత సొమ్ము భత్యం యిస్తారు. సంరక్షకులెవరు లేకపోతే వాళ్ళు హాస్టలులో నుండవచ్చు. హాస్టలులో ఉండే వాళ్ళు 15 మంది. పైన ఉన్నవాళ్ళు పది మంది మొత్తం యిరవై అయిదు మంది ఇక్కడ వున్నారు. ఈ పాఠశాలలో నుండవలసిన స్త్రీల సంఖ్యాపరిమితి కూడ యిరవై అయిదే హాస్టలులో నున్నవాళ్ళకు భోజన వసతి సమకూర్చి, కొంత భత్యం ఇస్తారు.

మహిళామండలి అనే పేరుతో నడుపబడుతూన్న యీ సంస్థకు జె. వి. లక్ష్మిఅనే ఆమె కార్యదర్శిని దీనిని నడుపుటకై కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరములకు 21,000 రు|| లు మంజూరుచేసింది.

ఈ పాఠశాలలో యిద్దరు ఉపాధ్యాయులున్నారు. ఒకామె బి.ఇడి. ట్రైనింగు పొంది నియమింపబడినది. ఒక సెకండరీ గ్రేడు టీచరు రిటైరు అయినాయనను కూడ నియమించారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు బాధ్యత తెలిసి చదుకోవాలన్న పట్టుదలతోను ప్రవేశిస్తారు గాబట్టి ఉపాధ్యాయులు కూడ, తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు. గురువులకు శిష్యురాండ్రకు మధ్య పరస్పరగౌరవం ఉంటుంది.

మూడు సంవత్సరాలు పూర్తయిన అనంతరం శిక్షణపొందిన స్త్రీలు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామసేవికగానో, మంత్రసానిగానో, టీచరుగానో పని చేయాలి. అప్పుడు వారికి నెలకు 100 రూపాయిలు జీతం యిస్తారు.

ఇట్టి వయోజన పాఠశాలలు విజయవాడలోనూ, ఆంధ్ర రాజధాని హైదరాబాదులోనూ కూడా ఉన్నాయి. ఇంకా యెన్నో పాఠశాలలో స్థాపించి, స్త్రీలకిట్టి విద్య గరపాల్సిన అవసరం యెంతైనా ఉంది

జయశ్రీ సారధి

జీడిగింజలతో తలకు నూనె

కావలసిన వస్తువులు: 1/4 వీశ మంచి కొబ్బరినూనె, 5 జీడిగింజలు, 1 అణా కర్పూరాలు, 1 అణా నల్లజీలకర్ర, 1 అణా మెంతులు.

శ్రేష్ఠమైన కొబ్బరినూనె, కావాలి. కాకపోతే మంచి నువ్వులనూనె అయినా ఫరవాలేదు. కాని కల్తీనూనెలు, డబ్బా నూనెలు మాత్రం పనికిరావు.

ఈ నూనెను శుభ్రమైన కళాయిగిన్నెలో పోసి కొంచెంసేపు మరగించినతర్వాత పై చెప్పినవన్నీ వేసి ఒక పది, పదిహేను నిముషాలు మరగించి దింపి వేయాలి ఇలా మరగటంవల్ల నూనె కొంచెం తిరుగుతుంది. బాగా చల్లారినతర్వాత జీడిగింజలు తీసివేసి శుభ్రమైన సీసాలోపోసి మూత పెట్టుకోవాలి. కర్పూరాలు వుండటంవల్ల ఈ నూనెకు కొద్దిగా సువాసనపట్టి నిలుస్తుంది.

ఈ నూనె మరుగుతున్నప్పుడు దగ్గర వుండకూడదు. ఎందుచేతనంటే జీడిగింజలు మధ్య మధ్య పేలుతాయి. ఈ పొగకూడ కొంతమందికి పడదు. కొంచెం దురదకూడ వుంటుంది. అందువలన తలకు రాసుకున్న వెంటనే ఎక్కడా తగలకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

ఈ నూనె పడినవారికి జుట్టు చాలా మెత్తగా, అందంగా వస్తుంది. ఒక నెల వాడితే ఫలితం కనుపిస్తుంది. చెప్పవలసిన విషయాలు ముందే చెప్పాను. కాబట్టి కొంచెం జాగ్రత్తగా చేసిచూడండి.

గులాబీలతో

ఇలాగే గులాబిపూవులతోకూడ నూనె చేయవచ్చు. 1/8 వీ. మంచి కొబ్బరినూనెకు ఒక చేరెడు గులాబిపూవులు ఒకఅణా కర్పూరాలు, ఒకఅణా మెంతులు అయితే సరిపోతాయి. దీనికి నల్లజీలకర్ర, జీడిగింజలు అవుసరంలేదు.

ఈ నూనెను ఒకసారి మరగించి దింపిన తర్వాత మళ్లా ఒకటి రెండుసార్లు మరగించితే ఈ నూనెకు మంచి సువాసన వస్తుంది. కొబ్బరినూనెలో కలుపుకుని వాడుకోవచ్చును.

ఆవంత్స రంగనాయకమ్మ
(గూటాల.)

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

గారు వ్రాసినది చదివిన తరువాత ఒక మాట చెప్పాలనిపించింది. ఆ వ్యాసము మొగవారి మీద దాడి చేసినట్లున్నది ... "నలుగురు మొగవాళ్లు కూర్చుంటే ఆడవాళ్ళమాటలే" అన్నారామె. కాని మొగాడు ఆఫీసుకి పోయాక, ఇళ్లలో ఆడవాళ్ళమాటలేమిటిట? పక్కింటాయన పెళ్లాం చేతిలో కీలుబొమ్మ అనీ, బట్టలు సరిగ్గా వేసుకోవడం చేతకాదనీ ఇలా హేళన చేస్తారు ... ఈ విషయాలలో ఆంగ్ల, అమెరికన్ స్త్రీలనుండి మనవారు నేర్చుకోవలసినది చాలా ఉన్నది.

దోనేపూడి గోపీనాథ్ (ఒంగోలు)

మత్స్యకన్య

'పార పొచ్చాలు' అన్న వ్యాసం చదివి కొద్దిసేపు ఆనందించాను. ఈ వ్యాసం అచ్చు అందమైన మత్స్యకన్యలా వుంది.

రచయిత్రి ఒక చక్కటి కథ రాద్దామని ప్రారంభించి చివరికి ఏ కథా తట్టక ఏదో వ్యాస రూపంలోకి దింపినట్లుంది. మొదటి భాగాన్ని ఓ చక్కటి కథగా పూర్తిచేస్తే, (వ్యాసాన్ని విడిగా రాసి) ఎంతో ఆహ్లాదకరంగా వుండేది. పైగా అది పూర్తిగా వ్యాసం అనిపించుకోను.

ఇందులో ఒక ముఖ్యమైన అంశంలో అసహజత్వం వుంది. ఎల్లప్పుడూ తనని సంతోషపెట్టాలని ప్రేమతో ప్రాకులాడే భర్త "మన తెలివితేటలక్కడితో ఆగిపోయాయి" అన్నంతలో తెల్లబోయి, మనస్సు చివుక్కుమని ఊహూ బాధపడాల్సిన అవసరం కలిసిమెలిసి వుండే భార్యకు లేదు. అవి హృదయానికి శూలాల్లా నాటే కఠోరమైన పదాలు కానే కావు.

బహుశా యీరచన స్త్రీ చేసినదై వుండదు. వినుంటే—యీ వ్యాసం బాగా చదువుకున్నవాళ్ళు మాత్రమే రాసివుండి తీరాలి. నిజంగా చదువుకున్న స్త్రీ రాస్తే ఆమె భర్తగాని, అన్నయ్యగాని "అసలాడది ఆర్టికల్స్ రాయట మేమిటీ?" అనటం అసంభవం.

జి. రంగమణి, (ఒంగోలు.)

సానుభూతి?

"ఒకరికి ఒకరు" అను వ్యాసము బాగానే వుంది కాని ఆమె ఏ వుద్దేశ్యంతో వ్రాస్తున్నారో మరచినట్లున్నారు — భోజనానికి పిలుపు వచ్చిన సందర్భములో ఆమె భర్త ప్రవర్తించిన మూర్ఖత్వాన్ని రచయిత్రి అమాయకంగా బయటపెట్టుకున్నారు. ఆమె అమాయకత్వానికి మేము విచారిస్తున్నాము.

ఎ. సరళ విమల, (ఏలూరు)

మూఢాచారాల ఉద్ధృతంవల్ల?

"మా ఆఫీసులో పని చేస్తున్న పిల్ల," "పారపొచ్చాలు" వ్యాసాలు వాస్తవికతను చిత్రిస్తూ చాలబాగున్నాయి. భ్రమరాంబగారన్నట్లు, కేవలం చదువుకోవడం వలననే ఆడపిల్లలు చెడిపోతారనుకోవడం, ఉత్త భ్రమ, పొరపాటు. ఆ మాటకొస్తే, చెడిపోయిన వారందరూ చదువుకొన్నవారు మాత్రమేనా? అజ్ఞానమువలన, మూఢాచారాల సంకెల మధ్య నలిగిపోతూ వాటి ఉధృతాన్ని భరించలేక కొందరు ఆడవారు చెడిపోయినారు, చెడిపోతున్నారని నా అభిప్రాయము.

పై రెండు వ్యాసాలను వ్రాసి, నాలో ఉత్సాహమును రేకెత్తించిన రచయిత్రులకు నా అభినందనలు.

రాజామణి యం. ఆర్. (నెల్లూరు.)

పుకార్ల షికార్లు

మరో కాపిడ, నేను కలసి ఇద్దరము ఒకే స్కూలులో పని చేస్తూ వుండేవారము. ఆమెనుగురించియు, ఆమె కాలేజీలో గడిపిన జీవితచరిత్రనుగురించియు మిగతా టీచర్లందరూ కటుకథలు చెప్పుకొనేవారు. కాని నాకుమటుకు ఆమెలో చెడు ప్రవర్తన ఏమియూ అగుపించలేదు. ప్రతిదినము ఇద్దరము లేబొరేటరీయందు దాదాపు నాలుగు గంటలకాలము గడిపేవారము. ఆమె స్వేచ్ఛగా సరదాగా మాట్లాడుతూ వుండేది. ఆమెలోగాని, నాలోగాని చెడుభావన లేకుండా వుండేది. సంవత్సరము గడిచేలోగా మిగిలిన టీచర్లందరూ నన్ను చూచి నవ్వేవారు. అనుమానము వారియందు అగుపించేది.

ఒకమారు యన్. సి. సి. క్యాంపుయందు చిత్తూరునుండి వచ్చిన టీచరు ఒకతను నా టెంటులో ఉండడం జరిగింది. అతను "ఆమె"తో పాటు బి. టి. చదివినాడట. అంతలో తమాషాగా, ఆయన "మీ స్కూలులో మిస్......అనే ఆమె పని చేస్తూ వుంది కదండీ" అని అన్నాడు. అవునన్నాను. వెంటనే "ఆమె అదే స్కూలులో పనిచేసే సైన్సు టీచరుతో కొన్ని దినములక్రితం లేచిపోయిందట—నిజమేనా?" అని అడిగినాడు.

అప్పుడు నెమ్మదిగా "నేనే ఆ సైన్సు టీచరును, మేమిద్దరం పారిపోయినట్లుగాని, పెళ్లాడబోతున్నట్లుగాని మాకే ఇంతవరకు తెలీదు!" అని చెప్పేసరికి అతని ముఖము తెల్లబడింది. ఆమెను నాకు వున్న సంబంధమేమిటో నిజము చెప్పినవెంటనే—అంతా విని క్షమాపణ చెప్పుకున్నాడు.

ఇప్పుడు ఆమె ఒక గజిటెడ్ ఆఫీసరు భార్య. ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చి భర్తతోపాటు కలకత్తా ప్రాంతములో యుంది. అందువల్ల ఆమె పేరుగాని, నా పేరు తెలుపలేను. కొన్ని కంటితో చూచేవరకు చెప్పుడుమాటలు వినకూడదని నా మనవి.

—'రాయలసీమ.'

ఒక ధనవంతుని యింట శుభకార్యం జరిగింది. పండితులకు సంభావనలిస్తుండగా 'క్యూ'లో సంభావన పుచ్చుకున్న ఒక పండితుడు దాతతో ఇలా అనేశాడు.

"ఏమయ్యా ఆత్మస్తుతీ పరనిందా ఎరుగని మహాపండితుణ్ణి నాకూ రూపాయే, ఆ వెధవకీ రూపాయేనా?"

సమస్య: పరిష్కారం

"పారపొచ్చాలు" వ్యాసములో ముఖ్యముగా భర్తల గురలపాటులు చెడుప్రవర్తన గురించి వ్రాసినారు. కాని రచయిత్రిగారు వ్రాసిన విధముగా ప్రవర్తించినఎడల కలుగు పరిణామాలు కొన్ని విషయములలో అసౌఖ్యముగా వుండును అని తలుస్తాను.

భర్త, కొత్తగా భార్య కాపురమునకు వచ్చినపుడు, భార్యను సంతోషపెట్టెంగను ఎగుటవారికి ఇష్టము వచ్చినవి, ఇతని కిష్టము వచ్చినవి ఇవ్వటము సహజము. అంతమాత్రముచేత భార్య పూర్వపు విధానము నే పట్టుకొని ప్రాకులాడటము తగనిపని. భర్త కొత్తలో భార్యకు అవసరమైన వస్తువులు, స్వతంత్రము ఇస్తాను, కాని, అది ఎల్లకాలము (భార్య చేతిలో కీలుబొమ్మ) వుండాలనటం మంచిది కాదు.

గోపాలకృష్ణమూర్తి, (డోకిపర్రు).

* * *

"ఒకరికి ఒకరు" అన్న వ్యాసంలో వస్తువు మంచిదే కాని సంధ్యాప్రియగారు దానికి తగిన నిదర్శనాల నీయలేకపోయారు. ఇందిరారాజ్ గారు "మార్పు" మీద కొట్టిన లెక్చరు ఒక మోస్తరుగా బావుంది. పొపురాలను పెంచేవిధం వనితాలోకం సోదరీమణుల కెవరికైనా తెలిస్తే "వనితాలోకం" ద్వారా తెలిపించాల్సిందని ప్రార్థిస్తున్నాను.

—నవనీతం, (మద్రాసు.)



సినిమా

బొంబాయి సినిమా లేఖ


"లేటయినట్టుందే?"

చాలా రోజుల తరవాత, మొన్నీమధ్య నళినీజయవంత్‌ను సెట్ మీద చూడటం జరిగింది. పండిట్ (నౌబహార్) ఆనంద్ కుమార్ దర్శకత్వాన రషీద్ పర్వేజ్ తీస్తున్న "జిందగీ ఔర్ హమ్" చిత్రంలో ఆమె నాయిక. మన చిత్రాలలో నాయికలను హీరోయిన్‌లుగా ఊహించుకున్నప్పుడు సింహేంద్రమధ్యను వంటి ఉపమానాలు స్ఫురించవు. చెంగున గెంతే లేడిపిల్లలు కళ్ళకి కట్టినట్టు కనిపించవు నళినీ జయవంత్ విషయంకూడా అంతే. ఐతే పదహారోయేట కాబోలు, 'రాధిక' వేషం వేసినపుడు మనకి కనుపించిన లావణ్యం ఇపుడు కనబడుతుందని నళినికూడా వాదించదు నాటికీ నేటికీ ఆమె పదహారేళ్లు చిన్నదయిందని ఆమె వదనంలో కళ, విగ్రహపుష్టి ఋజువు చేయవు. ఆమెకూడా ప్రయత్నించదు. అదే నళిని జయవంత్ గొప్పతనం. రెండోది ఆమె నిజంగా గొప్ప నటికావడం. కర్దార్ చిత్రం 'జాదూ' లో నళినీ జయవంత్ నటన ఇప్పటికీ మరపురాదు లవ్స్ ఆఫ్ కార్మెన్‌లో రీటా హేవర్త్‌కి అది ఏమాత్రం తీసిపోదని రెండూ చూసినవారంతా అంటూ ఉంటారు.


ఇటీవల తన వ్యక్తిగత జీవితంలో ఏర్పడ్డ కలతలు సర్దుకొని ఇటీవలే నళిని తిరిగి చిత్రాలలో ప్రవేశించింది. (భర్త వీరేంద్ర దేశాయికీ ఆమెకు అభిప్రాయభేదాలు వచ్చాయన్న విషయం విదితమే). ఇపుడు ఆమె కాళీటు ఇస్త్రీ స్టుడియోకు కంచన్ గా తొమ్మిది కొట్టేసరికల్లా వచ్చేస్తోంది. తొమ్మిదిన్నరకల్లా మేకప్ పూర్తిచేసుకొని కామెరాముందు నిలబడుతోంది. స్టుడియోలో జనం అంతా నళినీ రాకనుబట్టి గడియారాలు సరిచూసుకుని దిద్దుకుంటున్నారు.

'వేళా' కోళం

ఈమధ్య ఒకరోజున కర్దారు స్టుడియోలో ఎంతకీ తొమ్మిది కొట్టేసు, పది...పదకొండు



పద్మశ్రీ ఫిలిమ్స్‌వారి 'జగన్నాటకం'లో ప్రభావతి, అమర్‌నాథ్, కృష్ణకుమారి.



పొన్నలూరి బ్రదర్స్‌వారి "దైవబలం"లో ఎన్. టి. రామారావు.

☆ బొంబాయి లేఖ ☆

అయినా కాలేదు. చివరికి పన్నెండు గంటలకి నళిని వచ్చింది. అమ్మయ్యా తొమ్మిదయిందనుకొన్నారు అందరూ. అనుకుని ఊరుకో లేదు, ఆమెకి ఆ సంగతి చెప్పడం మొదలు పెట్టారు.

ఆమె కారు దిగుతూవుండగా చూసిన స్టుడియో ఉద్యోగి ఒకరు "హలో నళినీజీ ఇవాళ లేటయినట్టున్నారే!" అన్నాడు.

"అర్జంటు పనివుండి తప్పనిసరిగా ఆలస్యం చేయాల్సివచ్చింది" అంది నళిని సిగ్గుపడుతూ.

నాలుగడుగు వేసేసరికి ఇంకో పరిచితుడు కనబడి "ఏమండీ లేటా?" అని పలకరించాడు పాశ్చాత్యంగా కనుబొమలెగరేసి. "మరేమండి ఇంటిదగ్గిర పని ఉండి——" అంది నళిని నవ్వుతూ. మేకప్ రూమ్ దగ్గిర సౌండ్ రికార్డిస్టు ఇషాన్‌ఘోష్ కనబడి, "ఇవాళ కొంచెం లేటుగా వచ్చినట్టున్నావు. ఔనా" అన్నాడు. "జీహా" అంటూ సంజాయిషీ చెప్పుకుని ముందుకు సాగింది తార. రెండడుగుల తరవాత దర్శకనిర్మాత మియాన్‌కర్దార్ ఎదురై "ఇవాళ ఆలస్యంగా వచ్చావు" అని పలకరించాడు. ఈ సత్యాన్ని ఆమోదించి తన ఏకీభావం ప్రకటించి ఓపికగా కారణం వివరించింది తార. "త్వరగా మేకప్ వేసుకురా ఇప్పటికే ఆలస్యం అయింది" అని పునరుద్ఘాటించాడు మియాన్.

కోపం పట్టలేకుండానే, నవ్వుకుంటూనే సెట్ మీదకు వచ్చింది తార. సురేష్ కనిపించాడు. 'జాదూ'లో ఆమెతో నటించాడతను. ఈ సినిమాలోనూ మళ్ళీ పైకిస్తున్నాడు.

"లేటుగా వచ్చారే!" అన్నాడు.

నళినీ జయవంత్ ఓపిక ఇక్కడితో పూర్తిగా హరించిపోయింది. ఆ కళ్ళలో చిరాకు, ఉద్రేకం నిండిపోయాయి. ఆమాత్రం ఓపిక చూపినందుకే ఆవిడకి ఏదైనా ఇంటర్నేషనల్ పీస్ ప్రైజ్ ఇవ్వాలి.

చివరకి, కోపం అపుకోలేక అందరినీ కలిపి ఒక్కసారే చివాట్లేసింది. "నేను ఇరవై రోజులనించి క్షణంకూడా తీరికలేకుండా తొమ్మిదింటికి వస్తూవుంటే చూసి ఓహో అన్నవాడు లేడు. ఇవాళ ఒక్క రోజున కొంచెం ఆలస్యం అయ్యేసరికి అందరూ పనిగట్టుకు మరీ చెబుతున్నారు నాకా సంగతి" అంటూ కుర్చీలో కూలబడింది నళిని.

తరువాత అంతా వచ్చి ఆమెకు నచ్చచెప్పారు మామూలుగా తారలు ఆలస్యంగా రాకపోతేనే తామంతా ఆశ్చర్యపడతారనీ, రోజూ రెండవ్‌గా వేళకు వస్తుండటంవల్లే ఈ ఒక్కరోజూ ఆలస్యం కావడం అందరికీ వింత అనిపించిందనీ వివరించిన మీదట ఆమె అర్థంచేసుకుని, స్థిమితపడి, కోలుకుంది.

* * *

'జిందగీ ఔర్ హమ్' చిత్రంలో నళినితో సురేష్, చాంద్ ఉస్మానీ, సైరా, లలితాపావర్, డేవిడ్, ముక్రీ నటిస్తున్నారు. సంగీతదర్శకుడు రోషన్.

కోకిలకు పారాడు

కర్దార్ స్టుడియోలోనే ఒక సెట్ మీద చాలా 'కోపం'గావున్న ఫ్లడ్‌లైట్ల క్రింద కోకిల అనే అమ్మాయికి ముగ్గురు గొప్పనటులు, ఒక పెద్ద డైరెక్టరూ సవిస్తరంగా సలహాలుఇచ్చి అలాకాదిలా అని నటన నేర్పుతున్నారు.

కోకిల అంటే మీకు ఏమంత ఆశ్చర్యం కలిగివుండకపోవచ్చు. కొత్త నటి అని పొరపడవచ్చు. కోకిలకి వెండితెర పేరు నిరూపరాయ్ అంటే తెలుస్తుంది. ఆమెకు సలహాలిస్తున్న నలుగురిలోనూ నటులు అశోక్ కుమార్, ఇఫ్తికర్, కేశవ్; దర్శకుడు నానాభాయ్ భట్.

ఇటీవల జపాను మొదలైన దేశాలు పర్యటించివచ్చిన నిరూప విశ్రాంతివల్ల ఇప్పుడు చాలా ఉత్సాహంగా ఉంది. వరుసగా సెలవుతరబడి స్టుడియోకి వస్తూపోతూవుంటే కలిగే చిరాకూ పరాకూ లేవు.

గతవారం ఉమాశ్రీ కర్ ప్రొడక్షన్స్‌వారి

కర్నూలు విక్టరీటాకీస్ లో పి.ఎ.పి. వారి 'ఇల్లరికం' అర్ధశతదినోత్సవం జరుపుకొంది. సినిమా యజమాని శ్రీ అనంత సుబ్రహ్మణ్యం తరఫున దర్శకుడు శ్రీ తాతినేని ప్రకాశ్ రావుకు, కలెక్టరు పతి శ్రీమతి బి. ఎన్. సీతగారు రజతపాత్రను బహూకరించారు.



కళంకిత'లో ఒక సన్నివేశం — విరూపమైన వక్షస్థ్యం చూసి ఓ ఫకీర్ ఆమెను సేవించబోవడం చిత్రించబోయారు. ఆమెకు పెళ్ళికాబోయే ముందు ఈ దుర్మార్గం జరుగుతుందని కథ. ఎన్నిసార్లు తీసినా, అశోక్ కుమార్ ఎక్కడో ఒపారబాటు చూసి వస్న మార్ అంటూ వచ్చాడు. మర్నాండు రీటేక్ అయినా అశోక్ కుమార్ కు తృప్తికలగలేదు; ఆ సీనులో విలన్ పాత్రవేస్తున్న ఇఫ్తికర్ కూ అంతే! అశోక్ కి విసుగెసింది. ఇఫ్తికర్ కి అదీలేదు. ఇంతకీ దర్శకుడెవరనా.... అశోక్ లాటి హీరో సెట్ మీద ఉంటే దర్శకుడు కామెరామెన్ తో మాట్లాడుతూ మిగతా అందరిలాగే షూటింగ్ దూరం నించి చూస్తూ ఉంటాడు. నానాభాయ్ చేసినదీ అదే.

మర్నాడు ఈ చిత్రం షూటింగు ఫిలింస్తాన్ స్టుడియోకి మారింది. ఆరోజున నిమ్మీ డాన్సు ఒకటి చిత్రించారు. అక్కడా ఆమెని డైరెక్టు చేస్తూ నిల్చున్నది అశోక్ కుమారే! తరవాత హెజ్ డాన్సు ఒకటి తీశారు. పాటలు చిత్రించవలసి. నిర్మాత ఉమాశంకర్ ఈ చిత్రాన్ని ఆగస్టు 15 న విడుదల చేస్తున్నారు.

వంతపాడు లోకం!

"అవమానం నన్ను పట్టుకుని, 'ఇదుగో దిలీప్'ని అనుకరిస్తాడు' అంటూ రంగుతూ" అని చిరాకుపడ్డాడు రాజేంద్రకుమార్.

ఏషియాటిక్ ప్రొడక్షన్స్ వారి 'పతంగ్' సెట్ మీద కనబడ్డాడతను. మాటల సందర్భంలో ఈ విషయం వచ్చింది.

'నాకుటుకు నేను తెలిసి తెలిసి, కావాలని దిలీప్ ని ఇమిటేట్ చెయ్యలేను. ఎవర్నీ అనుకరించను' అన్నాడతను.

ఆమాట నిజమే రాజేంద్రకుమార్ ఎవర్నీ అనుకరించడు అతని స్వంతపద్ధతి, శైలి అతనికి ఉన్నాయి ఎటొచ్చీ అందులో పైపై మెరుగుల పోలికలు ఒకటి రెండు ఉంటే ఉండవచ్చు ఎవరికో ఈ ఊహతోచింది అంతా వంతపాడు తున్నారు.

రాజేంద్ర ఇంకోమాట కూడా అన్నాడు విధి వశాత్తు తనేకను దిలీప్ కన్న ముందుగా సినిమాలో చేరిఉంటే, దిలీప్ ఈ రోజున రాజేంద్రకుమార్ ను అనుకరిస్తున్నాడని అనే వారని..

జబీన్ కొత్తవిద్య

జబీన్ అంటే అభిమానం ఉన్నవాళ్లు ఈ సారి సినీహితులతో మాట్లాడుకున్నప్పుడు "నా అభిమానతార రోలర్ స్కేటింగ్ ప్రవీణ్యంగా చేస్తుంది" అని చెప్పుకోవచ్చు. గత వారం సెంట్రల్ స్టుడియో మ్యూజిక్ రూమ్ హాలుకి వెళ్ళేసరికి జబీన్ అక్కడ— పనిపిల్లడి నవ్వులా స్వచ్ఛంగా నిర్మలంగా కనుపించేటి మెరుగు పెట్టిన గచ్చులా మున్నా గా పోయి తూలిపోయి బాగుండదని రూపేసి వింకొక్కసారి నవ్వగానే ఒక చక్కర్ కొట్టింది. దేవ్ ఖోస్లా కొత్తచిత్రం "బాత్వరా"లో వేషంకోసం జబీన్ ఇటీవలే ఈ విద్య నేర్చుకుని బాగా సాధన చేసింది

'బాత్వరా' కథా స్థలం డెహ్రాడూన్. అక్కడ నవ్వటి మంచుకొండ మీద స్కేటింగ్ చేయడం హాబీ ఈ చిత్రంలో జబీన్ తో పాటు జవహారి లాల్ కూడా ఇందులో తిరిగి పోషిస్తున్నారు. సంగీత దర్శకుడు ఎస్. మదన్ మూర్తి పాటకి, అద్భుతంగా స్టెప్పు స్కేట్ చేసారు కగ జేవ్ కపూర్ దర్శకత్వంలో తయారయే ఈ చిత్రం 8 రీళ్లు పూర్తి అయింది.

జబీన్ స్వంతంగా ఒక చిత్రం తీస్తోంది. పేరు 'బోటి బహూ.' అప్పుడే మూడు రీళ్లు పూర్తి అయింది.

మోతీ బాబా

ఉత్తమ నటుడన్న మాటకి రూపాంతరం మోతీలాల్ స్వంతచిత్రం 'ఛోటీ ఛోటీ బాతే' ఏడురీళ్లు పూర్తి అయింది. ఆయన నటన చూడగా, ఇది అనేక విధాల కొత్త చిత్రం, చాలా మంచి చిత్రం కాగలదనిపించింది. మోతీ బాబా ఇందులో ఇప్పుడో ఇంకో నిముషానికో కూలిపోతానవిపించే మధ్యతరగతి కుటుంబీకుని వేషం వేశాడు. నటన స్థాయి మోతీలాల్ వయసుతో పాటు పెరిగి, మనసులా పరిణతమై, ఆయనలోని యౌవనోత్సాహంలా బలంగా చైతన్యవంతంగా ఉంది హాలీవుడ్ లో ఈ కోవ నటులు కూడా మోతీబాబా దగ్గర కిటుకులు తెలుసుకోవచ్చు ననిపించింది.

బాబా జిందాబాద్

ఓం ప్రకాశ్ అనగా ఏమి?


ఓ మోస్తరు హాస్య నటుడని కొందరు, ఉత్తమోత్తమ హాస్యనటుడని మరికొందరు అనవచ్చు. 'బాబా జిందాబాద్' చిత్రం చూశాక సమర్థుడైన దర్శకుడు అని జవాబు చెప్పడంలో ఈ తరహా భేదాభిప్రాయాలుండవు. అనితా గుహా, కిషోర్ కుమార్ లతో ఓమ్ తీస్తున్న ఈ చిత్రం మూడురీళ్లు తయారైంది. అంతా హుషారైన కథా, కమామీషూను. అనగనగా ఇద్దరు తిక్కరైన ఇరుగు పొరుగులు. వాళ్లకి చెప్పరానంత స్నేహం. వాళ్ళ పిల్లలిద్దరికీ మాత్రం చెప్పరానంత కోపం. అమ్మాయి అనితాగుహా అబ్బాయి కిషోర్ కుమార్ తండ్రులు రాజ్ మెహ్రా, గజానన్ జాగీర్దార్ లు. రాజ్ మెహ్రా అద్భుతంగా నటిస్తున్నాడు.

సంగీతం మదన మోహన్

బడీ దీదీ

క్వాత్రా ఆర్ట్ ప్రొడక్షన్స్ వారు తమ చిత్రం పేరు 'ఆస్మాన్' "బడీ దీదీ" గా మార్చారు పనిలో పనిగా కొత్త హీరో కృష్ణకుమార్ ను ప్రదీప్ కుమార్ గా సవరించారు. నాయిక మీనాకుమారి. కన్హయా లాల్, ఆగా, చిత్ర, తున్ తున్ పాల్గొంటున్నారు గరిగి ముఖ్యంగా, సంగీత దర్శకుడు సలీల్ చౌదరి. దర్శకుడు హెచ్. ఎస్. క్వాత్రా.

—టచ్ స్టోన్.



అసోసియేటెడ్ సిని ఎంటర్ ప్రైజెస్ వారి 'వీరపాండ్య కట్టబ్రహ్మన'లో శివాజి గణేశన్, యస్. వరలక్ష్మి.

సంగీత వార్తలు:


నేపథ్య సంగీతం

కె. అసిఫ్ చారిత్రక చిత్రం 'మొగలీ అజామ్'కు నేపథ్య సంగీతరచన చురుకుగా జరుగుతోంది. సంగీత దర్శకుడు నౌషద్, సినిమాలో పాటలకు ఇచ్చేటంత ప్రాముఖ్యమూ నేపథ్య సంగీతానికి ఇచ్చి శ్రద్ధగా పనిచేసే కొద్దిమందిలో ఒకడు. ఈ చిత్రంలో నేపథ్య సంగీతంకోసం ఆయన దాదాపు 200 వాద్యాలను ఉపయోగిస్తున్నారు.

చాలా పెద్ద ఆర్కెస్ట్రా పెట్టడం ఘనతకు నిదర్శనం అనడం కాదుగానీ, కొంతవరకు ఇది దీనిపట్ల వారికి గల గురిని సూచిస్తుంది. కేవలం ఒకటి రెండు వాద్యాలతోనే వంద వాద్యాలపెట్టిన శక్తివంతంగా సంగీతం వినిపించేవారూ ఉన్నారు.

మనవారు సాధారణంగా ఐదారు వాద్యాలకు మించనివ్వరు. కాని వాటిని వారు సార్థకంగా వాడుతారని సగర్వంగా చెప్పుకోడానికి అవకాశం లేదు. నిర్మాతల నిర్లక్ష్యం సగం కారణమని అనుకున్నా, సంగీత దర్శకుడి శ్రద్ధాసక్తులను కూడా చెప్పుకోవక తప్పదు...

ఈ బాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఎవరు వింటారు. సరిగ్గా లేకపోయినా మునేం కొంపమునగదు అని మనవారు చాలమంది అభిప్రాయపడతారు. కాని ఒక సంగీత దర్శకుడు అన్నట్టు తీరా అది లేకుండా చిత్రాన్ని విడుదలచేయటమంటే మహాభయం. అసలా మంత్రం చెప్పుకుంటే పుణ్యం లేదుగాని కాకపోతే పాపం అన్నట్లు నేపథ్య సంగీతం ఉండటంవల్ల ప్రత్యక్ష ఫలితాలు కనబడకపోవచ్చుగాని లేకపోతే మటుకు చిత్రం బహుహీనంగా అనేక సన్నివేశాలు నటుల, దర్శకుల ప్రజ్ఞకు నిదర్శనాలుగా నిలబడిపోతాయి.



భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి కొత్త చిత్రంలో బాలయ్య, కృష్ణకుమారి.

వచ్చేవారం
ప్రత్యేకాకర్షణ
★
హాస్యనటులు
★
సచిత్ర వ్యాసం

సినిమాలో దృశ్యం పూర్తిగా చెప్పలేని విషయాన్ని, సంభాషణతో సర్దుకువస్తారు. ఒకొక్కసారి సంభాషణ బదులు సంగీతం ప్రయోగిస్తారు. ఒక్కొక్కసారి నిశ్శబ్దం ప్రయోగిస్తారు. రాయని వాక్యంలా, గీయని రేఖలా, వినబడని స్వరంకూడా భావాన్ని అత్యంత శక్తివంతంగా ఉద్ఘోషించగలదు.

నేపథ్య సంగీతానికి సినిమాలలో విశేష ప్రాముఖ్యం ఉంది. వాటిలో పాటలుండవు. సంగీత దర్శకుడి పని అంతా ఇదే. కథను అంతా సంగీతంలో వ్యాఖ్యానించడం. కథ తత్వాన్ని బట్టి విక్టర్ యంగ్ వంటివారు వందల వాద్యాలతోనూ సంగీతం వినిపిస్తారు. డిమిట్రీటియోంకిన (హైమాన్) వంటివారు ఒక్క వాద్యంతోనూ కబురు చెప్పగలరు. బొత్తిగా ఒకే వాద్యంతో పూర్తి చిత్రానికి సంగీతం పెట్టిన వారిలో టియోంకిన్ ఒకరు. థర్డ్‌మాన్ చిత్రం అంతటికీ ఒకేఒక ఎలక్ట్రిక్ గిటార్‌తో ఆయన వ్యవహారం అంతా అద్భుతంగా నడిపించాడు. ఇది ఒకటే వాద్యం అని అనుమానించేందుకు వీల్లేనంత అద్భుతంగా వినిపించారు. పథేర్ పాంచాలీ, అపరాజిత చిత్రాలను కేవలం వేణువు, సితార్‌లతో పూరించాడు రవిశంకర్.

అలాగే 'జెనివైవ్' అనే బ్రిటిష్ కామెడీ చిత్రంలో, హార్మోనికా విద్వాంసుడు లారీ అడ్లర్, కేవలం మౌత్ ఆర్గన్ ఒక్కదానితో ఆహ్లాదకరమైన సంగీతం వినిపించాడు. ★

అందువల్ల ఎన్ని వాద్యాలున్నాయి అన్నది లెక్క కాదు. ఉన్నవాటిని ఎంత బాగా వాడారు అన్నదే ముఖ్యం. నౌషద్ శిల్పం, ఇదివరకు చిత్రాలలో ఆయనచేసిన అద్భుతాలూ ఎరిగినవారు 'మొగలీ అజాం'కు ఆయన రెండువందల వాద్యాలను వాడుతున్నారు అంటే, బహుశా 199 మాత్రమే ఉండిఉంటే, ఈ సంగీతం వెలితిగా తోచేది అనిపించేటంత నిండుగా ఉంటుందనీ, సలీం అనార్కలీల ప్రణయగాథను అమర స్వరాలలో గానం చేస్తుందనీ ఆశిస్తారు. ★

వార్తావరణం

వర్షాకాలంలో సినిమా కంపెనీల చుట్టుపట్ల సిగరెట్ల కొట్ల వ్యాపారం రెండు మూడు రెట్లు పెరుగుతుందని వర్తకులు కొన్నేళ్ళ అనుభవంమీద నిర్ధారణ చేశారట. కారణం: ఈ మూడు నాలుగు మాసాలూ సినీనిర్మాతలకూ, నటులకూ ఏమంత ఊపిరి సలుపనంతపనీ, సిగరెట్లు ముట్టిపోయేటంత తొందరా వుండవుట.

వర్షాకాలంలో సాధారణంగా కొత్త చిత్రాలు ఆట్టే విడుదలకావు. పోనీ, పాటా పాటిన ఫిలిం షూట్ చేసి డిసెంబరునాటికి రెడీ అయిపోదామనుకున్నా, అదీ సాగనిస్తుందన్న హామీ ఏమీలేదు. తీరా అన్నీ సిద్ధపరచుకున్నాక స్టార్ట్ అంటూ ఉండగా కట్ అంటూ మబ్బులు షూటింగ్ మాడరావచ్చును. స్టుడియోలో కూడా, హోరున వాన దంచుతున్నపుడు ఎంత వద్దనుకున్నా, సౌండ్ టేప్‌మీద ప్రొడ్యూసరుకు వినలవిందుకాని రొద రికార్డు కావచ్చు. అందుకని మా నేస్తారని కాదుగాని, సాధ్యమైనంత వరకూ ఒకటికి రెండుసార్లు ఆలోచించి మరీ కాల్షీటు నిర్ణయించుకుంటారు.

* * *

కొన్ని చిత్రాలు దాదాపు పూర్తి అయి శరవేగంతో వచ్చెయ్యడానికి సిద్ధపడుతున్నా, వాటిని సంధించిన ప్రయోక్తలు నారినిలాగి వాటిని వదలబోవటంలేదు.

అలా ఆగగలవాటిలో వాహినీవారి 'రాజమకుటం', పి. పుల్లయ్యగారి 'శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం' (నవంబరు), భరణీ వారి 'ఎండమావులు', పద్మశ్రీ ఫిలింస్ వారి 'జగన్నాటకం', సారథీవారి 'కాళిదాసు', సాహిణీవారి 'బండరాముడు' గీతా వారి 'ఋష్యశృంగ', వెంకటరమణా వారి 'బాలనాగమ్మ' మొదలైనవి ఉన్నాయి. వీటిలో చివరి రెండింటికీ ఇంకా కొంతపని జరుగవలసి ఉంది.

వీరిలా ఆగడానికి కేవలం వర్షాలే కారణం మాత్రం కాదు. విడుదల కార్యక్రమాలలో సమన్వయం మొదలైన అంశాలుకూడా [illegible] ఉంటాయి.

ఆగస్టు చిత్రాలు

స్వాతంత్ర్య దినోత్సవం పేరు చెప్పి ఆగస్టు 15 న విడుదల కాగలచిత్రాలలో 'వీరపాండ్య కట్టబొమ్మన్' ఆంధ్రానువాదం ఒకటి. తమిళ నటుడు శివాజీ గణేశన్, ఈ కథతో నాటకం వ్రాయించి తమిళ దేశంలో నూరు పైచిలుకు ప్రదర్శనాలు ఇచ్చాడు. ఆ విజయాన్ని పురస్కరించుకొని ఇటీవల పద్మినీ పిక్చర్స్‌వారు బి. ఆర్. (స్కూల్ మాస్టర్) పంతులు దర్శకత్వాన చలనచిత్రంగా నిర్మించారు. ఇది విజయవంతంగా సాగుతోంది. ఇప్పుడు దీన్ని తెలుగులో అనువదించి విడుదల చేయబోతున్నారు. రచయిత డి. వి. నరసరాజు. శివాజీ గణేశన్, జెమినీ గణేశన్, తంగవేలు ఎస్ వరలక్ష్మి, పద్మిని మొదలగువారంతా ఇందులో పాల్గొన్నారు.

చందమామ ఫిలిమ్స్ పేరిట డి. ఎల్. నారాయణ నిర్మిస్తున్న 'సిపాయి కూతురు' ఆగస్టు 15 కే విడుదలకాగలదని తెలుస్తోంది. రాజ్యంపిక్చర్స్‌వారి 'కృష్ణలీలలు' ఆగస్టు 14 న విడుదల. ఆగస్టు నెలాఖరున 'మహారథి కర్ణ' అనే అనువాదచిత్రం ఒకటిరావచ్చు. హాహాలు ఆడక్ మూర్తాజే ప్రభృతులు నటించారు. మాటలు పాటలూ తెంద్ర వ్రాస్తున్నారు.


సుధాకర్ ఫిలింస్‌వారి 'వచ్చిన కోడలు వచ్చింది' కూడా ఈ నెలలోనే విడుదల కాగలదని తెలుస్తోంది.

రాజశ్రీవారి మూడవ చిత్రం "శభాష్ రాముడూ!" నిర్మాణం పూర్తి అయిపోయింది. ఆగస్టు నాలుగో వారంలో విడుదల చేసారనుకుంటున్నారు. సి. ఎస్. రావు (మంచి మనసుకు మంచి రోజులు) దర్శకత్వంతో తయారైన ఈ చిత్రంలో రామారావు, రమణమూర్తి, ప్రమీల నటించారు.

పొన్నలూరి వారి 'దైవబలం' తమిళ చిత్రం గతవారం విడుదల అయింది. తెలుగు చిత్రం కూడా నిర్మాణం అయినట్లు తెలియరాలేదు కాని బహుశా అది కూడా ఆగస్టు నెలాఖరునో సెప్టెంబరు తొలివారంలోనో విడుదల చేస్తారనుకుంటున్నారు. రామారావు, జయశ్రీ, గుమ్మడి పాల్గొన్నారు. దర్శకుడు వసంతకుమార రెడ్డి. ఈ చిత్రాన్ని సగానికి పైగా రంగులలో తీశారు.

ఇల్లరికం

ఎందరికో ఇల్లరికాలను ఆహ్లాదకరంగా కల్పిస్తూ తాతినేని ప్రకాశరావుగారు తీసిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'ఇల్లరికం' చిత్రం ఆంధ్రలో విజయవంతంగా సాగుతోంది. జూన్ ఆఖరివారంలోను జూలై తొలివారంలోనూ ఈ చిత్రానికి కడప, అనంతపురం, బళ్లారి, కర్నూలు పట్టణాలలో అర్ధ శతదినోత్సవాలు, హైదరాబాదులో సంయుక్త శత దినోత్సవం జరిగాయి. నటులు నాగేశ్వరరావు, జమున, రేలంగి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు. దర్శకుడు ప్రకాశరావు, నిర్మాత అనుమోలు సుబ్బారావు ఉత్సవాలకు వెళ్ళి ఆయా కేంద్రాలలో ప్రేక్షకుల అభినందనలందుకొని, కృతజ్ఞత తెలిపివచ్చారు. ఇతర కేంద్రాలలో ఈ చిత్రం త్వరలోనే శతదినోత్సవాలు చేసుకోబోతోంది. ★



చైతన్య చిత్రవారి 'బగుండలంట' చిత్రంలో డా॥ శివరామకృష్ణయ్య, ఛాయాదేవి, రమణారెడ్డి, రేలంగి.

యక్షప్రశ్నలు

సుకుమార్

(గతవారం తరువాయి)

"ఉండవలసినవన్నీ వుండి, లేకపోయినా ఉండకూడనివి కూడా విపరీతంగా వున్నా కూడా "ఏది" లేకపోతే చిత్రం దెబ్బతిన టానికి అవకాశం వుంటుంది?"

"కథ"

"చిత్రంలో సంభాషణలు చప్పగా వున్నా పాటలు మాటల వరసల్లో వున్నా సంగీతం కాపీకొట్టుడు రకమైనా, కెమెరా బొమ్మ తియ్యలేకపోయినా, స్టిల్స్ దెబ్బతిన్నా, చిత్రానికి పబ్లిసిటీ లేకపోయినా ఐదు నయాపైసలు రాకపోయినా, "అప్రతిష్ట పొందేవాడు ఎవరు?"

"దర్శకుడు"

"ఎందువల్ల?"

"చిత్రంలో ఏ మీనా పాట బాగున్నా ఏ తారైనా కొంపదీసి చక్కగా నటించి వున్నా ముసలి పాత్రధారి మేకప్ బాగా కుదిరివున్నా హీరో, గుర్రంమీద 'ఫాస్ట్ మోషన్' లో బాగా రైడ్ చేసియున్నా, హీరోయిన్నమ్మ క్లోజప్‌లో అందంగా కనిపించినా ప్లేబాకు గాయకుడు బాగా గొంతెత్తి పాడినా—ఏదయినా ఇవంతా తన ప్రజ్ఞేనని చాటింపు వేయించేసుకుని పేరు కొట్టేయజూస్తాడు కాబట్టి!"

"ఏ చిత్రమయినా ఫ్లాప్‌గా మారినా, అది బ్రహ్మాండంగా పోతోందని దుష్ప్రచారం చేసి నిజానికి బాగా డబ్బు వస్తూ వున్నా కానీ రావటంలేదని ఇన్‌కమ్‌టాక్స్ వాళ్ళతో అని, ఎప్పటికైనా డైరెక్టరవుదామనిదూ(దు)రాలోచన గలవాడెవడు?'

"హా హా హ్హా.. నిర్. మా.. త"

"నీకూ వుందన్నమాట !"

"ఇప్పటికి లేదు"

"భరించలేనిది 'నిరీక్షణ' అని వెనకటి ధర్మరాజు చెప్పియున్నాడు. ఆ నిరీక్షణలలో ఎట్టిరకపు నిరీక్షణ దుర్భరమైనది?"

"కాల్‌షీటు ఇచ్చిన పెద్దస్టారు— అంతా రెడీఅయినా, అందరూ వచ్చేసి గంటన్నరా రెండుగంటలూ అయిపోయినా, ఫోను మీద ఫోన్లుచేసి కాల్ చేసినా రాక, అంత మందినీ వెయిట్ చేయింపించిన, కాల్‌షీటులోని అమూల్యమైన కాలం"

ధర్మన్నగారు పై ప్రశ్నలకు నిశ్చింతగానూ నెమ్మదిగానూ బుద్ధావతారంలో కూచుని జవాబులు చెప్పేసి 'ఇంకా అడుక్కోం' డన్నట్టుగా చూస్తున్నాడు

"భేష్ ధర్మరాజా భేష్ నే యడిగిన ప్రశ్నములకు సరియైన యుత్తరము లిచ్చి నన్నానంద పరిచితివి. మిగిలిన ప్రశ్నలు నిన్నిక అడుగనవసరము లేదు"

"ఏలనె యక్షేశ్వరా?"

"ఏలనన-నీవు జవాబు లివ్వగలవాడవేనని నా మనకేలకో యనిపించుచున్నది!"

"మహాశయా! భాష ఇక ఆపండి. నా తమ్ములను నాకు జూపండి!"

యక్షేశ్వర్రావు ఆల్ రయిట్ అనుకున్నాడు బాయ్‌కి ఆర్డరిచ్చి నలుగురు బ్రదర్లనూ రావించాడు పక్క రూము

బాగా చనువుంటేతప్ప ఎదటివాడితో వున్నమాటను చెప్పాలనుకుంటే అద్భుతమైన అబద్ధాలు ఎన్ని లేవూ?

—ఎల్. డుగాల్]

లోంచి! అంతా ఒక్కసారి కలుసుకున్నారు "తమ్ములూ!" అని కావలించుకున్నాడు ధర్మన్న.

"గ్రూప్ ఫోటో తీయించుకోంటారా?" అన్నాడు యక్షేశ్వర్రావు.

"దాని మాటకేం గానీండి—మా తమ్ములు మీ మాటలు ఎట్లా విన్నారు? మా మీద మీకింత మక్కువ ఏల కలిగింది? మీ యీ ప్రశ్నలను సమాధానీకరించ కోరుచూ కుతూహలం చూపుతున్నాం" అన్నాడు ధర్మన్నగారు.

యక్షేశ్వర్రావు నవ్వాడు.

"మీ తండ్రిగారూ మా తండ్రిగారూ స్నేహితులు. మీరు, మీ తండ్రిగారు వద్దంటున్నా కూడా చిత్రం తీస్తామని మద్రాసు వచ్చారని మీ తండ్రిగారు మా తండ్రిగారికి ఫోనింగారు. మా తండ్రిగారు నాకీ సంగతి విశదీకరించారు. అందుకని మిమ్మల్ని ఇట్లా ప్రశ్నించి, టెస్టు చెయ్యాల్సి వచ్చింది ధర్మన్న గారూ!

"మీకు చాతుర్యమే కాదు—చిత్ర లోకంలోని విషయాలూ తెలుసును గనుక నిర్మాతగా అవతరించుదురు గాక!" అని దీవించాడు యక్షేశ్వర్రావు—[illegible] ఆక్వే లోని నీళ్లు చేతిలోకి వొంపుకుని ధర్మన్నపై చల్లుతూ.

నలుగురు సోదరులూ 'అయ్యా!' అని యక్షేశ్వర్రావు కాళ్ళపై బడ్డారు. "రక్షించండి—మమ్ము రక్షించిన మా సోదరుని రక్షించండి ఆయనను వీడిపోయి ఎలా బ్రతగ్గలం? ఆయనతోపాటు మేమూనూ. లేకుంటే మమ్మల్ని కూడా శపించేయండి" అన్నారు అంతా ఒక్కసారి 'కోరస్'గా.

వారి మొగాలు గాంచిన యక్షేశ్వరు లీ విధంగా అన్నారు

"అవును మీరు కూడా నిర్మాతలై పోదురుగాక"

"మరి శాపవిమోచనం?" అన్నారు [illegible]

"మీ చేతుల్లో డబ్బు అయిపోయి; పాపం శమించు గాక-మీ చిత్రాలు సాపు నవ్వగు"

ధర్మన్నగారు కళ్ళుమూసుకుని 'శివశివ' అనుకున్నారు హతోస్మి అన్నారు మిగిలిన తమ్ముళ్లు చెవులు మూసుకుంటూ ఏకకంఠంతో.

"ఇంక మీరు చిత్రం కంప్లీట్ చేసుకోండి నేను డిస్ట్రిబ్యూషను తీసుకుంటున్నాను. అన్నట్లు చిత్రం పేరు?"

"సంగపాండవీయం అనే పౌరాణికం," అన్నారు సోదరులు

"ఇదంతా టైటిలేనా?"

"అబ్బే! సంగపాండవీయం!"

"కాదుగానీ—"ఐదుగురు పాండవులూ, నూర్గురు కవురవులూ" అని చిత్రం పేరు పెట్టాలని నా నమ్మకం. నాకు పొడుగు పేర్లలో విశ్వాసం ఉన్నది. ఆ పేర్లు

విదేశవార్తలు

బెర్లిన్‌లో బహుమతులు

బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి మనదేశం పంపిన రెండు చిత్రాలూ ప్రశంసలూ, వాటిలో ఒకటి బహుమతీ సంపాదించుకున్నాయి. బహుమతి తెచ్చుకున్నది, ఫిలింస్ డివిజన్‌వారు జె. ఎస్. భవనగిరి దర్శకత్వాన రూపొందించిన డాక్యుమెంటరీ వర్ణ చిత్రం 'రాధాకృష్ణ' దీనికి 'వెండి ఎలుగు' విగ్రహాన్నిచ్చి గౌరవించారు. ఈ కోవ చిత్రాలలో అమెరికన్ డాక్యుమెంటరీ 'వైట్ విల్డర్‌నెస్', డచ్ చిత్రం 'ప్రిస్ డి జే' సువర్ణ పతకాలు సంపాదించుకొన్నాయి.

భారతీయ కథాచిత్రం 'సాగర్ సంగమే' (దేవకీబోస్) చిత్రం దేశదేశాల ప్రతినిధుల, జర్మన్ పత్రికల ప్రశంసలందుకొంది.

కథాచిత్రాలలో 'లే కజిన్స' అనే ఫ్రెంచి చిత్రం 'బంగారు ఎలుగు' విగ్రహాన్ని ప్రథమ బహుమతిగా అందుకొంది. ఉత్తమ దర్శకత్వానికి బహుమతి జాపనీస్ చిత్రానికి లభించింది.

హాలీవుడ్ చిత్రం 'ఆస్క్ ఎనీగర్ల్'లో నాయిక షెర్లీ మెక్లేన్ ఉత్తమ నటిగానూ, ఫ్రెంచిచిత్రం 'ఆర్కి మిడి లెక్లోకార్డ్'లో నటించిన జీన్ గాబిన్ ఉత్తమ నటుడుగాను ఎన్నిక అయ్యారు,

జూన్ 30 నుండి జూలై 7 దాకా జరిగిన ఈఉత్సవంలో 44 దేశాలు పాల్గొన్నాయి.

* * *

భారతీయ చిత్రాలను ఈజిప్టులో ప్రదర్శించి వ్యాపారాన్ని ఇతోధికం చేయడానికై అక్కడొక భారతీయ చిత్రోత్సవం జరుపటం మంచిదని కైరోలో భారత రాయబారి ఆర్. కె. నెహ్రూ భావిస్తున్నారట. ఆయన చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలిస్తూంది.

బహుభర్తృత్వం!

'బహుభార్యాత్వం' అనేది ఇంకా ఉన్నా ప్రభుత్వ శాసనాలవల్ల క్రమంగా అంతరిస్తోంది భహుభర్తృత్వం అనేది మాసిపోయి చాలాకాలం అయింది. ఇన్నాళ్ళకి ఒక ఇటాలియన్ న్యాయస్థానం తీర్పువల్ల అటువంటి విచిత్ర పరిస్థితి—చట్టరీత్యా మటుకే అయినా—సందర్భపడింది.

స్ట్రాంబోలీ

ప్రసిద్ధ స్వీడిష్‌నటి ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్, ఇటాలియన్ దర్శకుడు రాబర్టో రాసెలినీలు ఈ కథలో నాయికా నాయకులు. ఇన్‌గ్రిడ్ తొలిసారి వివాహమాడింది ఒక జర్మన్ డాక్టర్‌ను. వారిద్దరూ చాలాకాలం అన్యోన్యంగా—హాలీవుడ్ సినీఫాన్ పత్రికల కెక్కకుండా కాపరం చేశారు. 1949 లో ఇటాలియన్ దర్శకుడు రాసెలినీ, ఆర్. కె. వో, వారికి 'స్ట్రాంబోలీ' అనే చిత్రం తీస్తున్నపుడు, ఇన్‌గ్రిడ్ అందులో నాయిక. ఆ చిత్రం (చాలా చిన్నది కూడా) పూర్తి అయే సరికి చాలాకాలం పట్టింది...తరవాత 1950 లో ఇన్‌గ్రిడ్, రాసెలినీ వివాహం చేసుకున్నారు. ఆమె భర్తకి, ఈయన భార్యకీ విడాకు లిచ్చారు. ఏడేళ్ల తరువాత రాసెలినీ ఇండియాకు వచ్చాడు. ప్రభుత్వం పనుపున ఒక డాక్యుమెంటరీ తీయడానికై కొంతకాలం ఉండటం జరిగింది. 1958 లో, సొనాలీ హరిదాస్‌గుప్త అనే ఆమెను (ఆవిడ స్క్రిప్టు అసిస్టెంటుగా పనిచేసింది) రాసెలినీ వివాహం చేసుకుంటాడని బొంబాయి పత్రికలలో పుకార్లు వచ్చాయి.

'రాస్కెలినీ'

ఇది విని ఇన్‌గ్రిడ్ చాలా బాధపడిందని వార్తలు వచ్చాయి. ఇక్కడ సొనాలీ భర్త, బంధువులూ ఈ పరిస్థితిని తప్పించ ప్రయత్నించారు. ప్రధానమంత్రి నెహ్రూదాకా చెప్పడం దాకా వెళ్ళింది. ఆయన తన మిత్రుడైన రాసెలినీ కాబుతున్నట్టు విని, నెహ్రూ చిరాకుపడ్డారు.. .. "అతన్ని నేనెరుగను. చూశానో లేదో కూడా .." రాస్కెల్ అని తిట్టినట్టుకూడా ఒక పత్రికలో వచ్చింది! తరువాత రాసెలినీ ఈదేశంలో ఉండడాని. అనుమతించే వీసాను ప్రభుత్వం పొడిగించలేదు. ముందు రాసెలినీ, తరవాత సొనాలీ పారిస్‌వెళ్ళి అక్కడ నించి రోమ్ చేరుకున్నారు. ఈలోగా ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్, కూడా లార్స్‌ష్మిట్ అనే స్వీడిష్ డ్రామా ప్రొడ్యూసర్‌ను వివాహం చేసుకుంది. రాసెలినీ విడాకులకు అర్జీపెట్టి అనుమతి సంపాదించుకున్నాడు. సొనాలిని వివాహం చేసుకోబోతుండగా ఇప్పుడు (గత వారం) ఇటలీలో ఒక అపీల్‌కోర్టు ఈ విడాకుల అర్జీ చెల్లదని ప్రకటిస్తూ, క్రిందికోర్టు ఆమోదముద్రను రద్దుచేసింది. దీనివల్ల ఇన్‌గ్రిడ్ స్వీడన్‌లో లార్స్‌ష్మిట్ భార్యఅయినా ఇటలీలో మటుకు తీర్పుప్రకారం రాసెలినీ భార్య అవుతుంది!

కొంగల కార్యం: ఇన్‌గ్రిడ్, రాసెలినీలు కలిసి ఇటాలియన్ సుప్రీంకోర్టుకు తిరిగి అప్పీలుపెట్టుకొని వివాహం రద్దుచేయించుకోవలసి ఉంది.

* * *

స్వీకారం

"కినిమా" పేరిట శ్రీ మధుమూర్తి ప్రచురించిన "ఫిలింఫాన్ డైరీ" మా కార్యాలయానికి చేరింది. 1959 జూన్‌నుండి 1960 మే వరకు ఏర్పరచిన ఈ డైరీలో తెలుగు సినిమా నటీనటులందరి చిత్రాలనూ గ్లేజు కాగితంపై ముద్రించి, పుస్తకాన్ని ప్లాస్టిక్ జాకెట్‌తో అందంగా రూపొందించారు. వెల రెండు రూపాయలు. దొరికే చోటు, కినిమా, మద్రాసు-౯.

బాక్సాఫీసు వద్ద దారిచూపుతాయి" అన్నాడు ఒకడు.

"పెద్ద టైటిల్సు వొద్దు తమ్ముడూ—పెద్దపెద్ద వాలుపోస్టర్లు రాయించాలి. వేస్టు—కాకపోయినా ఎవడూ అంత పలక లేడుకూడా" అన్నాడు ధర్మన్నగారు.

"మరి, తమిళచిత్రాల పేర్లెందుకు అంత పొడుగ్గా వుంటాయి?"

"వాళ్ళ సంభాషణలు కూడా పొడుగ్గా వుంటాయి కాబట్టి"

"'కురుపాండవులు' అని పెట్టండి" అన్నాడు రెండోవాడు.

"కొంతవరకూ బాగుంది. కాని న్యూమరాలజీలో నాకు నమ్మకం వుంది. కురుపాండవులు అని అనాలి" అన్నాడు నాలుగో తమ్ముడు.

"కాదు—'అశ్వమేధయాగం' అని పెడదామా. గిండీ హార్స్ రేసెస్‌లో అవుట్‌డోర్ తీసుకోవచ్చు—ఎక్స్‌ట్రాల ఖర్చు లేకుండా!" అన్నాడు ద్వితీయుడు.

'భలేవాడివే—అసలు నా మాట వింటంటే, అసలు పేరే ఇప్పుడు పెట్టొద్దు. 'ప్రొడక్షన్ నెంబర్ వన్' అని వుంచుదాం. చిత్రం వారానికి రిలీజవుతుందనగా పేరు సంగతి ఆలోచించుకోవచ్చు. అందువల్ల ప్రేక్షకులకు సస్పెన్సు కూడా వుంటుంది!" అన్నాడు ఐదోవాడు.

"చక్కని మాట చెప్పావయ్యా—చిన్నవాడివయినా!" అన్నాడు యజ్ఞేశ్వరరావు.

"బాలవాక్యం బ్రహ్మవాక్యం" అన్నాడు ఆ కుర్రాడే వినయంగా.

"సినిమా టైటిల్ కు బావుంటుంది"

"అబ్బాయ్—అంతా నాకర్థమయింది. మీరు అన్ని విషయాల్లోనూ ఆరితేరిపోయిన వారని నాకు అర్థమయింది. శుభవార్త... మీ చిత్రానికి నేను డిస్ట్రిబ్యూషను తీసుకుందును గాక" అన్నాడు యజ్ఞేశ్వరరావు కుడిచెయ్యి పైకెత్తి.

"యజ్ఞేశ్వరరావుకూ జై" అన్నారు అందరు.

ఆ ధ్వనులు ఫేడౌట్ అవుతూవుండగా, యజ్ఞేశ్వరరావు కొన్ని వేల రూపాయలు సంఖ్య వేసి, ఒక చెక్కు డుకాయితం చింపి, ధర్మన్న చేతిలో పెట్టాడు!

(దియెండ్) ★

★ విశాల భావాలు ★

(16 వ పేజీ తరువాయి)

ప్రపంచంలోని బాధంతా తనకోసమే సృష్టింపబడిందని కుమిలిపోయి, తనమీద తనకే జాలివేయగా, సానుభూతిచూపే సహచరుడు మానవకులంలోనే లేకపోతే చెట్లవంక, పక్షులవంక, నక్షత్రాలవంక ఆపేక్షగా చూస్తూ కన్నీళ్ళతో నిరీక్షించడం ఒక వేదాంతదృష్టి. ఆ మిథ్యాదృక్పథంతో విశాల నిర్మించుకున్న ఏవో ఊహాసౌధాలు నేలకూలాయి. తననుండి సానుభూతిని కాంక్షించే సంఘటన ఎదుర్కోవడంలో పాతకురాలయింది. గమ్యమంటూ లేకుండా శూన్యంలో విడిచిన బాణంలా వ్యర్థమయిన భావావేశం గుండెల్లో గూడుకట్టుకొని బరువెక్కింది.

"అదంతా ఒక గాథ విశాలా. నీకెప్పుడో ఒక రోజున చెప్పవలసి వస్తుందని నాకు తెలుసు. అన్ని విధాలా పరిపూర్ణ ప్రేమమయి సుశీల తన సర్వస్వాన్నీ నాకర్పించింది కాని ఎందుచేతో ఆమెను నా జీవితంలో భాగస్వామినిగా స్వీకరించలేకపోయాను. సృష్టిలో ఏ వ్యక్తీ 'ఇది నాది' అని అనుకోలేని వస్తువులాంటి దివ్యమూర్తి ఆమె. నీలాకాశము, నీలిసముద్రము, వెలుగు చీకట్లు, పూలు, సూర్య చంద్రులు, మిలమిలలాడే తారకలు—ఇంకా ఇంకా అనేకం కూడిన ఈ విశాలవిశ్వం ప్రతిఒక్కరిలోను దాగున్న దైవత్వాన్ని ప్రతిఫలిస్తాయి; ఏదో ఒక అద్వితీయభావం, మహత్తర చైతన్యం కలుగజేస్తాయి. అలాంటి వ్యక్తి సుశీల. నాకే అర్థంగాని నా వ్యక్తిత్వంలో శుద్ధస్వరూపాని కందని భావంలా ఇమిడిపోయింది. కానీ కలువకు వంటిలా నీవు నాకొక స్వరూపాన్నిచ్చి దిద్దగల మానవమూర్తివి. అందుకే నేను నీవాణ్ణయ్యాను. నన్ను లాలించి సాకావు. నాకోసం విరహంలో ఆమె కాలిపోయి కళాసృష్టి చేసింది. నిన్ను చూసుకుని నీలో నాకలల్ని పండించుకున్నాను. బాధామయప్రేమలో తన స్వప్నాల్ని యదార్థం చేసుకోవడానికి యత్నించిందామె. నీవు నన్ను ప్రేమించావు ఆమె నన్ను ఆరాధించింది. ఆమె ఆధ్యాత్మిక స్వరూపం నాలో ఐక్యమైంది. మరణించిన వ్యక్తులు తమకు వారసులుగా కొంతమందిని విడిచి మరీ వెడతారు," అన్నాడు వాసు.

ఆకాశవాణి మాట్లాడుతున్నట్టున్నది విశాలకు. మరణించి చిరంజీవియైన సుశీలపై ఆమెకు అసూయ అధికమయింది.

"ఆమె కావిషయం తెలుసా?" అడిగింది అనంతంలోకి చూస్తూ.

"తెలుసు. కనుకనే ఆమె, నా జీవాన్ని పోయగల నీకు తన అంతిమ గ్రంథం 'ఎర్రగులాబీ'ని అంకితం చేసింది" అని చెప్పి మాన్యుస్క్రిప్టును చేతికిచ్చాడు.

అది తీసుకుని అతని భుజాలపై వాలిపోయి కాలిపోయే అపవిత్రతను కన్నీళ్ళగా కార్చి తనను పునీతం చేసుకోవాలని యత్నించింది విశాల. విస్తృతమై విశాల భావవాహిని మానవత్వపు రహదారులు తప్పి ఎడారులలోనికి ప్రవహించి ఇంకిపోలేదు.

పాపిగాడు లేచాడు కాబోలు! వాడి కేరింతలకు ఇద్దరూ లేచి వాని దగ్గరకు వెళ్ళారు. వాసు తనకౌగిలిలో పొదువుకున్నాడు వాణ్ణి. సూర్యుని లేతకిరణాలలో ఆమె వదనం వింత స్నిగ్ధత్వంతో మెరిసింది. నవ్వుతూ వాసు కళ్ళలోనికి చూస్తూ నిలబడిపోయింది విశాల. విశాలప్రపంచం తన వైశాల్యాన్ని కోల్పోయి మితమై, మరింత పరిమితమై ఒక్క వాసుమాత్రమే కన్పిస్తున్నాడు ఆమె కళ్ళకు. ★

★ ఋణానందలహరి ★

[13-వ పేజీ తరువాయి]

ఇచ్చేసింది. 'ఈ జన్మకి మీ ఋణం తీర్చలేను' అంటూ నువ్వు సగర్వంగా వెళ్ళిపోయావు.

ఆ రోజున ఆమెని అప్పిచ్చేవాళ్ళు ఈ అప్పు గురించి ఒకమాట అన్నారా. ఒక పోరిన చేశారా...సాయంత్రానికి ఋణకర్త ఇంటికి వస్తూనే, జరిగిన ఓఘాయిత్యం విని నిలువునా కుప్ప కూలిపోయాడు. కూడదీసుకులేచాక, కూతుర్ని, పునరుక్తిదోషం పట్టినా సరేనని కొద్దిపాటి ఘాటుమాటలతోనే తిట్టిపోశాడు.

సుందరి చిన్నబుచ్చుకుంది. మళ్ళీ ఆమె కోలుకోలేదు. అంతేకాదు ఎవరొచ్చి అడిగినా అడక్కపోయినా పనిమాలె పిలిచి అప్పులిచ్చేసేది డబ్బు. అదిమాసి తండ్రి ఋణ శాస్త్రజ్ఞులను పిలిచి చూపించాడు. ఇచ్చిన పెద్దఅప్పు మళ్ళీ రాబట్టుకోవడమే మందన్నారు.

పుచ్చుకున్నవాడు ఋణదత్తుడు! మరోడూ మరోడూ కాదు. ఎలాగ? అని విచారపడ్డాడు తండ్రి.


చాలా ఆలోచించి చివరకి ఋణసుందరిని నీకిచ్చి పెళ్లి చేసేశాడు బతికున్నన్నాళ్లూ కూడా ఉంటావుకాబట్టి వసూలు చేసుకో అని. కాని ఆజన్మలో అప్పులుతీర్చే శ్రద్ధ కమూ లేదు; శక్తిలేదు నీకు నీదగ్గర ఉన్నదంతా అప్పుడిచ్చే. ఆమెకు పనికిరాదు. నువ్వు సంపాయించగా చూసి వసూలు చేద్దామని కాచుకుని కాపురంచేసింది. అంతలోకే ఆజన్మం అయిపోంది

మరొక్క జన్మలో నువ్వు వడ్డీ వ్యాపారస్తుడివి. ఒకళ్ళకి అప్పులివ్వడమే తప్ప తీసుకోడం నీకు పనికొచ్చేది కాదాయె మీయింట నౌకరుగా పుట్టిన సుందరి ఆజన్మంతా చూసిచూసి విసుగు చెందేవరకూ నువ్వు 'ఇల్లుమారి' సుగ్రం అయ్యావు. ఈపిల్ల మళ్ళీ ఆడపుట్టుక పుట్టి నీతో జతగట్టి అప్పు వసూలు చేయబోయింది ఒక వాయిదా కట్టావో లేదో నువ్వు తొడుక్కున్న సూత్రానికి గడ్డిపరకలు చెల్లాయి.

పోయిన జన్మలో ఆ పక్కదాంట్లోనే ఈవిడ నీ కొడుకై పుట్టి, నానా శోభ పెట్టి చాలావరకు అప్పు వసూలు చేసింది. తరవాత ఓసారి నువ్వు గంపశోగంమై పుట్టావు. ఈవిడ నీ కడుపున పుట్టింది. నీకొక్క పంపన్ని తిట్టబోయావు. పిల్లకి కొంచెం భావం తెలిసేదాకా ఆగి తీరదామనుకుంటున్నావు అంతలోకే కాలాతీతం అయిపోయి 'ఇల్లు' మారిపోయావు. ఈసారి ఓ మంచివాడి కడుపున పడి కొంచెం పెరుగుతూనే అప్పు తీర్చి పారెయ్యాలనుకున్నావు. ఇంకా చాలా పథకాలు వేసుకున్నావు. ఆ జన్మలో తొడుక్కున్న శరీరానికి, దానికి పెట్టిన పేగకి పేరూగట్రా తెద్దామని ఓ రోజున దానికి దెబ్బ తగిలింది. తరవాత దాని మూలాన శాలీ పాడైపోయింది. అనుకున్న పనులు ఆగిపోతాయని, దానికి ఎన్నో మరమ్మతులు చేయించావు. మాసికలు వేయించావు ఆజన్మలోనే ఈవిడకి చాలావరకు అప్పు తీర్చేశావు. ఇంకో పదిగరపోలుందనగా ఈవిడ గల్లంతైపోయింది. ఇప్పుడు ఈ జన్మకి మీరు నాగుపాములై పుట్టాక, ఇదిగో ఆ మిగతా డబ్బుకోసం నీ పెళ్లామై నానా అవస్థలూ పెడుతోంది.

మొన్న నిన్ను పట్టుకున్న పాములాడికి ఈవిడ ఆమధ్య ఓజన్మలో పదివరహాలు బాకీ. నువ్వెలాగా ఈవిడికో పదివ్వాలిగదా. అది నీద్వారా ఇప్పించేస్తే ఇటు తనకి నీబాకీ, అటు వాడికి తనబాకీకూడా ఒక్కసారే చెల్లిపోతాయనీ, ఎవరిదారిన వాళ్ళుపోయి కొత్తవారిదగ్గర అప్పులు చేసుకోవచ్చునీ ఊహపడి, నిన్ను వాడికి దొరికిపొమ్మంది. వాడు నిన్ను అమ్మి నాలుగు కాసులు చేసుకుపోవచ్చుగాని, తెలీక కోరలు పీకేశాడు పాపం. ఇప్పుడు— (ఇంకావుంది)

ఆరుద్ర గళ్లనుడికట్టు 10



ఆధారాలు

అడ్డము

1. సప్త స్వరములలో నిః ఇందులోని వికారమైతే సంతాపము.

2. క్లుప్తంగా పశ్చిమం వెంబడిని ఆకారం లేని అణువులుండే గోగణములోనివి వస్తాయి

3. ఊ! రుక్మిణి మొదట నున్న గ్రామము.

4. తిరగేస్తే కదా కొంతవరకు వస్తుంది.

8. కొత్త సబ్బును అరగతీయడంవల్ల మధ్యనున్న అచ్చుపోయి ఇది వస్తుంది.

9. ఇంకా ఎండలేదు, పండలేదు.

10. ఇందుకోసం పద! సిరి దొరుకుతుంది.

12 యముని సమక్షంలో ఉన్నా ఈజ్ఞాని ఆలోకంలో ఉండడు!

14. కనుక సిగ్గులోనే కోపం.

15. పాము కత ఇష్ట మెచ్చినట్టు మార్చేస్తే పాపం!

16 కొన్ని అక్షరాలకి నెత్తిమీద దెబ్బ తగిలితే కట్టేది కాబోలు.

నిలువు

1 ఈబోయవాడి కెప్పుడూ మొదట నిషా ఉంటుంది.

2. కుసుము మార్చి క్రమ్మకొను.

3. పరంపర దాచడంలో ముసుగు.

4. ఊం! తరువాత? పద! ముప్పు లేదు! మొత్తంమీద మాటల్లో సాయమొచ్చేమాట.

6. మూకలు నుసివల్ల దాగుడు మూతలు! మొదటి లాంఛనం కానిచ్చి...

7. ½ గర్వంలో తా మునిగింది.

10. వారానికోసారి ఊళ్లో వాళ్ళుకాక దీనికోసం తనితరులు వస్తారనడంలో నేఉంది.

11. రవ్వదోసె పెసరట్టు సగం సగం కలిపివేస్తే అల్లరి అపవాదు.

13 ఇది నిజము!

14 పదహారు అడ్డం తోక తెగి వెనతిరిగితే ఆందోళన.

9-వ నుడిగట్టుకు జవాబులు

ఒ	కిం	త		నే	నే		మూ	డు
క		న		డు		స్వ		ళ్లు
టి		వా	డి		కా	భా	ష	
		రు		క		ను		పి
క	డి		అ	ను	వు		సా	ట్టు
ళ్ళు		ని		ము		పె		
	గ	జ్ఞ	ము		కూ	ర		ప్రి
అం		ము		పు		వా		య
తే	లు		స	రి		రు	త	ము

★

(43-వ పేజీ తరువాయి)

తాము మోసమేమీ చేయలేదనీ, ఏదో పొరపాటు జరిగిందనీ అజయుడు, విజయుడు ఎంత మొత్తుకుంటున్నా వినిపించుకోకుండా రాజ 'టులు రాజాజ్ఞప్రకారం రాజ 'దరు లిరువురినీ రాచనగరులోని టికోణంలోకి లాక్కుపోయి బంధిం స.దాసీదాన్ని,ఆమె కుమార్తెను ా చెరలో పడేశారు.

ికటికోణంలో అన్నదమ్ము మా తమదుస్థితి కెంతో దుఃఖంచారు. ముద్దు చెల్లెలు ముద్దు చెల్లిద్దా మనుకుంటే మృత్యుదేవత ముద్దుపెట్టుకోబోతున్నందుకు బాధపడ్డారు. తమ చెల్లెలే తమ ప్రాణహానికి కారణమవుతుందని జ్యోతిష్కులు చెప్పినమాట నిజమవుతున్నదని, చెల్లెల్ని చెరలోంచి విడిపించి చేతులారా చావుతెచ్చిపెట్టుకున్నామని విచారించారు. మళ్లీ అంతలోనే "అయ్యో, ముక్కుపచ్చలారని చెల్లెలు ఏమయిందో, ఈ దాసీది ఆమెను హత్యచేసిందేమో," అని శోకించారు. తాము నిర్దోషులు గనక తమ నిర్దోషిత్వం బయటపడి చివరకు కథ విషాదాంతం కాకుండా వివాహాంతం అవుతుందేమో అని ఆ చీకటికోణంలోనే ఆశాజ్యోతులు వెలిగించుకుని ధైర్యం వహించారు.

ఇది ఇలా ఉండగా, అక్కడ సముద్రంలోపడిన పద్మప్రియ ఏమయింది? ఆమె నీటి అడుగున మీనకన్యలతో ఆడుకుంటోందా? లేక ఒడ్డుకిచేరి అన్నలకోసం వెతుకుతోందా?

(వచ్చే సంచికలో చదవండి)

★

పుస్తక సమీక్ష

సమాధి

రాసింది: శీలా వీర్రాజు.
ప్రచురణ: ఆనందసాహితి, జాంపేట రాజమండ్రి,
వెల-రూపాయి; పేజీలు: 94.

ఇందులో అయిదుకథ లున్నవి. ప్రతి కథలోను కథావస్తువు బాగా ఆకర్షణీయంగా ఉంది. ఈ నాటికథలో కొత్తగా ఉద్యోగం సంపాదించిన (చిన్న స్థాయిలో) వ్యక్తి యొక్క లక్షణాలు చిత్రింపబడినవి. సంఘ అనగానే మన కోర్కెలు కొన్ని బయట పడతవి. వాటికోసం అతని సత్యాగ్రహ ఆరాటపడటం తెలుస్తుంది. కొత్తగా ఊరువిడిచి ఎవరో వుద్దరిద్దామని పట్టణానికి వచ్చి డబ్బు కక్కుర్తి కోసం చాలా బాధపడేవాడు "మొదట్లో మోకాళ్లల్లో తలదూర్చి భోరున ఏడ్చేవాడు." కొత్త వాళ్ల దగ్గర మొగమాటం ఎలా వుంటుందో, ఆడవారు భోజనపాకాల్లో ఏవిధంగా ఆకలింపు చేసుకోగలరో తెలుస్తుంది ఇల్లుగలావిడ గదిలో ఒకమూల పీటవేసి కూర్చోబెట్టి ఉ. తిను నాయనా నేనుబయట ఉంటాలే" అంటుంది సంవత్సరాది రోజున అయిదురూపాయలు దొరక్క విచారపడ్డాడు. అతను అడిగేటప్పటికి ఇప్పుడే అయిపోయిందనేవారు అదీ దురదృష్టమని ఆలోచిస్తూ బయలుదేరేవాడు. మొహమాటానికి ఒక స్నేహితుడు తను సినిమాకు వెళ్లకుండా ఇస్తానంటే వద్దన్నాడు సంఘ అవసరాలకు సంబంధించి బస్తీలో వుండేవాళ్ళు ఎంత చికాకు పడతారో చక్కగా చిత్రించారు.

విచిత్ర త్రయం విచిత్రకథ బస్తీల్లో ఈ నాగరిక దినాల్లో జరుగుతున్న మంచి, చెడు అద్దంలో కన్పించినట్లుగా రాశారు.

ప్రతిఫలం కథలో పురుషుడు ఎన్ని అత్యాచారాలు చేసినా స్త్రీ చేస్తే సహించ లేడని తెలుపుతుంది.

అందరికీ ఒకే వస్తువు నచ్చదు. ఒక్కొ క్కరికీ ఒక్కొక్కటంటే యిష్టం. ఇష్టం ఉన్నదాన్ని పొందడంకన్న ఆనందం మరొ కటలేదు అనుకుని లక్ష్మి లేచిపోయింది. దీనికంతకూ కారణం పెడయ్య. ఏమయితే నేం అది నా కూతురు కాదు అంటాడు.

సమాధి, అస్థిపంజరం గూడా చక్కగా చిత్రించబడినవి. అస్థిపంజరంలో అడివిలో వున్న స్త్రీలను వారి అందాన్ని గురించి చాలా పేరాల్లో వర్ణించారు అడవి జాతి వాళ్ళు అనాగరికులు. పేదవాళ్లకు సిగ్గు అనేది లేదు—అనే నిజమయితే వాస్తవాన్ని ఆలోచించి చూస్తే యీనాటి నాగరికుల్ని నిజంగా నాగరికులనలేం .. శైలి బాగుంది. చక్కగా చకచకా చదవచ్చు.

"రా. యా."

సులభమార్గం?

'కోకోరో': జాపనీస్ నవల. అనువాదం శ్రీ శ్రీనివాస చక్రవర్తి. వెల ఒక రూపాయి. ప్రచురణ: ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ ప్రాప్తిస్థానం: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, ముగన్ మహల్, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్


లాగి లెంపకాయ కొట్టడమంత హుషారుగా ఉండదు—లెంపకాయ తినడం; ఎదటివాడికి బుద్ధి చెప్పడం అంత ఉత్తేజం కలిగించదు—చెప్పించుకోవడం. దానం ఇవ్వడం, పట్టడం కూడా అంతే. నీతి వాక్యాల విలువలు చాల బాగున్నాయని ప్రశంసి చేయడమేకాక, వాటి లోవిలువలు కూడా తూచి చూచి మన్నించేవారి దగ్గర వాకబు చేస్తే కరుణకు కూడా ఈ సూత్రాన్నే పట్టంగి 'క్రి-టక' చెబుతారు. కరుణారసోద్దీపకాలైన కావ్యాల హృదయం, జాలి పుట్టించే కథల తాత్పర్యం, ఎదటి మనిషి కష్టపడుతున్నపుడు కనికరం చూపమనే తప్ప ఎదటివాళ్ల కనికరానికి పాత్రత గడించుకొని ఆ స్థితిలో పడి బతకమని కాదు. నలుగురూ మనని చూసి జాలిపడేలా ఉండాలని కాదు. ఎవరైనా గుప్తాన్వయం చెప్పినా అది ఒంటికి మంచిది కాదు. మనసికారోగ్యానికి బి-కాంప్లెక్స్ కాదు అందువల్ల ప్రపంచ సారస్వత సర్వస్వానికి వస్తుభిక్ష పెడుతున్న ఉత్తమ పురుష ఏకవచనం 'నేను' తో ఆరంభమయే ముగిసేరకు వాక్యాలు—నేను గొప్పవాణ్ణి, మంచివాణ్ణి, నేనేరైటు, నాకు అదికావాలి, నేను పాపం చాలా కష్టపడి పోతున్నానూ వగైరాలలో స్వాంతానికి జాలిపడమనే చివరి వాక్యం భయంకరమైనది. హేయమైనది. ఆత్మహత్యకి ఇవతలి మెట్టు. జీవన్మృతుడికి రూపాంతరం.

'కానిదేదీ? కవితకనర్హం' అని వాతికితే ఇంకొక్కటి-కనీసం మహామహులు తప్ప అన్యులు ముట్టుకోరాని వస్తువుగా—దొరకుతుంది. "కోకోరో" కథావస్తువు ఇలాటిది. నిరాశావాదాన్ని పనకేకొచ్చేది "సెల్ఫ్ పిటీ" అంత మంచి వస్తువు మరొకటిలేదని అక్షరాలా ఉపదేశించక పోయినా, అశక్తులకు అనువైన మార్గమని సూచిస్తున్నట్లు చదివినమీదట అనిపిస్తుంది. జీవనచతురంగంమీద గట్టిగా అడుగేసేందుకు ధీమా లేకా, చతురంగా నడిచేందుకు భయపడీ జీవితానికి 'రాజీనామా' పెడేసి తప్పుకున్న సెన్సే అనే యువకుడు కథానాయకుడు. తండ్రి గడించి పెట్టినఆస్తిని బాబాయి కాజేస్తూవుంటే, బాగుండదనీ భయపడీ అది విగులుకుంటాడు మనసిచ్చి పుచ్చుకున్న చిన్నదాన్ని కట్టుకోవాలనుకుంటున్న వేళా, సమస్యవస్తే అలాగే తప్పుకోబోతాడు. అంతవరకూ తనుతప్ప మిగతావాళ్లంతా గుణ్ణలనీ, క్రూరులనీ అనుకుంటున్న సెన్సేకి, ఒక సందర్భంలో తనమీదా అసహ్యం వేస్తుంది 30 ఏళ్ళు జీవించడం బాధాకరమా, కత్తితో పొడుచుకున్న తరవాత 3 నిముషాలసేపు చచ్చిపోవడం 'బాధాతరమా' అని లెక్కవేస అంచనాకట్టి రెండోపనిచేసి ఊరుకుంటాడు. పుస్తకం చదివిన మత్తులో మనంకూడా ఆమోదిస్తాం. బహుశా జపాను వాళ్లయితే సహజమైన కథాంతం అంటారేమో. క్లిష్టసమస్యపరిష్కారానికి ఆత్మహత్య సులభమార్గం అన్న భావం అన్నిదేశాలా అంతో ఇంతో ఉన్నా జపానులో కొంచెం ఎక్కువైనట్లుగా, అక్కడి మరణకారణాల వివరాలు చూసే తెలుస్తుంది. అయితే ఎక్కువమంది ఈ దారిన వెళ్తాగనీ, ఇది జాతి లక్షణమనీ సమర్థించుకొని ఈ నిరాశావాదాన్ని, ఆత్మహత్యలను జాతి సంస్కృతిగా మన్నించి, సంప్రదాయంగా పరిరక్షించుకోవాలని ఏ గుణుడూ అనలేడు..

రచయిత సొసెకీ నట్సుమే జాపనీస్ సారస్వతంలో ప్రముఖమైన స్థానాన్ని అలంకరించాడని, అయితే ఈ నవలను ఆయన జీవితంమీద నిరాశా నిస్పృహలు కమ్ముకొచ్చిన సమయంలో వ్రాశారనీ ప్రచురణకర్తలు వెల్లడిచేశారు ..

ఈ దృష్ట్యా ఈ పుస్తకాన్ని అనువదించి మనకి అందించడంలో తాత్పర్యం బోధపడదు. ఎరిగదా మెతకమనిషి మాటలాగే మెతకగా ఉన్న అనువాదంవల్ల, మూలంలో వాక్యసౌందర్యం గాని భావసౌందర్యం గాని ఉండిఉంటే (జాపనీస్ వాక్యాలు అత్యంత రమణీయమైనవని అంటారు) అవి ముందు ఇంగ్లీషులోకి, అందులోంచి తెలుగులోకి వచ్చేసరికి హరించిపోయి ఉంటాయి అలా కాకుండా చేదామని కాని, తెలుగుని తెలుగు రాదామని గాని అనువాదకుడు కంకణం అదీ మరీకట్టుకు కూర్చున్నట్టు ఊహించడానికి ఆస్కారం లేదు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor S Sambhu Prasad



ముని పరాపు

ఫొటో : పి. కృష్ణకుమార్.